www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16 అనంతపురం

ఆదివారం 13 ఆగస్టు 2017




ఉద్యాన తోటలకు

నీటి గండం..!

- ఏడాదిగా లోటు వర్షపాతం..
- వర్షాభావంతో అడుగంటిన భూగర్భజలాలు
- గత ఏడాదితో పోలిస్తే అదనంగా 7.87 మీటర్ల లోతుకు..
- బోర్లలో ఇంకిపోయిన నీరు.. ఎండుతున్న తోటలు..
- నెలాఖరులోగా వర్షం పడకపోతే భారీ నష్టమే
- ఆందోళనలో అన్నదాతలు

2లో





కృష్ణమ్మ వెలవెల

హంద్రీనీవాలో కనిపించని

నిరుటి గలగలలు

- నెలాఖరుకూ నీటి విడుదల అనుమానమే
- తాగునీటికీ కటకటే..

గుంతకల్లు...

కృష్ణమ్మ గలగలలు లేక హంద్రీనీవా ప్రాజెక్టు వెలవెలబోతోంది. గత ఏడాది పైతట్టున కురిసిన వర్షాలతో ఆగస్టు మొదటి వారానికల్లా నిండుకుండలా గోచరించిన హంద్రీవా ఈ ఏడాది వట్టిపోయి దయనీయంగా కనిసిస్తోంది. కృష్ణవేణి పుష్కరాల పుణ్యకాలమనో ఏమో.. వరుణ కటాక్షంతో గత సంవత్సరం ఆగస్టు ప్రారంభానికల్లా శ్రీశైలం డ్యాంకు పుష్కలంగా నీరు చేరింది. వారం కూ డా గడవక ముందే 834 అడుగుల స్థాయికి నీటి మట్టం చేరుకోగా.. ఆగస్టు 5వ తేదీ కల్లా మల్యాల వద్ద నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. కానీ ఈ సంవత్సరం పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారడంతో శ్రీశైలం డ్యాంకే దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఇక హంద్రీనీవాకు అసలు నీరు వస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ కాస్త ఆలస్యంగానయినా నెలాఖరు కల్లా తప్పక నీరు వస్తుందనే ఆశాభావాన్ని నీటి పారుదల అధికారులు వ్యక్తంచేస్తున్నారు.

నిరుడు హంద్రీనీవా నిండుకుండలా గోచరించి కనువిందుచేయగా, ఈఏడాది చుక్కనీరులేక బోసిపోయింది. పోయిన సంవత్సరం ఇదే సమయానికి ఒకవైపు పుష్కరాల హోరు.. మరోవైపు కృష్ణా నీటి జోరు చూసిన జనం నేత్రానందంతో పరవశించారు. 2016లో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా ఎగువ ప్రాంతం మహారాష్ట్రలో కురిసిన పెనువర్షాల కారణంగా కృష్ణవేణమ్మ పొంగి పొరలింది. దీంతో కనీ వినీ ఎరుగని రీతిలో హంద్రీనీవాకు పుష్కలంగా నీరు లభించింది. 2014లో రికార్డుస్థాయిలో 14 టీఎంసీల నీటిని పారించిన టీడీపీ ప్రభుత్వం, 2016లో ఆ రికార్డు బద్దలుకొట్టి 32.02 టీఎంసీల నీటిని పారించింది. దీంతో జీడిపల్లి రిజర్వాయరుతోపాటు, పరివాహిక ప్రాంతానికి అం దుబాటులో ఉన్న చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. కానీ ఆ ఆనందం ఈ సంవత్సరం లేకుండాపోయింది. రాష్ట్రంలోనే కాదు.. కర్ణాటక, మహా రాష్ట్ర రాష్ట్రాల్లోనూ వరుణుడు

వివరాలు 6లో

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు నగర శివారులోని ఇస్కాన్ మందిరం సిద్ధమయింది. సోమవారం నుంచి 16వ తేదీ వరకూ నిర్వహించనున్న వేడుకల సమయంలో మందిరానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని నూతన రంగులు, విద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

- అనంతపురం టౌన్



కృష్ణాష్టమి వేడుకలకు ఇస్కాన్ సిద్ధం



వస్తువులను పరిశీలిస్తున్న క్లూస్ టీం...

7

అర్ధరాత్రి దొంగల బీభత్సం

- నగరంలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి ఇంట్లో చోరీ..
- 20 తులాలకు పైగా బంగారం అపహరణ

14

పంద్రాగస్టు ప్రతిభా అవార్డులపై

కసరత్తు..

ఉద్యాన తోటలకు నీటి గండం..!

▸▸ వర్షాభావంతో అడుగంటిన భూగర్భజలాలు ▸▸ ఏడాదిగా లోటు వర్షపాతం.. ▸▸ గత ఏడాదితో పోలిస్తే అదనంగా 7.87 మీటర్ల లోతుకు.. ▸▸ బోర్లలో ఇంకిపోయిన నీరు.. ఎండుతున్న తోటలు.. ▸▸ నెలాఖరులోగా వర్షం పడకపోతే భారీ నష్టమే ▸▸ ఆందోళనలో అన్నదాతలు

అనంతపురం కలెక్టరేట్: అసలే కరువు జిల్లా. అరకొరగా వచ్చే నీటితో రైతులు ఉద్యాన పంటలు సాగు చేసుకుంటూ నెట్టుకొస్తున్నారు. ఏడాదికాలంగా జిల్లాను వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సాగు వర్షాభావంతో ముందుకు సాగలేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సాగు విస్తీర్ణం పడిపోయింది. ఇదే క్రమంలో ఉద్యాన తోటలకు కూడా నీటి గండం ఏర్పడింది. వర్షాభావ పరిస్థితులు ఉద్యాన పంటల ఉసురు తీస్తున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగు చేసుకున్న ఉద్యాన తోటలు కళ్లెదుటే ఎండిపోతుంటే.. చూడలేక రైతులు గుండెలు బాదుకుంటున్నారు. వర్షాభావంతో బోర్లలో నీరు ఇంకిపోవడంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడ్డారు. జిల్లాలో తీవ్రలోటు వర్షపాతం నమోదైంది. దీంతో రోజు రోజుకూ ఉద్యాన పంటల విస్తీర్ణం తగ్గుతోంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో నీటి గండం ఏర్పడింది. భూగర్భజలాలు అట్టడుగుస్థాయికి చేరుకున్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 17 మీటర్ల లోతులో భూగర్భజలాలుండేవి. ప్రస్తుతం జిల్లా సరాసరి భూగర్భజల మట్టం 26 మీటర్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం 7.87 మీటర్లు అదనంగా లోతుకు భూగర్భజలాలు పడిపోయినట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

అట్టడుగుకు భూగర్భజలాలు..

ఈ సారి ఖరీఫ్‌లో వర్షాభావం వెంటాడుతోంది. గత ఏడాది ఖరీఫ్‌కు ముందు మే నెలలో జిల్లాలో సరాసరి 33.0 మి.మీ వర్షపాతం నమోదైంది. జూన్ సాధారణ వర్షపాతం 63.9 మి.మీలు కాగా గత ఏడాది 94.5 మిమీలు కురిసింది. జూలై సాధారణ వర్షపాతం 67.4 మిమీ కాగా 102.8 మిమీ పడింది. ఈ ఏడాది జూన్‌లో 59.2 మిమీ వర్షపాతం నమోదైంది. జూలైలో కేవలం తుంపర,చిరుజల్లులకే పరిమితమై 11.8 మిమీగా నమోదైంది. ఆగస్టు సాధారణ వర్షపాతం 88.7 మిమీలు కాగా ఈనెలలో ఇప్పటి వరకు 11 మి.మీల వర్షపాతం మాత్రమే నమోదైంది గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో భూగర్భజలాలు మరింతగా పడిపోయాయి. కాగా జిల్లాలో సగటు నీటి మట్టం 26 మీటర్లు ఉండగా... పలు మండలాలు డేంజర్ జోన్‌లో ఉన్నాయి. అగళిలో ఏకంగా 85.25 మీటర్లలోతుకు వెళ్లింది. గాండ్లపెంట 79.74, తలుపుల 72.37, లేపాక్షి మండలం శిరివరం 68.91, పులమతి 68.79, అమరాపురం 64.15, అమడగూరు మండలం మహ్మదాబాద్ 61.21, బుక్కపట్నం మండలం పీ కొత్తకోటలో 61.01 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోవడం గమనార్హం. ఏకంగా 44 మండలాల్లో 20 మీటర్లకుపైగా లోతులోకి భూగర్భజలాలు పడిపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

బోర్లల్లో ఇంకిపోతున్న నీరు...

జిల్లావ్యాప్తంగా 2.20 లక్షలకుపైగా బోర్లున్నాయి. గత ఏడాది ఖరీఫ్, రబీలో వర్షాభావంతో భూగర్భజలాలు అడుగంటాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇదివరకు 70వేలకుపైగా బోర్లలో నీరు ఇంకిపోయింది. ఆయా బోర్ల నుంచి చుక్కనీరు కూ డా రావడం లేదు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల మూలంగా దాదాపు లక్షకుపైగానే బోర్లు ఎండిముఖం పట్టినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కొందరు రైతులు ఉద్యానతోటలను కాపాడుకునేందుకు ఎంతో ఆశతో అప్పులు చేసి బోర్లు వేసుకుంటున్నారు. వందల అడుగుల్లోతుకు బోర్లు వేసినా చుక్కనీరు పడకపోవడంతో మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు.

నిట్టనిలువునా ఎండిన ఉద్యాన పంటలు...

వర్షాభావంతో ఉద్యాన పంటలు నిట్టనిలువునా ఎండిపోతున్నాయి. భూగర్భజలాలు అట్టడుగుకు వెళ్లడంతో భూమిలోపల పొరల్లోనూ తేమ శాతం ఆవిరైంది. దీంతో చెట్ల వేర్లు నీటిని పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు ఉద్యాన అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వరుణుడు కరుణించి భారీగా వర్షాలు కురిస్తే తప్ప ఉద్యాన పంటలు బతికే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా 1,22,654 హెక్టార్లలో పండ్ల తోటలు సాగవుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బోర్లు ఎండిపోవడంతో జిల్లా వ్యాప్తంగా అరటి,బొప్పాయి, కళింగర,కర్బూజ పంటలను పొలంలోనే వదిలేస్తున్నారు. చీనీ, మామిడి,సపోట, ద్రాక్ష, దానిమ్మ తదితర పంటల విస్తీర్ణాన్ని తగ్గించుకుని అరకొరగా వచ్చే నీటితో నెట్టుకొస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల మూలంగా 2014-15 సంవత్సరంలో 800 హెక్టార్లు, 2015-16 సంవత్సరంలో 40 హెక్టార్లు, గత ఏడాది 70 హెక్టార్లలో ఉద్యాన పంటలు ఎండిపోయినట్లు సంబంధిత అధికారుల రికార్డులు తెలుపుతున్నాయి. ఏకమొత్తంగా ఎండిపోయిన పంటలను మాత్రమే అధికారులు లెక్క లు వేస్తున్నారు. అయితే తోటల్లో అక్కడక్కడ పదుల సంఖ్యలో చెట్లు ఎండిపోతే లెక్కకట్టడం లేదు. అనధికారికంగా అధికారుల లెక్కలకు రెండింతలు అధికంగానే ఉద్యాన పంటలు ఎండిపోయినట్లు బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ నుంచి తీవ్ర వర్షాభావం వెంటాడుతోంది. వేసవిలో ఉద్యాన తోటలను కాపాడేందుకు రక్షక తడులు అందించినా.. పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది ఇప్ప టివరకు 200 హెక్టార్లకుపైగా ఉద్యాన పంటలు ఎండిపోయినట్లు తెలుస్తోంది. మరో 500 హెక్టార్లకుపైగా ఎండుముఖం పట్టాయి. అయితే సంబంధిత ఉద్యా న అధికారులు ఇప్పటివరకు 17 హెక్టార్లలో మాత్రమే ఉద్యాన పంటలు ఎండిపోయినట్లు నివేదికలు తయారు చేయడం గమనార్హం. ఉద్యానతోటలు ఎండిపోతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. క్షేత్రస్థాయిలో ఎండుతున్న విస్తీర్ణాన్ని గుర్తించడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. ఈ నెలాఖరులోగా ఇదే పరిస్థితి కొనసాగితే మరో 300 హెక్టార్లకుపైగా ఉద్యాన పంటలు ఎండిపోయే అవకాశముంటుంది. కళ్లెదుటే అవి ఎండిపోతుంటే బాధిత రైతులు గుండెలు బాదుకుంటున్నారు. ఈ హృదయవిదారక దృశ్యాలు జిల్లా వ్యాప్తంగా కనిపిస్తున్నాయి.

తడులు అందించినా ప్రయోజనం శూన్యమే...

భూగర్భజలాలు అట్టడుగుకు పడిపోవడంతో తాత్కాలికంగా ఉద్యాన పంటలకు తడులు అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదని ఉద్యాన శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. భూమి పొరల్లో తేమ శాతం లేనందునే తోటలు నిట్టనిలువునా ఎండిపోతున్నట్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వాటికి తడు లు అందించినా ప్రయోజనం ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఏం చేయాలో తోచని సందిగ్ధంలో ఉద్యాన రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వరుణ దేవుడిపై భారం వేసి ఆకాశంవైపు వెయ్యికళ్లతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

భూగర్భ జలం మట్టం (మీటర్లలో)

నెల	2015	2016	2017
జనవరి	21.08	14.55	23.35
ఫిబ్రవరి	21.78	15.89	23.9
మార్చి	22.29	18.92	25.06
ఏప్రిల్	22.85	20.9	25.6
మే	22.92	19.23	26.21
జూన్	20.64	17.84	26.70
జూలై	22.37	17.27	27.21
ఆగస్టు	22.76	18.85	(26.36 ఇప్పటి వరకు)
సెప్టెంబర్	20.12	19.38	
అక్టోబర్	17.67	20.44	
నవంబర్	15.02	21.35	
డిసెంబర్	13.76	21.95	

ఇంచి నీళ్లతో చెట్లకు తడులిచ్చేందుకు ఎన్నోకష్టాలు



ఐదెకరాల పొలంలో 500 చీనీ చెట్లు సాగు చేస్తున్నాను. బోర్లు వేసినప్పుడు నీరు పుష్కలంగా ఉండేది. వర్షాభావ పరిస్థితుల మూలంగా ప్రస్తుతం ఇంచి నీళ్లు మాత్రమే వస్తున్నాయి. దీంతో 500 చీనీ చెట్లను బతికించడానికి ఎన్నోకష్టాలు పడుతున్నాం. లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి తడులందించినా దిగుబడి అంతంత మాత్రమే. మరోవైపు నీరు లేకపోవడంతో చెట్లు బతికే పరిస్థితి కనిపించడం లేదు. వరుణ దేవుడు కరుణించి వర్షాలు పడితేనే మాకు బతుకు.

- ఓబులేసు, ఉదిరిపికొండ, కూడేరు

600 చీనీచెట్లు ఎండిపోయాయి...



మాకు ఎనిమిదెకరాల పొలంలో 1200 చీనీచెట్లు ఉన్నాయి. వర్షాలు కురవక బోరుబావుల్లో నీరు తగ్గిపోవడంతో 600 చీనీచెట్లు ఎండిపోయాయి. మిగిలినవి కూడా ఎండుముఖం పట్టాయి. వారం, పదిరోజుల్లో వర్షాలు కురవకపోతే అవి కూడా ఎండిపోయే ప్రమాదం ఉంది. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి కంటికి రెప్పలా కాపాడినా చివరికి చెట్లు ఎండిపోతున్నాయి. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నా.

- వన్నూరుస్వామి, ఇప్పేరు, కూడేరు మండలం

రాయదుర్గం, కణేకల్లులో జీఎస్టీ కేంద్రాల ప్రారంభం

అనంతపురం కార్పొరేషన్: జిల్లాలోని రాయదుర్గం, కణేకల్లులో జీఎస్టీ కేంద్రాలను శనివారం ఎంఆర్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ డీఎం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జీఎస్టీకి కట్టుబడి ఉంటూ భారతదేశ అభివృద్ధికి తోడ్పాటునందిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. జీఎస్టీతో దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఒకే బిల్లుతో దేశంలో ఎక్కడైనా వ్యాపారులు తమ సరుకు రవాణా చేసుకునే అవకాశం కలగడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్ జ్యోతి, వైస్ ఛైర్మన్ వెంకటేశులు, ఉపసర్పంచ్ ఆనంద్, ఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రతినిధులు రాచమల్లు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ఏ ఖర్చుల వివరాలు పంపండి: డీఈఓ

అనంతపురం అర్బన్: పాఠశాలల అభివృద్ధి కోసం మంజూరైన రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) నిధుల వివరాలు పంపాలని డీఈఓ లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. 2014-15, 16, 17 విద్యాసంవత్సరాల్లో ఏఏ పాఠశాలలకు ఎంత మేరకు నిధులు వచ్చాయి... ఎంత మేరకు ఖర్చు పెట్టారు? అనే వివరాలు ప్రొఫార్మాలో పొందుపరిచి పంపాలన్నారు. పాఠశాలల వారీగా డీఈఓ వెబ్‌సైట్‌లో మూడేళ్ల నిధుల వివరాలు ఉంచామన్నారు. ఆ ప్రకారం సంబంధిత సమాచారం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఈనెల 18లోగా పంపాలని, లేదంటే తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

కసాపురం

కసాపురంలో ఆదివారం పూజా కార్యక్రమాలు శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహామంగళహారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునః ప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో 13న ఆదివారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుం డి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంట ల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. అభిషేకాలు - 26, స్వర్ణక వచాలు -3, రూమ్‌లు -22, అన్నదానం - 9,500/-లు



మినీ లోకం



రాజకీయాల్లోకి వెళ్లకుండా ఇక్కడికి వచ్చారేంటి.. మిమ్మల్ని తీసుకోవడం కుదరదు!

జగన్ ఒక అజ్ఞాని : ఎమ్మెల్యే బీకే

సోమందేపల్లి: ప్రతిపక్ష నేత హోదాలో ఉండి ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేస్తున్న జగన్ ఒక అజ్ఞాని అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. సోమందేపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో జగన్‌చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన ప్రతిపక్షనేత ఇలాంటి వ్యాఖ్య లు చేస్తూ తనకు తానే దిగజారిపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నోటికొచ్చినట్లు మాట్లాడడం ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా బహిరంగ సభల్లో మాట్లాడడం, రెచ్చగొట్టడం జగన్‌కు తగదన్నారు. ఇలాంటి వ్యక్తి భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా తయారై ప్రజల జీవితాలతో చలగాటమాడతారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా నంద్యాలలో భారీ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి గెలవడం తథ్యమన్నారు. అలాగే రోజా ఒక మహిళ అయి ఉండీ.. మహిళలు సిగ్గుపడేలా వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇప్పటికైనా ఆమె పద్ధతి మార్చుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి ఉప సర్పంచ్ డీసీ ఈశ్వరయ్య, సంజీవరెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయులు, కన్వీనర్ సిద్దలింగప్ప, ఎంపీటీసీలు కిష్టప్ప, రామాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీకే

సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొందాం

- ప్రశాంత వాతావరణంలో చవితి వేడుకలు జరగాలి
- గ్రామాల్లో చిన్న సమస్యనూ తీవ్రంగా పరిగణించండి
- భార్యలను హతమార్చే సంఘటనలు నిరోధించాలి
- మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ నియంత్రించాల్సిందే
- ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ❖ అధికారులతో సమీక్ష



ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లా ప్రజానీకానికి ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆ శాఖాధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనైనా సమర్థవంతంగా ఎదుర్కొందామన్నారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో పలు అంశాలపై ఆయన సమీక్షించారు. వినాయక చవితి వేడుకలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేడుకలు సజావుగా జరిగేలా ప్రశాంతవాతావరణం కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈమేరకు హిందూపురం, కదిరి పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు స్నేహపూర్వకంగా మెలిగేలా శాంతిసమావేశాలు నిర్వహించాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా కరువు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లను నియంత్రించాలన్నారు. ఎక్కడైనా అవి జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో బెల్టుదుకాణాలు కొనసాగరాదన్నారు. ఇసుక జిల్లా దాటకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భార్యలను హతమార్చడం వంటి చర్యలకు పాల్పడకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఇదే క్రమంలో మహిళలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా మరింత పటిష్టంగా పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్‌స్పాట్లపై దృష్టిసారించాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో ఎక్కడా రాజీకి తావుండకూడదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకునే వాహనచోదకులపై చర్యలు తీసుకోవాలన్నారు. లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తద్వారా నేరాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. జిల్లాలో ఫ్యాక్షన్, గ్రూపు తగదాలున్న గ్రామాల్లో చిన్న సమస్యనైనా తీవ్రంగా పరిగణించాలన్నారు. అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక, సాధారణ, డార్మెట్ గ్రామాలుగా ఆ యా ప్రాంతాలను విభజించామన్నారు. ఈమేరకు సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏ చిన్న సమస్యనైనా వెంటనే పరిష్కరించాలన్నారు. ఫ్యాక్షనిస్టులు,రౌడీలను నమ్మవద్దన్నారు. వారి కదలికలపై నిత్యం నిఘా ఉంచాల్సిందేనన్నారు. పక్కాగా బైండోవర్ జరగాలన్నారు. ఏవైతే ఫ్యాక్షనిస్టులు, ఇతరత్రా అసాంఘిక శక్తులు ఆవాసాలుగా మార్చుకున్నారో ఆయాగ్రామాలను ఎస్‌ఐలు తరచూ సందర్శించి.. పల్లె నిద్ర చేయాలన్నారు. సంబంధిత సీఐలు,డీఎస్పీలు ఆయా గ్రామాలను సందర్శించి పరిస్థితులను బేరీజు వేసుకుంటూ అందుకనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్షన్, దాని పర్యవసనాల గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు మల్లికార్జున, మల్లికార్జున వర్మ, శివరామిరెడ్డి, చిదానందరెడ్డి, వెంకటరమణ, కరీముల్లాషరీఫ్, శ్రీధర్‌రావు, ఖాశీంసాబ్,నరసింగప్ప, మహబూబ్‌బాషా, నాగసుబ్బన్న, వెంకటేశ్వర్లుతోపాటు పలువురు సీఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జగన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే ఉన్నం, తదితరులు

మతిభ్రమించి.. ఉన్మాదిలా మారుతున్న జగన్

✧ వెంటనే అరెస్టు చేసి జైలులో పెట్టాలి ✧ ఎమ్మెల్యే ఉన్నం ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మ దహనం ✧ పోలీసులకు ఫిర్యాదు

కళ్యాణదుర్గం టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రతిపక్షనేత జగన్‌కు ఓటమి భయం పట్టుకోవడంతో ఉన్మాదిగా మారుతున్నారని, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో పార్టీ కార్యాలయం నుంచి జగన్ దిష్టి బొమ్మతో టీసర్కిల్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నం మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా హుందాగా వ్యవహరించాల్సిన జగన్ చిల్లరగా మాట్లాడడం తగదన్నారు. నంద్యాల వేదికగా జగన్ మరోసారి క్రిమినల్ మనస్తత్వం బయట పెట్టుకున్నారన్నారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదన్నారు. ఉన్మాదిలా మాట్లాడుతూ ప్రజల్లో అలజడి, కార్యకర్తల్లో ఆందోళన సృష్టిస్తున్నారని, ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అనర్హులన్నారు. అనంతరం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడి నుంచి పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ శంకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, జడ్పీటీసీ కొల్లాపురప్ప, టీడీపీ నాయకులు ఆర్‌జీ శివశంకర్, దొడగట్ట నారాయణ, బీకే గోవిందప్ప, డీకే రామాంజనేయులు, డిష్ మురళి, కౌన్సిలర్ జయం విశ్వనాథ్, నాయకులు అబ్దుల్ రహీం, ఓబులరాజు, జీపీ నారాయణ, పాండు, గొర్ల గోవిందు, గౌని మంజునాథరెడ్డి, రామ్మోహన్ యాదవ్, కొంగర శ్రీనివాసులు, తిమ్మప్ప, అన్వర్, శీన, ఎర్రిస్వామి, బసవరాజు, మల్లిపల్లి నారాయణ, బీకే వన్నూరప్ప, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



పట్టణ ఎస్‌ఐకి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే

'నిబంధనలు పాటించని కళాశాలలను సీజ్ చేయాలి'

గుంతకల్లుటౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాలలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఓ పరమేష్, వై రమేష్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీసాయి, నారాయణ, శస్త్ర, వెంకటేశ్వర, న్యూచైతన్య కళాశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల పేరుతో సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించి విద్యార్థులకు మానసికంగా వేధిస్తున్నాయన్నారు. సెలవు రోజుల్లో కళాశాలలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, బాబా పకృద్దీన్, మహేష్ బాబు, ప్రవీన్, సునీల్, పవన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సకుటుంబ సపరివార సమేతంగా..


విక్రయానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు


అరకమోస్తున్న వినాయకుడు


బాహుబలి వినాయకుడు ...


గబ్బర్‌సింగ్ వినాయకుడు

గణేష్ విగ్రహాల తయారీలో రాణిస్తున్న కుటుంబం

భక్తుల కోరిక మేరకు వివిధ రకాల వి'నాయకుల' తయారీ

పామిడి : అప్పుడే గ్రామాల్లో, పట్టణాల్లో వినాయక చవితి సందడి మొదలైంది. వివిధ విగ్రహాల తయారీలో మండలంలోని ఖాదర్‌పేటకు చెందిన ఓబులేసు కుటుంబం రాణిస్తోంది. ఈ విగ్రహాల తయారీతో గత ఐదేళ్లుగా ఓబులేసు కుటుంబం స్వయం ఉపాధి పొందడంతో పాటు పలువురికి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది. తక్కువ ధరకే ఎంతో ఆకర్షణీయమైన వివిధ వినాయక రూపాల విగ్రహాలు తయారు చేస్తున్నారు.

వృత్తిగా భావించా : ఓబులేసు, విగ్రహాల తయారీదారుడు, ఖాదర్‌పేట



వినాయక విగ్రహాల తయారీని వ్యాపారంగా కాకుండా వృత్తిగా భావిస్తున్నా. ఆరు నెలల నుంచి కుటుంబ సభ్యులతో ఎంతో నిష్ఠతో ఈ విగ్రహాల తయారీ చేపడుతున్నా. రూ.50 నుంచి రూ.15వేల విలువ గల విగ్రహాలు తయారు చేస్తాము. ఈ ఏడాది సుమారు రూ.4లక్షల పెట్టుబడితో 150 విగ్రహాలు తయారు చేస్తున్నా. భక్తులు కోరినట్లుగా రంగులు, వివిధ రూపాలలో విగ్రహాల తయారీతో కాస్త లాభం చేకూరుతోంది. స్వయంగా తయారీ చేస్తుండడంతో ధరలో రాజీ పడి విక్రయించడంతో నష్టాలను అధిగమించి కొంత లాభం పొందుతున్నా. భార్య రమాదేవి, కుమారులు శ్రీనాథ్, మణికంఠ, సోదరుడు విజయ్‌భాస్కర్ ఎంతో చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అలాగే పనికి వచ్చే ఐదుగురు కూలీలు ఇంటి సభ్యులుగా కష్టపడడంతో విగ్రహాల తయారీలో రాణిస్తున్నా. వినాయక చవితి వేడుకలు పూర్తయ్యాక ప్రతి ఏడాది కుటుంబ సభ్యులు, కూలీలతో కాణిపాకం వెళ్లి వినాయకున్ని దర్శించుకుంటాం.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. ఆదివారం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 40, ఉర్లగడ్డ రూ. 25, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : నేనే రాజు నేనే మంత్రి
చైతన్య : లై
కేపీఎస్ : ఫిదా

గుత్తి
అమృత్: లై
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి
మంజు: ఫిదా
హనుమాన్ : నక్షత్రం

బొలికొండ రంగనాథుడికి ప్రత్యేక పూజలు


స్వామివారికి హారతినిస్తున్న అర్చకులు

గుత్తిరూరల్: మండలంలోని తొండపాడులో వెలసిన బొలికొండ రంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా వేకువజామున స్వామి వారికి పంచామృతాభిషేకం, వివిధ పుష్పాలతో అలంకరించి ఆకు పూజ నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగేంద్రరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ విజయలక్ష్మి, రంగస్వామిరెడ్డి యాదవ్, ఆలయ అర్చకులు వెంకటరంగయ్య, రామాంజనేయులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

గుంతకల్లుటౌన్: స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం ఏఐఎస్ ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి సీపీఐ కార్యాలయం వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు టీ సురేష్ ఏఐఎస్ఎఫ్ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు విద్యార్థులకు ఏ సమస్య ఎదురైన ముందుండి పరిష్కరించేది ఏఐఎస్ఎఫ్ అన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, నాయకులు శ్రీకాంత్, రాకేష్, మనోజ్, ఆరిఫ్, కబీర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని సాయి జూనియర్ కళాశాలలో శనివారం ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కాంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విద్యలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ జయరంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షుడు మురళి, పట్టణ అధ్యక్షుడు బాబాఫకృద్దీన్, రాజేశ్, సురేష్, శ్రీనా పాల్గొన్నారు.

పొట్టేళ్లను చంపి తిన్న పందులు


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

పామిడి: పట్టణంలోని తలవాలకట్ట వీధిలో శుక్రవారం రాత్రి పొట్టేళ్లను పందులు చంపి తిన్నాయి. అంగజాల చిదంబరి, కాకర్ల రామారావుకు చెందిన పొట్టేళ్లను ఇంటి ముందు కొట్టంలో కట్టేశారు. రాత్రి రెండు పందులు వాటిపై దాడి చేసి చంపి తిన్నాయన్నారు. గమనించిన కాలనీ కుర్రాడు పందులను తరిమేందుకు ప్రయత్నిస్తే కుర్రాడిపైనే దాడికి రావడంతో పరుగు తీశాడన్నారు. ఉదయాన్నే లేచి చూస్తే పొట్టేళ్లు చనిపోయి ఉన్నా యన్నారు. గతంలోనూ కుక్కపిల్లలను, కోళ్లను చం పి తిన్నాయన్నారు. ఈ వీధిలో ఎంతో మంది చిన్నారులు ఆడుకుంటుంటారని, పిల్లలపై దాడి చేస్తే వారి గతేం కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో రెండు పాఠశాలలు, రెండు దేవాలయాలు, ఒక మసీదు ఉన్నాయన్నారు. ఇటు విద్యార్థులు, భక్తులు, ప్రజలు పందుల వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. పందులను అరికట్టాలని నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ నాసీర్‌హుసేన్‌కు కాలనీ వాసులు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ బొల్లు వెంకట్రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మెతబసవరెడ్డి, మైనారిటీలు రజాక్, అన్వర్‌బాషా, నూర్, గజ్జలదస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవల్ని వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అబూబకర్

గుత్తి: ఉచిత వైద్య సేవలను ప్రభుత్వ పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అబూబకర్ పేర్కొన్నారు. స్థానిక ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మైక్యూర్ హస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలుకు చెందిన మైక్యూర్ హస్పిటల్ నిర్వాకులు ప్రభుత్వ పెన్షనర్లకు అన్నీ రకాల వైద్య సేవలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో మైక్యూర్ హస్పిటల్ అసిస్టెంట్ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శులు రామ్మోహన్, దేవదాసు, ఫకృద్దీన్ పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు


గాయపడిన స్వాతి


నాగరాజు

గుంతకల్లుటౌన్: పట్టణ శివారులోని కొనకొండ్ల రోడ్డు పెట్రోల్ బంకు ఎదురుగా శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వాతి అనే మహిళ గాయపడింది. కళ్యాణదుర్గం మండలం గుట్టవానుపల్లికి చెందిన రామ్మోహన్, స్వాతి దంపతులు కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం ద్విచక్రవాహనంపై తమ గ్రామానికి వెళుతుండగా కొనకొండ్ల రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద, కణేకల్లుకు చెందిన సురేష్ ద్విచక్రవాహనంతో వెనుక నుంచి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం కింద పడటంతో స్వాతి గాయపడింది. ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్లినర్‌కు గాయాలు

పెంచలపాడు గ్రామం వద్ద శనివారం రోడ్డు దాటుతున్న లారీ క్లినర్ నాగరాజును ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కర్నూలు జిల్లా డోన్ మండలం ధర్మవరం గ్రామానికి చెందిన డ్రైవర్ ఎల్లాక్రిష్ణ, క్లినర్ నాగరాజులు నెల్లూరు నుంచి బళ్లారికి బొగ్గులోడుతో వెళ్తుండగా పెంచలపాడు వద్ద లారీ టైరు పంక్చరైంది. దీంతో లారీని పక్కన నిలిపి, చుట్టూ రాళ్లను ఉంచి రోడ్డు దాటుతున్న క్లినర్ నాగరాజును, బళ్లారి నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న ఓ వ్యక్తి ఢీకొట్టి వెళ్లిపోయాడు. గాయపడిన నాగరాజును ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించాలని వైద్యులు సూచించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు


పుట్టకు పూజలు చేస్తున్న మహిళలు

పామిడి: మండలంలో శ్రావణమాసం మూ డవ శనివారం సందర్భంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మహిళలు ఉదయాన్నే ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎద్దులపల్లి రోడ్డులోని పుట్టల వద్ద విశేష పూజలు చేపట్టారు. అనంతరం పాలను పుట్టలోకి పోశారు.

చైనా వస్తువులకు నిప్పు

గుంతకల్లు: చైనాలో తయారైన వస్తువులని తెలియక కొని, తర్వాత తెలుసుకున్న ఓ వైద్యుడు శనివారం సాయంత్రం తన సహచరులతో కలసి వచ్చి షాపు ఎదుట ఆ వస్తువులకు నిప్పుపెట్టి నిరసనను వ్యక్తం చేశాడు. స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యుడు నజీర్ హుసేన్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఉన్న ఓ షాపులో పిల్లవాడు ఆడుకోవడానికి బంతిని, ఇతర వస్తువులను కొన్నాడు. ఇంటికెళ్లి చూడగా అందులో చైనా వస్తువులుండటంతో వాటిని తీసుకుని కొన్న షాపు వద్దకు చేరుకుని అమ్మేటప్పుడు చైనా సరుకని చెప్పి అమ్మాలని విజ్ఞప్తి చేశారు. కొన్న వస్తువులను వాపసు చేయనని, అదే షాపు ఎదుట తన స్నేహితులతో కలసి నిప్పుపెట్టి చైనాకు వ్యతిరేకంగా నినాదాలుచేశారు. కార్యక్రమంలో రైల్వే ఆసుపత్రి వైద్యులు శివవర్మ, ఎండీ రఫి, విశ్రాంత ఉద్యోగి జక్కి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏలకుల అలంకరణలో వేంకటేశ్వరస్వామి




ఏలకుల అలంకరణలో స్వామివారు, గాజుల అలకంరణలో గోదాదేవి

గుంతకల్లుటౌన్: ఏలకుల అలంకరణలో వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ మాసం 3వ శనివారం సందర్భంగా ఈ అలకంరణ చేశారు. ఉదయం అర్చకులు స్వామి వారికి ఏలకులతో, గోదాదేవికి గాజుల అలకంరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ అవరణంలో నెట్టికంటి ఆంజనేయ స్వామి, నెమకల్లు, మురడి ఆంజనేయ స్వామి విగ్రహాలను కొలువు దీర్చారు. పాఠశాలలకు సెలువులు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.

యూపీ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

గుంతకల్లుటౌన్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 32 మంది చిన్నారుల మృతికి నైతిక బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ యోగి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దౌల్తాపురం ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్సిజన్ అందక 32 మంది చిన్నారులు మృతి చెందడం చాల రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గాలి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వై హనుమంతరావు, అధికార ప్రతినిధి కే శివ, పట్టణ అధ్యక్షుడు పీ లక్ష్మీనారాయణ యాదవ్, పట్టణ బీసీ సెల్ కార్యదర్శి పీ రామచంద్ర, పుల్లయ్య పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

ఉరవకొండ: మండల కేంద్రంలోని అరబిక్ పాఠశాలో ఆర్ఎంఎం సంఘం ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్లే ముగ్గురు ముస్లింలకు శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంఎం నాయకులు హజ్‌కు వెళ్లేవారికి శాలువా, పూలమాలలతో సత్కారంచేశారు. కార్యక్రమంలో మతపెద్ద ఖతీఫ్ సాబ్, ఆర్ఎంఎం నాయకులు రహ్మాతుల్లా, ఖలందర్, ముస్తఫా, నూరుద్దీన్, జాకీర్, జిలాన్, సలీం పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడి తల్లిదండ్రులకు అప్పగింత

కసాపురం ఎస్ఐని అభినందించిన ఎస్పీ



పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్సై సద్గురుడు

గుంతకల్లురూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చి తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన కసాపురం ఎస్ఐ సద్గురుడిని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అభినందించారు. శ్రావణమాసంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల అవసరాలు తీర్చడానికి ఎస్ఐ సద్గురుడు ఆధ్వర్యంలో సేవాదళ్‌ను ప్రారంభించారు. ఈక్రమంలో శనివారం స్వామి దర్శనానికి వచ్చిన కర్నూలు జిల్లా ఆస్పరికి చెందిన ఈరన్న, లక్ష్మీదేవిల నాలుగుళ్లే కొడుకు అరవింద్ తప్పిపోయాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు 100 నెంబరుకు ఫిర్యాదుచేశారు. వెంటనే కసాపురం పోలీసులను వారు అప్రమత్తం చేశారు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటైన సేవాదళ్ బృందం రంగంలోకి దిగి బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సమాచారం అందుకున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఎస్ఐని అభినందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారని ఎస్ఐ సద్గురుడు పేర్కొన్నారు.

రేపు ఏటీఎంల వద్ద ధర్నా : సీపీఐ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్

గుంతకల్లు: ఏటీఎంలలో నగదు ఉంచకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందున ఈ నెల 14వ తేదీ సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీశ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో బ్యాంకులు మూతపడ్డాయన్నారు. ఏటీఎంలకు వెళ్తే అక్కడ నగదు లేకపోవడంతో మధ్య, పేద తరగతులకు చెందినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నోట్ల రద్దు కారణంగా ప్రయోజనమూ కలక్కపోగా, రిజర్వు బ్యాంకుకు నష్టం వాటిల్లిందన్నారు. సోమవారంలోపు ఏటీఎంలో నగదు సమస్యను పరి ష్కరించకుంటే పనిచేయని ఏటీఎంల ముందు ధర్నా చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కమిటీలను రద్దుచేసే నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని విజయ వాడలో సరైన ఆసుపత్రు లు వచ్చేంత వరకూ హైదరాబాదులోని ఆసు పత్రులకు బిల్లులను ఇచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి, నాయకుడు మహమ్మద్ గౌస్, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వంటసామగ్రి పంపిణీ

విడపనకల్లు: మండలంలోని ఆర్ కొట్టాల గ్రామ అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామగ్రిని సర్పంచు లక్ష్మిదేవి ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలోసూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్త గౌసియా, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

గుత్తి: శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా పట్టణంలోని కోట వీధిలో వెలసిన దుడ్డికుంట కట్ట ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపూజ, అభిషేకాలు నిర్వహించారు.

పర్యావరణ రక్షణకు కృషి : ఎస్ఐ

ఉరవకొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎస్సై నాగేశ్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని బూదగవి గ్రామం లో నీరు చెట్టు కార్యక్రమంలో భాగంగా శనివారం సర్పంచు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యతనూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు చిరంజీవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మిద్దె



మిద్దె పైకప్పు కూలిపోయిన దృశ్యం

ఉరవకొండ: మండలంలోని రాకెట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి టీ లక్ష్మిదేవి అనే మహిళకు చెందిన మిద్దె కూలింది. వర్షానికి పాత మట్టి మిద్దె నానడంతో ఒక్కసారిగా పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటన జరిగిన సమయంలో గదిలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. రూ. 30 వేల దాకా నష్టం వాటిల్లినట్టు బాధితురాలు తెలిపింది. ఇంట్లోని దుస్తులు, ఇతర వస్తువులపై మట్టి, రాళ్లు పడ్డంతో తీసుకోవడానికి వీల్లేకుండాపోయిందని బాధితురాలు తెలిపింది. ఆర్ఐ లింగేశ్ కూలిపోయిన మిద్దెను పరిశీలించి రికార్డు చేసుకున్నారు.

తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ



స్ప్రేయర్లను అందజేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారులు, టీడీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో నాలుగు తైవాన్ స్ప్రేయర్లను రైతులకు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన వెంకటరమణ, నాగన్న, గురుమూర్తి, నరేష్ బాబులకు సబ్సిడీ స్ప్రేయర్లను అందజేశారు. ఒక్కో స్ప్రేయర్ మార్కెట్‌లో రూ. 16 వేలుండగా, ప్రభుత్వం రాయితీతో రూ. 10,500లకు అందజేస్తున్నట్లు వ్యవసాయాధికారి మధుకర్ పేర్కొన్నారు.

గజవాహనంపై ఊరేగిన ఆంజనేయస్వామి

గుంతకల్లురూరల్: శ్రావణమాసం మూడవ శనివారాన్ని పురస్కరించుకుని కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి గజవాహనంపై శనివారం రాత్రి భక్తులకు దర్శనమిచారు. ఈ సందర్భంగా శ్రీసీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి గజవాహనంపై కొలువు దీర్చారు. బెంగళూరు నుంచి తీసుకువచ్చిన విశేషపుష్పాలతో అలంకరణ చేశారు. అనంతరం స్వామి వారి పల్లకీని ఎత్తుకుని ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. ప్రాకారోత్సవం ముందు మేళతాళాలతో ఊరేగింపు వైభవోపేతంగా కొనసాగింది. కార్యక్రమంలో ఆల య ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ వేమన్న, ట్రస్టుబోర్డు ఛైర్మన్ సుగుణమ్మ, సభ్యులు, విజయలక్ష్మి, నరసింహులు, మహేశ్వర్, ప్రసాద్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు, వేదపండితులు అనంత పద్మనాభశర్మ, రాఘవచార్యులు, అనంతచార్యులు, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.



గజవాహనంపై స్వామి వారు

అర్జున్ టెండూల్కర్ సెంచరీ

అండర్ 16 అంతర్‌జిల్లాక్రికెట్ టోర్నీ

అనంతపురం స్పోర్ట్స్: గుంటూరులో జరుగుతున్న అండర్ 16 అంతర్‌జిల్లా క్రికెట్ టోర్నీలో అనంతపురానికి చెందిన అర్జున్ టెండూల్కర్ సెంచరీ సాధించి జట్టుకు భారీ ఆధిక్యత చేకూర్చి పెట్టారు. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 176 పరుగులు చేసింది. విజయనగరం జట్టు 151 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతపురం బౌలర్లలో కామిల్ 4 వికెట్లు తీశారు. అనంతరం రెండవ రోజు ఆట ముగిసే సమయానికి అనంతపురం జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 256 పరుగులు చేసి 8 వికెట్లు కోల్పోయింది. జట్టులో ఓపెనర్ అర్జున్ టెండూల్కర్ 114 పరుగులు, యోగానంద 52 పరుగులు చేసి.. మ్యాచ్‌పై పట్టు బిగించారు.

కృష్ణమ్మ వెలవెల..

(మొదటిపేజీ తరువాయి)

కరుణించకపోవడంతో కృష్ణవేణమ్మకు పరుగులు కరువయ్యాయి. కిందటి సంవత్సరం ఆగస్టు మొదటి వారానికల్లా వంద టీఎంసీల నీటి నిల్వ ఉన్న శ్రీశైలం డ్యాంలో ప్రస్తుతం కేవలం 19 టీఎంసీలు మాత్రమే చేరాయి. దీంతో హంద్రీనీవాలో ఎత్తిపోతల విషయం అగమ్యగోచరంగా మారింది.

డ్యాంలో 55 టీఎంసీలు ఉంటేనే..

శ్రీశైలం డ్యాంలో ఎన్నడూ లేనంత అత్యంత కనిష్ఠ స్థాయిలో నీటినిల్వలు ఉండడంతో ఎత్తిపోతల పథకాలైన హంద్రీనీవా, కేసీ కెనాల్ పరిస్థితి త్రిశంకు స్వర్గం లో పడింది. హంద్రీనీవాకు నీటి పంపింగ్ ప్రారంభం కావాలంటే డ్యాం నీటి మట్టం 834 అడుగులు ఉండాలి. అంటే డ్యాంలో 55 టీఎంసీల నీరుండాలన్నటమాట. ప్రస్తుతం డ్యాంలో 778.6 అడుగుల స్థాయిలో నీరుండగా 19.6 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈ లెక్కన మరో 56 అడుగుల స్థాయికి నీరు చేరాల్సి ఉంది. కాగా, కేసీ కెనాల్‌కు కిందటి సంవత్సరం ఓ పంప్ హౌస్ నిర్మించారు. దానికి నీరందాలంటే డ్యాంలో 814 అడుగుల నీటి మట్టం ఉండాలి. అంటే హంద్రీనీవాకు అవసరమైన 834 అడుగుల కంటే తక్కువ మట్టం ఉన్నా.. కేసీ కెనాల్‌కు లిఫ్టు పనిచేస్తుందన్న మాట. కేసీ కెనాల్‌కు నీటిని లిఫ్టుచేసే ముచ్చుమర్రి వద్ద నుంచి హంద్రీనీవాకు మళ్లించుకునే వీలుంది. దీన్ని బట్టి హంద్రీనీవాకు నీరివ్వదలిస్తే 834 అడుగుల నీటి మట్టం వచ్చేంత వరకూ వేచి చూడాల్సిన పనిలేదు. 814 అడుగుల నీటి మట్టానికి చేరుకోగానే ఎత్తిపోతలు ప్రారంభించవచ్చు.

నెలాఖరుకైనా నీరు వచ్చేనా?

శ్రీశైలం డ్యాం పరిస్థితి అటుంచితే.. ఎగువన ఉన్న నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులకే ఇంతవరకూ నీరు చేరలేదు. ఆల్మట్టి నుంచి విడుదలయ్యే వరదనీరు ఆ రెండు ప్రాజెక్టులూ దాటుకుని శ్రీశైలానికి రావాల్సి ఉంటుంది. ప్రస్తుత తరుణంలో ఉండాల్సిన నీటి స్థాయితో పోలిస్తే కేవలం 30 శాతం నీటి నిల్వలే శ్రీశైలంలో ఉన్నాయి. ఈ లెక్కన మరో 35 టీఎంసీల నీరు డ్యాంలో చేరితే తప్ప హంద్రీనీవాకు నీరు లభించే పరిస్థితులు లేవు. కిందటి సంవత్సరం ఆగస్టు 5న మల్యాల వద్ద పంపింగ్ ప్రారంభం కాగా, ఎనిమిదవ తేదీకి జిల్లా సరిహద్దయిన బుగ్గసంగాలకు, పదవ తేదీన జీడిపల్లి రిజర్వాయరుకు నీరు చేరింది. డ్యాంలో నీరు పుష్కలంగా ఉండడంతో ఆ సంవత్సరం ఫిబ్రవరి 22వ తేదీ వరకూ నీటి పంపింగ్ నిరాటంకంగా కొనసాగింది. ఈ లెక్కన 200 రోజుల్లో 32.02 టీఎంసీల నీరు లభించింది. అందులో కర్నూలు జిల్లాకు 10 టీఎంసీలు, అనంతపురం జిల్లాకు 22 టీఎంసీలు లభించాయి. ఈ సంవత్సరం నీటి విడుదలకు ఇప్పటికే సుమారు పది రోజులు ఆలస్యమైపోగా, నెలాఖరుకు కూడా నీటి ఎత్తిపోతలు ప్రారంభమవుతాయో, లేదో.. తెలియని దుస్థితి నెలకొంది. నెలాఖరుకైనా పంపింగ్ ప్రారంభమైతే అదే పదివేలని భావించవచ్చు. హంద్రీనీవాకు నీటి విడుదల ఆలస్యమయ్యేకొద్దీ సాగునీటికేకాదు, తాగునీటికీ కటకట ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది.

నెలాఖరుకు నీరు రావచ్చు

ఆల్మట్టి డ్యాంలోకి ఆశాజనకంగా వరద నీరు వచ్చి చేరుతోందనే సమాచారం ఉంది. రాష్ట్రంలోనూ వర్షాలు మొదలయ్యాయి. ఎగువన రెండు, మూడు భారీ వర్షాలు వస్తే చాలు.. శ్రీశైలం నిండే అవకాశాలున్నాయి. ఈ నెలాఖరుకల్లా ఎట్టి పరిస్థితుల్లోనూ హంద్రీనీవాకు ఎత్తిపోతలు ప్రారంభం కావచ్చునని భావిస్తున్నాం.

రాజశేఖర్‌బాబు, ఈఈ, హంద్రీనీవా గుంతకల్లు ఇంజనీరింగ్ సర్కిల్





యోగాతో ప్రయోజనాలనేకం : డీఈఓ

ముగిసిన జిల్లా స్థాయి యోగాపోటీలు

అనంతపురం స్పోర్ట్స్: యోగా ద్వారా చాలా ప్రయోజనాలున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక అనంత క్రీడా గ్రామంలో గల ఇండోర్ స్టేడియం లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యోగాపోటీలు ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా డీఈఓ లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం ఆర్డీఓ రామారావు హాజరయ్యారు. జిల్లాయోగా సంఘం కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో యోగాపోటీలు నిర్వహించడం సంతోషదాయక మన్నారు. యోగాసనాలతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ యోగాను సాధన చేసి తమ ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఆర్డీఓ రామారావు మాట్లాడుతూ.. జిల్లాస్థాయి పోటీలు ఆర్టీటీ మైదానంలో నిర్వహిస్తున్నామని, ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసి.. ఆ తరువాత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేస్తారన్నారు. జిల్లావ్యాప్తంగా సు మారు 250 మంది పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ జూడో సంఘం కార్యదర్శి కేవన్ బాబు, బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ రాజశేఖర్, యోగా సంఘం ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, పరిశీలకులు, సీనియర్ యోగాక్రీడాకారులు కృష్ణవేణి, రాజశేఖర్, ఆయూష్, విభాగం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్న గుండెకు పెద్ద కష్టం..!

- ఆపరేషన్‌పై స్పందించిన సీఎం కార్యాలయం
- సర్జరీ తప్పదన్న వైద్యులు
- రూ.15లక్షలు అవసరమని అంచనా
- వెంటనే పరిశీలించాలని కలెక్టర్‌కు ఆదేశాలు

అనంతపురం వైద్యం: గుండె జబ్బుతో పుట్టిన ఆ చిన్నారిని చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. పుట్టుకతోనే గుండె జబ్బున్నట్లు వైద్యులు నిర్ధారించడంతో ఆ నిరుపేద కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఆపరేషన్‌కు రూ. 15 లక్షలు ఖర్చవుతుందని తెలియడంతో వారి గుండె ఆగినంత పనయింది. అయితే సీఎం కార్యాలయం స్పందించడంతో కాస్త ఊరట చెందారు. వివరాల్లోకి వెళితే.. తాడిపత్రి మండలం చిన్నపొలమడ గ్రామానికి చెందిన భోగేశ్వరరెడ్డి, పద్మావతి దంపతులు ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీలో కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గతనెల 4న తాడిపత్రిలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో పద్మావతి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆ శిశువుకు పుట్టుకతోనే గుండె జబ్బున్నట్లు అక్క డి వైద్యులు తెలిపారు. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రులకు తీసుకెళ్లారు. శిశువు గుండెకు సర్జరీ చేయాల్సిందేనని, అందుకు సుమారు రూ15లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో కూలి పనిచేసుకునే తమకు అంతటి స్తోమత లేదని.. నిరాశతో.. దుఃఖం దిగమింగుకుంటూ.. స్వగ్రామానికి తిరిగి చేరుకున్నారు. చివరి ప్రయత్నంగా కొన్నిరోజుల క్రితం సీఎం సహాయ నిధిని ఆశ్రయించారు. దీంతో తక్షణమే ఆ శిశువు ఆరోగ్య పరిస్థితిపై పూర్తి స్థాయిలో సమాచారం అందజేయాలని సీఎం పేషీ నుంచి జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్‌కు ఆదేశాలు అందాయి. ఈ క్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, సర్వజనాస్పత్రిలోని చిన్నపిల్లల విభాగం వైద్యులు(హెచ్‌ఓడీ) మల్లీశ్వరి శనివారం స్థానిక సర్వజనాస్పత్రిలో ఆ చిన్నారి ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. పుట్టుకతోనే ఆ చిన్నారిగుండె జబ్బుతో జన్మించాడని.. మూడు విడతలుగా సర్జరీలు చేస్తే తప్ప ఆరోగ్యం మెరుగుపడే అవకాశం లేదన్నారు. ఈ మే రకు చిన్నారి ఆరోగ్యంపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపుతామని తెలియజేశారు. దీంతో చిన్నారి తల్లిదండ్రులు కాస్త ఊరట చెందారు. ప్రభుత్వం కానీ, దాతలు కానీ స్పందించి తమ బిడ్డను కాపా డాలని వారు కోరుకుంటున్నారు.



చిన్నారి ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, పలువురు వైద్యులు

మా బిడ్డను బతికించండి



మాది పేద కుటుంబం. కూలి పనిచేసుకునే మాకు రూ15లక్షలు ఖర్చు చేసి బిడ్డను బతికించుకునే స్తోమత లేదు. అందుకే సీఎం సహాయనిధి సహాయం కోరాం. మాపై దయ ఉంచి.. ప్రభుత్వం తగిన సర్జరీలు చేయించి మా బిడ్డ ప్రాణాలు కాపాడాలి. అలాగే దయగల దాతలు తగిన ఆర్థిక సహాయం చేస్తే మా బిడ్డ ప్రాణాలు కాపాడుకుంటాం. మరింత సమాచారం కోసం దాతలు 9502592524 నెంబర్‌లో సంప్రదించవచ్చు. **- తల్లి పద్మావతి**

అర్ధరాత్రి దొంగల బీభత్సం

- నగరంలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి ఇంట్లో చోరీ
- 20 తులాలకు పైగా బంగారం అపహరణ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలో మళ్లీ దొంగలు తెగపడ్డారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి అందినకాడికి దోచుకెళ్లారు. శుక్రవారం స్థానిక మల్లేశ్వరీ రోడ్డులో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒంటరిగా నివాసముంటున్న అనుమంతమ్మ ఇంట్లో బీరువాలో దాచిన 20 తులాలకు పైగా బంగారం ఎత్తుకెళ్లారు. టూటౌన్ సీఐ యల్లమరాజు తెలిపిన వివరాలివి. మల్లేశ్వరీ రోడ్డులోని ఓ ఇంటి మొదటి అంతస్తులో వృద్ధురాలు అనుమంతమ్మ ఒంటరిగా జీవిస్తోంది. భర్త హెచ్‌ఎల్సీ స్టోర్ కీపర్‌గా పనిచేస్తూ ఇటీవలే పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత కొన్ని నెలలకే చనిపోయారు. అప్పటి నుంచి ఆ ఇంట్లో ఆమె ఒక్కరే జీవనం సాగిస్తోంది. వయసు మీద పడటంతో అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలోనే మూడు రోజుల క్రితం రుద్రంపేటలో ఉంటున్న కుమార్తె ఇంటికి వెళ్లింది. దీన్ని పసిగట్టిన దొంగలు తెగబడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. మారు తాళాలతో బీరువా తెరిచారు. అందులో ఉన్న బంగారు నగలు ఎత్తుకుపోయారు. శనివారం ఉదయం అనుమంతమ్మ మల్లేశ్వరీ రోడ్డులో ఉన్న తన ఇంటికి వచ్చింది. అప్పటికే తాళాలు తీసి ఉండటంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైంది. ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులన్నీ చిందరవందరగా పడేశారు. బీరువా తెరిచి ఉండటంతో గాబరాగా వెళ్లి అందులో బంగారు నగల కోసం వెతికింది. కనిపించకపోవడంతో కన్నీటిపర్యంతమయ్యారు. పరిసర ప్రాంతవాసులకు విషయం తెలియడంతో టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. టూటౌన్ సీఐ యల్లమరాజు, ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును నిశితంగా పరిశీలించారు. వృద్ధురాలిని ఆరా తీశారు. ఇదే క్రమంలో సమాచారం అందుకున్న సీసీఎస్ డీఎస్పీ నాగసుబ్బన్న అక్కడికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును సీఐతో అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు. డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా పక్కా వ్యూహంతోనే అనుమంతమ్మ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. తెలిసిన వారి పనా? లేదా ఇతరులెవరైనా దొంగతనానికి పాల్పడ్డారా అన్న కోణంలో విచారణ ప్రారంభించారు.




బాధితురాలితో వివరాలు సేకరిస్తున్న సీసీఎస్ డీఎస్పీ నాగసుబ్బన్న, సంఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ యల్లమరాజు

గుంతకల్లులో...

గుంతకల్లు టౌన్: స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా సమీపంలోని మూడు బీడీ బంకుల్లో చోరీ జరిగింది. అక్బర్‌బాషా, ఖాశీం, మరో బంకులో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు బంకులకు ఉన్న రేకులు తొలగించి లోపలికి చొరబడారు. అక్బర్‌బాషా బంకులో రూ.5వేల విలువ చేసే సిగరెట్లు, బీడీలు, రూ.1500 నగదు, సెల్‌ఫోన్, ఖాశీం బంకులో రూ.10వేల విలువ చేసే బీడీలు, సిగరెట్లు, మరో బంకులో రూ.1500 విలువ చేసే సిగరెట్లు, బీడీలు ఎత్తుకెళ్లారన్నారు. ఈ విషయంపై బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు.

నాలుగు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల సీజ్




సీజ్ చేసిన ప్రైవేట్ బస్సు

అనంతపురం టౌన్ : ఇతర రాష్ట్రాల రిజిస్ట్రేషన్‌తో ఏపీలో తిరుగుతున్న ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన నాలుగు బస్సులను అనంత ఆర్టీఏ అధికారులు సీజ్ చేశారు. శనివారం తెల్లవారుజామున పెనుకొండ చెక్‌పోస్టు, గుత్తి హైవే వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆరెంజ్, కావేరి, ఎల్లో ట్రావెల్స్‌కు చెందిన నాలుగు బస్సులను అధికారులు సీజ్ చేశారు. వీటిలో హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న రెండు బస్సులను పెనుకొండ చెక్‌పోస్టు వద్ద, బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న మరో రెండు బస్సులను గుత్తి వద్ద సీజ్ చేశారు. ఆయా బస్సులను పెనుకొండ బస్టాండ్, గుత్తి బస్టాండ్‌లకు తరలించారు. కాగా ఈ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఆర్టీఏ అధికారులు వారిని ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించి గమ్యస్థానాలకు పంపారు. కార్యక్రమంలో తాడిపత్రి ఎంవీఐ కరుణాసాగర్‌రెడ్డి, అనంతపురం ఏఎంవీఐ రవిశంకర్‌నాయక్, పెనుకొండ ఏయంవీఐ గాయత్రి, కానిస్టేబుల్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని చంద్రబాబు కొట్టాలలో నివాసముంటున్న ఆశా అనే యువతి అదృశ్యమైంది. ఆ మేరకు యువతి సోదరుడు మాబ్బాషా శనివారం నాల్గవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి పనిమీద బయటకు వెళ్లిన ఆశా ఆ రాత్రికి ఇంటికి చేరుకోలేదు. దీంతో కంగారు పడిన ఆమె సోదరుడు కాలనీలో అందర్నీ ఆరా తీశాడు. ఆశా స్నేహితురాళ్లతోనూ వాకబు చేశాడు. బంధువుల ఇళ్లకు వెళ్లి ఆశా కోసం గాలించాడు. అయినప్పటికీ సదరు యువతి ఆచూకీ కనిపించలేదు. దీంతో నాల్గవ పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. మాబ్బాషా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి ఆత్మహత్య




ఆదినారాయణ, గోపాల్ మృతదేహాలు

చంపుతానని బెదిరించడంతో...

కూడేరు: మండలంలోని రామచంద్రాపురానికి చెందిన కొందరు చంపుతామంటూ బెదిరించడంతో మనస్థాపం చెంది శనివారం యువకుడు ఆదినారాయణ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇన్‌చార్జి ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలివి. రెండు నెలల క్రితం రామచంద్రాపురం గ్రామానికి చెందిన సుబ్బరాయుడుతో ఇంటి పక్కన ఉన్న లక్ష్మినారాయణ, రమేష్, పెద్దన్న, చిన్ననారాయణ ఘర్షణకు దిగారు. సుబ్బరాయుడు, కుమారుడు ఆదినారాయణలపై దాడిచేసి గాయపర్చారు. ఇరువర్గాల ఫిర్యాదుతో అప్పట్లో కేసు నమోదైంది. ఘర్షణ సమయంలో ఆదినారాయణ, సుబ్బరాయుడులను చంపుతామని ప్రత్యర్థులు బెదిరించడంతో గ్రామం వదిలి వెళ్లారు. శనివారం కూడేరు సుంకలమ్మ కాలనీలో ఉన్న నాగరాజు ఇంటి వరండాలో ఆదినారాయణ చీరతో ఉరి వేసుకున్నాడు మృతుడి తండ్రి సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. కాగా మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కుటుంబ కలహాలతో మరొకరు...


కళ్యాణదుర్గం : కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది శెట్టూరు మండలం మాకొడికి గ్రామానికి చెందిన యువకుడు వడ్డే గోపాల్(27) శనివారం కళ్యాణదుర్గం పట్టణ శివార్లలో ఉరి వేసుకున్నాడు. మృతుడి బంధువులు, పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి. మాకొడికి గ్రామానికి చెందిన వడ్డే గోపాల్ జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు. బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురానికి చెందిన జ్యోతితో నాలుగు నెలల క్రితం వివాహమైంది. వీరు కళ్యాణదుర్గంలో కాపురముంటున్నారు. గోపాల్ తరచూ భార్యతో గొడవపడుతుండేవాడు. శుక్రవారం కూడా ఇంట్లో గొడవపడి పట్టణ శివార్లలో శెట్టూరుకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు శుక్రవారం రాత్రి ఉరివేసుకున్నాడు. శనివారం అటువైపు వెళుతున్న కొందరు చూసి విషయాన్ని పట్టణ పోలీసులకు చేరవేశారు. పట్టణ ఎస్ఐ శంకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇద్దరు పిల్లలతో వివాహిత ఆత్మహత్యాయత్నం

రొద్దం : మండలంలోని కలిపి గ్రామానికి చెందిన వివాహిత అనిత శనివారం తన ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్యకు యత్నించింది. స్థానికులు తెలిపిన వివరాలివి. ఇద్దరు కూతుళ్లకు విషద్రావకం తాపి, తాను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన భర్త వెంకటేశు బాధితులను పెనుకొండ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురూ కొలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఎస్ఐ మునీర్‌అహ్మద్ గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులను బెదిరించేందుకు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు.

ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నమెంట్‌లో టీచర్స్ జట్టు హవా

అనంతపురం టౌన్ : అనంతపురం టౌన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరిగిన 'ఫాదర్ ఫెర్రర్ డిస్ట్రిక్ట్ లెవల్ ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నమెంట్'లో టీచర్స్ జట్టు హవా కొనసాగించింది. ఉదయం జరిగిన మ్యాచ్‌లో టీచర్స్ ఎలెవన్, ట్రెజరర్స్ ఎలెవన్ జట్లు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీచర్స్ ఎలెవన్ జట్టు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టంతో 158 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ట్రెజరర్స్ ఎలెవన్ జట్టు 20 ఓవర్లలో 132 పరుగులు చేసి 8 వికెట్లు కోల్పోయింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో ఎస్కే యూనివర్సిటీ, బ్యాంకింగ్‌లైఫ్ ఇన్సూరెన్స్ జట్లు తలపడ్డాయి. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బ్యాంకింగ్ లైఫ్ ఇన్సూరెన్స్ జట్టు నిర్దీత 15 ఓవర్లలో 157 పరుగులు సాధించి 2 వికెట్లు కోల్పోయింది. జట్టులో ఎర్రిస్వామి అద్భుతంగా ఆడి 72 పరుగులు సాధించాడు. రామాంజి 32 పరుగులు, వినోద్ 33 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఎస్కే యూనివర్సిటీ జట్టు 15 ఓవర్లలో 81 పరుగులు చేసింది. రమేష్ 2 వికెట్లు, ప్రసాద్ 2 వికెట్లు, రాఘవ, అనీల్‌లు చెరో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌లను టౌన్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి విజయరాజు, సహాయ కార్యదర్శి వీరనాగేంద్రరెడ్డి పర్యవేక్షించారు.

హాజరైన జనం, మాట్లాడుతున్న బీవీ రాఘవులు

కొత్తపుంతలు తొక్కుతున్న ద్రవ్య పెట్టుబడి

అప్పుల్లో కూరుకుపోతున్న సామాన్యులు
ఇలాంటి వ్యవస్థలన్నీ ఏకమైతే మూడో ప్రపంచ యుద్ధం దాపురించే ప్రమాదం
సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

అనంతపురం టౌన్ : దేశంలో ద్రవ్య పెట్టుబడిదారీ వ్యవస్థ రాజ్యమేలుతోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. తరిమెల నాగిరెడ్డి స్మారక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో తరిమెల నాగిరెడ్డి 41వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్మారకోపన్యాస సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'తాకట్టులో భారతదేశం - తదనంతర ఆర్థిక పరిస్థితులపై విశ్లేషణ' అంశంపై ఆయన మాట్లాడారు. 1971లోనే తరిమెల నాగిరెడ్డి తాకట్టులో భారతదేశం పుస్తకాన్ని రచించారని గుర్తుచేశారు. తరిమెల నాగిరెడ్డి దూరదృష్టితో, మూల్యాంకనం చేసి ఆర్థిక సంక్షోభం తదితర అంశాలను తెలియజేశారన్నారు. అక్టోబర్ మహావిప్లవం గురించి లెనిన్ 1917లో తెలిపారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థపై గ్రంథాన్ని రాశారన్నారు. కారల్‌మార్క్స్ ఆర్థిక, సాహిత్యం, రాజకీయం వంటి అనేక అంశాలు చేర్చి గ్రంథాన్ని ప్రకటించారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యం వహిస్తున్న సందర్భంగా బీహార్ వంటి రాష్ట్రాల నుంచి విద్యార్థి ఉద్యమాలు పుట్టుకొచ్చాయని గుర్తుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ సాయుధ పోరాటం, జై ఆంధ్ర ఉద్యమాలు వచ్చాయన్నారు. దేశంలో వ్యవసాయ పరిస్థితులు, సమస్యలపై కమ్యూనిస్టుల్లో పెద్దఎత్తున చర్చలు చేస్తూ, సర్వేలు నిర్వహించి పాలకుల దృష్టికి తీసుకెళ్తున్నారన్నారు. 1973లో సుందరయ్య నేతృత్వంలో పోరాటాలపై చర్చ జరిగిందని గుర్తుచేశారు. భూమిమీద శ్రామికుల శ్రమను భూస్వాములు దోపిడీ చేసేవారన్నారు. నేడు భూస్వామ్య వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. ఫ్యూడల్ వ్యవస్థను చూశామన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ వచ్చిన తర్వాత బానిస వ్యవస్థ వచ్చిందన్నారు. చిన్నపిల్లల చేతుల్లోకి స్మార్ట్‌ఫోన్లు వచ్చాయని, సామాన్యులు సైతం ఈఎంఐ పద్ధతుల్లో సరుకులు, వస్తువులు కొనే స్థితి ఏర్పడిందన్నారు. అప్పులు చేయించే సామ్రాజ్యవాద విధానం నేడు అమలవుతోందన్నారు. అకస్మాత్తుగా లక్షలాది మంది ఒకరోజు చేసే ఉద్యమాలతో వ్యవస్థ మారదన్నారు. నిరాశ, నిస్పృహ, అనుమానాలకు తావులేకుండా ప్రతిజ్ఞ క్కరూ పోరాటాల్లో భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. 1968 నుంచి ప్రపంచ దేశాలన్నీ పెద్ద సంక్షోభాన్ని చవిచూశాయన్నారు. ఆధునిక పెట్టుబడిదారీ విధానాన్ని అమెరికా ఇప్పటికీ అనుసరిస్తోందన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాలున్నాయని, పంపిణీలో తేడాలు వచ్చి మొదటి, రెండో ప్రపంచ యుద్ధాలు వచ్చాయన్నారు. ఇపుడు ఎక్కడ వీలైతే అక్కడ దోచుకోడానికి ద్రవ్య పెట్టుబడి కొత్తపుంతలు తొక్కుతోందన్నారు. ఇలాంటి వ్యవస్థలన్నీ ఏకమైతే మూడో ప్రపంచ యుద్ధం దాపురించే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, కదలిక ఇమామ్, ఎస్ఎం బాషా, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, సీపీఎం రాయలసీమ అభివృద్ధి సబ్‌కమిటీ కన్వీనర్ ఓబుళు, జిల్లా కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నల్లప్ప, తరిమెల శరత్‌చంద్రారెడ్డి, నాయకులు పోలారామాంజినేయులు, పీసీసీ నాయకులు కేవీ రమణ, తరిమెల నాగిరెడ్డి సంఘం నాయకులు అబ్దుల్ హక్, ఖలందర్, నాగభూషణం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కరువు మిగిల్చిన కన్నీటితో పోరాటం


- అడుగంటిన బోర్లతో కానరాని వ్యవసాయం
- అప్పులు చేసి అలసిన అన్నదాతలు
- ఇల్లాలి ఒంటి బంగారమూ వేలంలోనే...
- గ్రాసం లేక మూగజీవాలు విలవిల

గుమ్మఘట్ట మండలంలోని కుగ్రామం గౌని కుంట. దశాబ్దం క్రితం వరకూ ఈ పల్లె పచ్చద నానికి నెలవు. పాడి పశువులకు పుట్టినిల్లు. గల గల ప్రవహించే సెలయేర్లకు ఇక్కడి భూములు కొలువు. ఆత్మీయ అనుబంధాలు కలిగిన ఉమ్మడి కుటుంబాలకు పట్టుకొమ్మగా నిలిచిన అచ్చమైన పల్లె ఒడి గౌనికుంట సొంతం. ఇదంతా గత వైభవం. నేడు కరువుతో మసకబారిన భూములు బీళ్లయ్యాయి. వరుస కరువులు ఎదు ర్కొన్న ఈ పచ్చని పల్లె నేడు కన్నీరుపెడుతోంది.

రాయదుర్గం



గౌని కుంట గ్రామం



ఛిద్రమైన గౌనికుంట బతుకు

వ్యవసాయం దన్నుతో మీసం మెలేసిన గౌనికుంట రైతుల బతుకులు నేడు ఛిద్రమయ్యాయి. పరిస్థితులు తారుమారై ప్రకృతి ఈ పల్లెపై పగబట్టి నలిపేస్తోంది. అన్నం పెట్టే అన్నదాత అప్పుల ఉరికొయ్యపై వేలాడే పరిస్థితులొచ్చాయి. బక్కచిక్కిన బతుకుతో ఆకలితో అలమటించే కాలం వారి పాలిట శాపమైంది. కర్ణాటక సరిహద్దున ఉన్న ఈ గౌనికుంట కుగ్రామంలో 150 కుటుంబాలు నివసిస్తున్నాయి. కన్నఊరులో ఉపాధి కరువైంది. పొట్ట కూటి కోసం పట్టణాలకు వెళ్లే వలస జీవులు నిత్యకృత్యమయ్యారు. తల్లిదండ్రులు పట్టణాలకు వెళితే పుస్తకాలు చేతపట్టుకుని పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు వృద్ధులే ఆలనాపాలనా చూడాల్సిన దుస్థితి. ఊళ్లో ఉన్న బంధువుల ఇళ్లల్లో ఆకలి తీర్చుకుంటూ జీవితాన్ని గడుపుతున్న వృద్ధులే అధికంగా కనిపిస్తారు. కరువు మిగిల్చిన భారమెంతో ఇక్కడి రైతాంగమే సాక్ష్యంగా మారింది.



ఉపాధి పనులు లేక గ్రామంలోనే ఉంటున్న జనం

గ్రాసం కరువై...వేపాకే పశువుల మేత

వర్షాభావం తుదకు మూగజీవాలపైనా ఆక్రోశం చూపుతోంది. పచ్చిక బయళ్లలో గడ్డిని మేసి పుష్టిగా ఉండాల్సిన పశువులకు మేత దొరకడం లేదు. చివరకు వేపాకును సైతం తిని ఆకలి తీర్చుకుంటున్న దయనీయ పరిస్థితి ఎదురవుతోంది. సాధారణంగా పశువులు వేపాకును తినవు. అక్కడ వేపాకు, కానిగాకు, తుగ్గిలాకు లాంటివి అడవుల్లో పశువులు ముట్టని చెట్లను తిని బతికేస్తున్నాయి. మరోవైపు రైతులు పశువులను పోషించేందుకు అవసరమైన గ్రాసాన్ని కొనే ఆర్థిక స్తోమత లేక సతమతమవుతున్నారు. పశువులకు అందుబాటులో ఉండే వేపాకు తినేలా అలవాటు చేశారు.

ఊళ్లో పాలు కూడా కరువే...

పల్లెల్లో పాడికి కరువుండదు. కానీ కుగ్రామం గౌనికుంటలో పాలు దొరకడమే గగనంగా మారింది. పశువులకు మేత లేకపోవడంతో ఉన్న ఆవులు, ఎనుములు పాలు ఇవ్వలేని పరిస్థితి. రోజుకు 20 లీటర్ల దాకా పాలిచ్చిన పశువులే నేడు చుక్క పాలు కూడా ఇవ్వడం లేదు. గ్రామంలో బంధువులెవరైనా ఇంటికి వచ్చిన, చిన్న పిల్లలకు పాలు తాగించాలన్నా గ్రామంలో ఉండే గోపి అనే రైతు ఇంటికి వెళ్లాల్సిందే. ఆయన దగ్గర ఉన్న ఎనుము మాత్రమే పాలిస్తోంది. దీంతో ఉదయం పూట పట్టణాలకు వలస వెళ్లే వారే పాల పాకెట్లను సాయంత్రానికి తీసుకువచ్చి అవసరాలు తీర్చుకుంటున్నారు. పాడి సంపదతో తులతూగిన ఊరే... నేడు జోలె పట్టి పితుక్కోవాల్సిన దుస్థితి ఎదురైంది.

ఉపాధి వేటలో సగం గ్రామం ఖాళీ..

గ్రామంలో 600 మంది దాకా జనాభా ఉంది. అందులో రోజూ రాయదుర్గానికి కూలి పనుల కోసం 70 మంది దాకా వెళతారు. వంద మందికి పైగా బెంగళూరుకు ఇప్పటికే వలస వెళ్లిపోయారు. 80 మంది దాకా విద్యార్థులున్నారు. ఉపాధి హామీ పథకంలో 90 మంది దాకా రోజూ పనులకు వెళతారు. అందులో వంద రోజుల గడువు ముగిసిన కుటుంబాలు 50కి పైగానే ఉన్నాయి. గ్రామంలో 200 మంది దాకా వృద్ధులు, పిల్లలు ఉన్నారు. దీంతో గ్రామం సగానికి పైగా ఖాళీ అయిపోయింది. ఉన్న ఉపాధి పనులు కూడా పక్కనే ఉన్న గ్రామానికి వెళ్లి అడపాదడపా చేసి రావాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.



అప్పుల వడ్డీలకు కాడెద్దులు తెగనమ్మాను



యేడాది క్రితం రూ.80 వేలు పెట్టి ఎద్దులు కొనుగోలు చేశా. వేరుశనగ సాగు చేయాలని విత్తనానికి డబ్బు లేక, గతంలో చేసిన అప్పుకు వడ్డీ కట్టేందుకు ఉన్న కాడెద్దులను రూ.40 వేలకే అమ్మేశా. అందులో నాకు ఉన్న రూ.లక్ష అప్పుకు రూ. 25 వేలు వడ్డీ కింద కట్టాను. మిగిలిన రూ.15 వేలతో మూడు ఎకరాల్లో వేరుశనగ విత్తనం సాగు చేసేందుకు విత్తన కొనుగోలు, పెట్టుబడి కోసం వాడాను.

- గాలి మారెన్న, రైతు, గౌనికుంట

అడుగంటిన 50 బోర్లు.. పాలాలన్నీ బీళ్లు


గ్రామంలో గతంలో 60 బోరుబావులు ఉండేవి. వాటిలో పుష్కలమైన భూగర్భజలాలు అందేవి. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. కేవలం ఎనిమిది బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయి. 50 బోర్లలో నీరు అడుగంటింది. దీంతో చుక్కనీరు కరువై చుట్టూ బీడు భూములే దర్శనమిస్తున్నాయి. ఉన్న ఎనిమిది బోర్లలో కూడా ఒక ఇంచు నీళ్లు మాత్రమే అరకొరగా అందుతున్నాయి. ఈ నీటితో అర ఎకరాకు పైబడి సాగు చేయలేని పరిస్థితి. 500 అడుగులకు పైగా బోర్లు ఉన్నప్పటికీ ఉన్న బోర్లన్నీ అడుగంటాయి. కొద్దికొద్దిగా నీరు వస్తున్న బోర్లపై తాగునీటికి ఆధారపడి గ్రామస్థులు జీవనం సాగిస్తున్నారు.



ఆవిరైన అన్నదాత ఆశలు

గడప గడపనా అప్పుల మూటలే..

గౌనికుంట గ్రామం కర్ణాటక ప్రాంతానికి సరిహద్దులో ఉంది. దీంతో కర్ణాటకలోనే అధికంగా అప్పులు తెచ్చుకుని వ్యవసాయం చేస్తున్నారు. వేరుశనగ విక్రయ కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన చెళ్లకెరలో ఉన్న వ్యాపారస్తులతో ఇక్కడి రైతులకు ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా ఉన్నాయి. పంట సాగుకు, కుటుంబ పోషణకు కలిపి అప్పులు చేయడమే వీరి దయనీయ పరిస్థితి. పంటకు కావాల్సిన పెట్టుబడికి రూ.2ల వడ్డీతో తీసుకువస్తే పంట దిగుబడి వచ్చాక వాటిని అప్పు ఇచ్చిన వ్యాపారస్తునికే విక్రయించేలా ఒప్పందం. మూడేళ్లుగా వ్యవసాయం అనుకూలించకపోవడంతో పంట దిగుబడులు లేవు. చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితి ఒక ఎత్తైతే వాటిపై వడ్డీలు తడిసిమోపెడవుతున్నాయి. రూ.లక్షల్లో అప్పులను నెత్తిన మూటగట్టుకుని ప్రకృతి కరుణ కోసం ఎదురు చూస్తున్నారు.



వేపాకు తింటున్న పశువులు

పీజీ చదివినా ఉపాధి పనులే దిక్కు



ద్రవిడ విశ్వ విద్యాలయంలో తెలుగు పీజీ పూర్తి చేశా. నిరుద్యోగంతో ఎన్ని రోజులు ఉండగలను. తల్లిదండ్రుల పోషణ, కుటుంబ బాధ్యతలు తీర్చలేక గ్రామంలో ఉపాధి పనులకు వెళ్తున్నా. రోజుకు రూ.150ల కూలీ పడుతుంది. ఇప్పటికే 60 రోజులకు పైగా అయ్యింది. ఉద్యోగ వేట చేస్తూ ఇంట్లో వాళ్లను పస్తులు పెట్టలేను కదా. అందుకే ఉపాధి పనులకు వెళ్లి పొట్ట నింపుకుంటున్నా. గ్రామంలో ఉన్నత విద్య చదివిన ఏకైక యువకుడిని నేనే. అయినా ఉపాధి పనులే ఆదరువుగా మిగిలాయి.

- గురికాని రాము, విద్యార్థి, గౌనికుంట

మూడేళ్ల నుంచి పొలం బీడు పెట్టా



భర్త చనిపోవడంతో తిండి తినేందుకే కష్టమైంది. ఉన్న మూడు ఎకరాల పొలాన్ని సాగు చేసేంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో బీడు పెట్టేశా. ఊర్లో ఉన్న బంధువుల ఇళ్లల్లో రోజుకో పూట తింటూ జీవితాన్ని గడిపేస్తున్నా. ఒంటిపై ఉన్న బంగారం కూడా అమ్మేసుకున్నా. కొడుకును చదివించి ప్రయోజకున్ని చేస్తామంటే శక్తిమేరకు చదివించగలిగా. అతను కూడా ఉద్యోగం కోసం పట్టణాలకు వెళ్లి నిరుద్యోగంతో ఇబ్బందిపడుతున్నాడు.

- పాలక్క, మహిళా రైతు, గౌనికుంట

మూడేళ్లుగా కూతురి పెళ్లి చేయలేకపోతున్నా



కూతురికి పెళ్లి చేసి అత్తారింటికి పంపిద్దామని మూడేళ్లుగా ప్రయత్నిస్తున్నా కుదరడం లేదు. వరుసగా వర్షాలు రాకపోవడంతో వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు కూడా చేతికంద లేదు. చివరకు పూట గడిపేందుకు కూడా గగనమైంది. మంచి పంటలు పండుతాయనే ఆశతో ప్రతి యేడాది ఎదురు చూస్తూనే ఉన్నా. ఇప్పటికే మూడేళ్ల నుంచి ఎదురుచూస్తూ పెళ్లిని వాయిదా వేస్తున్నా. బంధువుల ఇళ్లలోనే పెళ్లి చేయాల్సి ఉండటంతో అటువైపు నుంచి కూడా వారు... అనుకూలమైనప్పుడే చేయమనడంతో పరిస్థితుల కోసం ఎదురుచూస్తున్నా. నా సమస్యకు వర్షమే పరిష్కారం చూపాలి.

- బొమ్మన్న, రైతు, గౌనికుంట

బోర్లు ఒట్టిపోయాయి...



గ్రామంలో ఉన్న బోర్లన్నీ ఎండిపోయాయి. తాగునీరు కూడా దొరకడం కష్టమైంది. ఒకటి, రెండు బోర్లలో అరకొర వస్తున్న నీరు... ఊర్లో ఉన్న వారికి తాగేందుకు సరిపోతున్నాయి. పశువులకు మేత దొరకదు. ఏడేళ్ల క్రితం పొలంలో బోరు ఎండిపోవడంతో ఇప్పటివరకు పొలం బీడు పెట్టి కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నా. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి కావడంతో బయటి వ్యక్తుల పనులకు వెళ్తున్నా. ఇంట్లో గడవటం కష్టమైంది. కుటుంబ పోషణ అంటేనే కన్నీళ్లొస్తున్నాయి.

- భూతన్న, రైతు, గౌనికుంట

వరుస సెలవులతో బస్టాండ్లు కిటకిట



● అనంతపురం ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

కిక్కిరిసిన ప్రయాణం



బస్సు ఎక్కేందుకు ఎగబడుతూ...







సీట్ల కోసం బస్సు కిటికీల్లో పిల్లలను ఎక్కిస్తున్న దృశ్యం

వరుస సెలవులు రావడంతో శనివారం అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసింది. నాలుగు రోజులు కార్యాలయాలు, పాఠశాలలకు సెలవులు కావడంతో ప్రజలు ప్రయాణాలకు సిద్ధమయ్యారు. రెండవ శనివారం, ఆదివారం, 14న క్రిష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం కావడం ఉద్యోగులు, పిల్లలకు కలిసొచ్చాయి. దైవ దర్శనాలు, సొంతూళ్లకు వెళ్లే వారు.... పెళ్లిళ్ల సీజన్ కావడంతో శుభకార్యాలకు వెళ్లే బంధుమిత్రులు... ఇలా వారంతా మూటాముల్లె సర్దుకుని బస్సుల కోసం పడిగాపులు కాశారు. బస్టాండ్‌లోకి బస్సులు రాగానే సీట్ల కోసం పరుగులు తీస్తూ ఎగబడ్డారు. పిల్లలను బస్సు కిటికీల్లో నుంచి ఎక్కించి బెర్తు కోసం అగచాట్లు పడ్డారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేసినా... కిక్కిరిసిన జనంతో ప్రయాణం సాగించాల్సి వచ్చింది.

(అనంతపురం సప్తగిరిసర్కిల్)



మూటాముల్లె సర్దుకుని...



సొంతూరుకు పయనమవుతున్న విద్యార్థినులు



వర్షంతో జల కళ

పొంగిపొర్లిన వాగులు, వంకలు
నిండిన చెక్‌డ్యామ్‌లు, ఫారంపాండ్లు



వర్షం రాకతో పచ్చదనం సంతరించుకున్న పంటలు

పరిగి : మండలంలోని వాగులు, వంకల్లో జలకళ సంతరించుకుంది. గురువారం రాత్రి కురిసిన వర్షానికి పలు గ్రామాల్లోని చెక్‌డ్యామ్‌లు, ఫారంపాండ్లు నీటితో నిండుకున్నాయి. గత మూడు నెలలుగా తాగడానికి కూడా నీరులేక విలవిలలాడిన జనానికి వర్షపు నీరు చూడగానే ఆశలు చిగురించాయి. మరో రెండు భారీ వర్షాలు కురిస్తే గ్రామాల్లోని బోరుబావుల్లో భూగర్భజలమట్టం పెరుగుతుందని చెబుతున్నారు. మరోవైపు జనంతో పాటు మూగజీవాలకూ తాగునీటి సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పాడి రైతులతో పాటు ఖరీఫ్‌లో వేసిన వేరుశనగ, మొక్కజొన్న, జొన్న పంటలకు ఊపిరిపోసినట్లయింది.



వాగులో వర్షం నీటి ప్రవాహం



నీటితో నిండిన చెక్‌డ్యామ్

పంటల్లో పచ్చదనం కనిపిస్తోంది

పశువులకు మేతలేక, తాగడానికి నీరులేక సతమతమవుతున్నాం. గురువారం కురిసిన వర్షాలు ఎంతో ఊరటనిచ్చాయి. మొన్నటి వరకు పొలాలవైపు పోవాలంటేనే గుండె తరుక్కుపోయేది. ఈ వర్షంతో పంటలు పచ్చగా కనిపిస్తుండటంతో ఆనందంగా ఉంది.



- వేణుగోపాల్, కొడిగెనహళ్లి



నిండు కుండలా ఫారంపాండ్

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్


కరెంట్ అఫైర్స్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

- పాలిమర్
- ఎఒఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు


How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject

Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and the second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively. If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$

$= 1600\times\frac{34481}{160000} = ₹344.81$

$S.I = \frac{1600\times2\times10}{100} = ₹320$

∴ Required difference

= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5} = 25$ days.

Let Alka x days to complete the work.

$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1-\frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2+x-3 = 0$

$\Rightarrow 2x^2-2x+3x-3 = 0$

$\Rightarrow 2x(x-1)+3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{Wheat}{Oil} = \frac{4}{9}$

$\frac{Oil}{Tea} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{Tea}{Coffee} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168}\times20\times2.5 = ₹12.5$

5. (5) Required probality

$= \frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$

$= \frac{6\times24}{435}+\frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

= 792 – 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distance travelled by first train

$= 150t$ km

Distance travelled by second train

$= 200(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t+200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375+600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7

= 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ S. P = $50000\times\frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47{,}500\times\frac{85}{100} = ₹40{,}375$

and additional discount for cash payment

$= 40{,}375\times\frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2\times\frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1-\frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి



మాట్లాడుతున్న బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్: క్విట్‌ఇండియా ఉద్యమం ప్రారంభమై 75 సంవత్సరాలయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఖేలో భారత్‌లో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజే వైఎం జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతీయువకులను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం ఖేలో ఇండియా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. జిల్లా కేంద్రలోని అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 19, 20 తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ప్రవేశ రుసుం రూ.200లు నిర్ణయించామన్నారు. ఈనెల 17వ తేదీలోగా కబడ్డీ పోటీల్లో పాల్గొనే వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జట్లకు ఉచితంగా భోజన సదుపాయం కల్పించనున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన పురుష, మహిళా విభాగం జట్లకు మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండవ బహుమతిగా రూ.8వేలు, మూడవ బహుమతిగా రూ.5వేలు, నాలుగవ బహుమతిగా రూ.3వేలు అందజేస్తామన్నారు. ఔత్సాహికులు 988530 6643, 9000744181, 9010875755 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షుడు సయ్యద్‌బాబా, ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, నగర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఎన్నికల్లో విజయం మాదే..

-మీ ఎమ్మెల్యే మంచోడు కదా?

-వచ్చే ఎన్నికల్లో 50 శాతం అభ్యర్థులను మార్చాల్సిందే : ఎంపీ జేసీ

పుట్టపర్తి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని అనంతపురం పార్లమెంటుసభ్యుడు జేసీ.దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బీడిపల్లి మల్లికార్జునరెడ్డి ఫాంహౌస్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఎన్నికల్లో తప్పకుండా టీడీపీనే గెలుస్తుందన్నారు. ఏవైనా ప్రలోభాలు కొనసాగుతున్నాయా అని ప్రశ్నించగా, జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో అవి లేవేమో కానీ, ప్రస్తుతం అవి మమూలేనన్నారు. 'మీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి మంచోడు కదా? మెతకవ్యక్తి.. మంత్రిగా ఎఫెక్టివ్‌గా పనిచేయలేకపోయాడు. అందరినీ సంతృప్తి పరచలేం.. కొందరికైనా మేలు చేసినప్పుడే ఆ పదవి చేపట్టిన వ్యక్తికి గౌరవం ఉంటుంది. ఇక కొండసాని సురేశ్ గురించి నాకు తెలియదు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయడు. టిక్కెట్ ఇప్పిస్తామంటూ మేం భరోసా ఇవ్వలేదు..' అని జేసీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అమానుష భాషతో జగన్ తూలనాడడం జగన్‌కు తగదన్నారు. సీఎం చంద్రబాబు మూడుకోట్ల మందికి ప్రతినిధి అని, అలాంటి వ్యక్తిని దూషించడం తప్పన్నారు. 2018 ఆఖరులో ఎన్నికలు రావచ్చునని, వచ్చే జనవరిలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. ఇప్పుడున్న వారిలో 50 శాతం మంది కొత్తఅభ్యర్థులను ఎంపిక చేస్తేనే పార్టీకి విజయమన్నారు. జిల్లాకు నీటి కేటాయింపుల్లో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. అలా జరగకపోతే ముందుండి కాలువను తానే తెంపుతానన్నారు. కార్యక్రమంలో కొండసాని సురేశ్, దాల్‌మిల్, ప్రహ్లాదరెడ్డి, అంగడి సత్తి, కొండసాని మురళీధర్‌రెడ్డి, రవి, నిషార్, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశనిర్మాణానికి యువత తోడ్పడాలి

ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

అనంతపురం సప్తగిరిసర్కిల్: దేశ నిర్మాణానికి యువత తోడ్పడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీ య యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత 2కే రన్ ని ర్వహించారు. ముఖ్య అతిథిగా నగరమేయర్ స్వరూప హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వక్తృ త్వ పోటీలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అనంతరం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జేఎన్‌టీయూ మాజీ రిజిస్ట్రార్ హేమచంద్రారెడ్డి, జిల్లా యువజన సంక్షేమాధికారి వెంకటేశం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ రామక్రిష్ణ, పీవీకేకే కళాశాల యాజమాన్యం ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకునేది 25 శాతం అయితే సమాజం ద్వారా నేర్చుకునేది 75 శాతమన్నారు. వ్యసనాలకు బానిసై యువత తన శక్తినంతా వృథా చేస్తోందన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, విశ్రాంత అదనపు ఎస్పీ రజాక్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, ప్రభుత్వ కళాశాల బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ధనుంజయ, అమరావతి కళాశాల ప్రిన్సిపాల్ షఫి, పీవీకేకే కళాశాల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.



2కే రన్ ప్రారంభిస్తున్న నగర మేయర్ స్వరూప, మాట్లాడుతున్న వెంకటేశం

ప్రజా సమస్యల పరిష్కార చర్యలు తక్షణమే చేపట్టాలి

• విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చాలి • కరువు నివారణ చర్యలు చేపట్టాలి • వామపక్షనాయకులపై కేసుల నమోదు తగదు : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు


మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

అనంతపురం టౌన్: రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్ర భుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 10 నుంచి నిర్వహిస్తున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం సీపీఎం జి ల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవిభజన చట్టంలోని కేంద్ర ప్రభుత్వ హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. రాయలసీమ జిల్లాలతోపాటు ప్రకాశం, విజయనగరం జిల్లాలు సైతం తీవ్ర కరువును ఎదుర్కొంటున్నాయన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు సాగు కావాల్సిన పంటల విస్తీర్ణంలో 21.5లక్షల హెక్టార్లు తగ్గిందన్నారు. ఒక్క రాయలసీమ జిల్లాల్లోనే 17లక్షల హెక్టార్ల సాగు తగ్గిందన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వేరుశనగ పంట విస్తీర్ణం చాలావరకు తగ్గిందని, వేసిన పంటకూడా వర్షాభావంతో దెబ్బతినిందన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన రెయిన్‌గన్ల ప్రయోగం విఫలమ యిందన్నారు. మరికొన్నిరోజులు వర్షాభావపరిస్థితులు ఇలాగే కొనసాగితే కరువు మరింత తీవ్రతరమవుతుందన్నారు. రాష్ట్రంలోని జలాశయాలు నీరులేక వెలవెలబోతున్నాయన్నారు. అవి నిండకపోతే రబీ కూడా ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకునేందుకు, వ్యవసాయకూలీలకు ఉపాధి కల్పించేందుకు తక్షణచర్యలు తీసుకోవాలని కోరారు. గిట్టుబాటుధరలు, రుణమాఫీ కోసం ప్రత్యేక చట్టం చేయాలన్నారు. రైతాంగాన్ని ఆదుకునేందుకంటూ ఓ విధానం ప్రవేశపెట్టాలన్నారు. ఈ మేరకు పార్లమెంటులో చట్టం తీసుకువచ్చేలా కేంద్రప్రభుత్వంపై తెలుగుదేశం ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. అధికారవాంఛతో రాష్ట్రంలో విభజన చట్టంలోని హామీలన్నింటినీ టీడీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ, కడపలో ఉక్కుపరిశ్రమ, కర్నూలు జిల్లాలో విద్యాసంస్థలు, పరిశ్రమల ఏర్పాటు వంటి అనేక హామీలిచ్చి.. నేడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. ఇది ఏరకంగానూ సహించరాని విషయమన్నారు. యువతీయువకుల కోసం యూత్‌పాలసీ ఏర్పాటు చేయాలని, దానివల్ల యువతకు ఎక్కడెక్కడ ఉద్యోగావకాశాలున్నాయి..?, దరఖాస్తు ఎలా చేసుకోవాలి? వంటి అంశాలన్నీ చేరువవుతాయన్నారు. ఇప్పటికే కర్ణాటక, కేరళ, ఒరిస్సా రాష్ట్రాల్లో ఈ పాలసీ అమల్లో ఉందన్నారు. రూ.లక్షలు ఖర్చు చేసి ఇంజనీరింగ్, పీజీ చేసిన వారు ఎంతోమంది నేడు రాయలసీమలో చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని, లేదా కూలీలుగా కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఎన్‌పీ కుంట బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా సోలార్ విద్యుదుత్పత్తి ఎలా చేస్తారని ప్రశ్నించారు. కరువు సహాయక చర్యలకు సంబంధించి తక్షణమే ప్రణాళిక రూపొందించి.. ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభు త్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మంత్రులు కూడా అనేక కుంభకోణాలు, ఇసుకదందాల ఆరోపణలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ వామపక్షాలన్నింటినీ కలుపుకుని ఈ నెల 15 నంచి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. సమావేశంలో రాయలసీమ సబ్‌కమిటీ కన్వీనర్ ఓబులు, జిల్లా కార్యదర్శి రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు నిబద్ధతకు నజరానా

✦ విధి నిర్వహణలో పనితీరుకు నగదు రివార్డులు ✦ మంచిని ఎప్పుడూ ప్రోత్సహిస్తాం : ఎస్పీ అశోక్‌కుమార్ వెల్లడి


ఏఎస్‌ఐలు, హోంగార్డులు, కానిస్టేబుళ్లకు రివార్డులు అందజేస్తున్న ఎస్పీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం: పోలీసు నిబద్ధతకు నజరానాలు అందాయి. విధి నిర్వహణలో పనితీరుకు నగదురివార్డులు లభించాయి. ఆపదలో చిక్కుకున్న బాధితులకు తక్షణ ఊరట, రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులను త్వరితగతిన ఆస్పత్రులకు తరలించడం... ప్రజలు పోగొట్టుకున్న సొమ్ము రికవరీ చేసి ముట్టజెప్పడం తదితర సేవలందించినందుకు గాను 28 మంది ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులను జిల్లాపోలీసు యంత్రాంగం గుర్తించింది. ఆ మేరకు శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ చేతుల మీదుగా నగదు రివార్డులు అందజేశారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన వారందరినీ ఎస్పీ అభినందించారు. ఈమేరకు ప్రశంసా పత్రాలు అందించారు. పోలీసు శాఖలో మంచిని ఎప్పుడూ ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. ఆ దిశగా విధి నిర్వహణ సాగాలని ఆయన ఆకాంక్షించారు. విధి నిర్వహణలో మంచి పనితీరు ఎవరు కనబరిచినా ఇదే తరహాలో ప్రోత్సహిస్తామన్నారు. పాత కరెన్సీ నోట్ల మార్పిడికి పాల్పడేందుకు సిద్ధమైన ముఠాను పట్టుకోవడంలో త్రీటౌన్ కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్, స్పెషల్ పార్టీ కానిస్టేబుళ్లు మురళి, పవన్‌కుమార్, హుస్సేన్ అహ్మద్, నవీన్‌కుమార్ చొరవ చూపారు. పలు దొంగతనాలకు పాల్పడిన భీమినేని అమర్‌నాథ్‌నాయుడును అరెస్టు చేసి రూ.15 లక్షల విలువ చేసే బంగారు నగలు, ఇతర త్రా సామగ్రిని స్వాధీనం చేసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఏఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, పది మంది మ్యాన్ మిస్సింగ్ కేసులను ఛేదించిన వన్‌టౌన్ కానిస్టేబుల్ సుధాకర్, రామాంజనేయులు, తప్పిపోయిన బాలుడిని కొన్ని గంటల వ్యవధిలోనే తల్లిదండ్రుల చెంతకు చేర్చిన డయల్ 100 విభాగం కానిస్టేబుల్ సత్యనారాయణ,రాంప్రసాద్, ధర్మవరం పట్టణంలో వివిధ దొంగతనాలు ఛేదించి రూ.10 లక్షల విలువ చేసే ఆభరణాలు స్వాధీనం చేసుకున్న కేసులో ప్రత్యేక శ్రద్ధ చూపిన కానిస్టేబుళ్లు షాకీర్, ప్రసాద్, 50కిలోల గంజాయి పట్టుకున్న కొత్త చెరువు ఏ ఎస్‌ఐ వెంకటనారాయణ, కానిస్టేబుల్ నగేష్, రోడ్డు ప్రమాదంలో క్షత గాత్రులకు మంచి సేవలందించిన బెళుగుప్ప కానిస్టేబుల్ అనిల్‌కుమార్, హోంగార్డు కరుణాకర్‌తోపాటు ఏఆర్ కానిస్టేబుళ్లు విజయశంకర్, సోమశేఖర్, మహ్మద్ జిలాన్, క్రిష్ణమూర్తి, హోంగార్డు రాజు, రాప్తాడు ఏఎస్‌ఐ చంద్రశేఖర్, ఇటుకలపల్లి కానిస్టేబుల్ సురంజన్‌కుమార్, హోంగార్డు శ్రీనివాసులు ఎస్పీ చేతుల మీదుగా నగదురివార్డులు,ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఎస్పీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాకృతిక బోధనతో విద్యార్థుల మేధాశక్తి పెంపు

క్షేత్రస్థాయి పర్యటనలో ఎరా విద్యార్థులు


మొక్కలను పరిశీలిస్తున్న విద్యార్థులు

హంపాపురం (రాప్తాడు): ప్రాకృతికబోధనతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొం దుతుందని ఎరా ఎంటర్నేషనల్ స్కూల్ డీన్ నరసింహారావు పేర్కొన్నారు. రాప్తాడు మండలం హంపాపురం సమీపాన గల ఆదరణ వ్యవసాయ క్షేత్రాన్ని శనివారం ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పరిశీలించారు. అక్కడ పలురకాల పశుజాతులు, పక్షులు, ఉద్యాన మొ క్కల గురించి ఉపాధ్యాయులు నిపుణులనడిగి తెలుసుకున్నారు. పాడిపశువులు, ఒంగో లు గిత్తలు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సం దర్భంగా డీన్ నరసింహారావు మాట్లాడుతూ.. సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు సాగుచేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారన్నారు. విద్యార్థులు తరగతిగదిలో ఉండి పుస్తకాలు చదవడం వల్ల కొన్ని విషయాలు పూర్తిగా తెలుసుకోలేర న్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించడం వల్ల త క్కువ సమయంలో సులువుగా అనేక విషయాలు తెలుసుకోవచ్చునన్నారు. క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థులకు పరిశీలన పరిజ్ఞానం కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల రీజనల్ ఇన్‌చార్జి విశ్వనాథ్ రెడ్డి, ఆపరేషన్ హెడ్ కుశల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమాగ్రాఫ్

ఉరవకొండ

మల్లేశ్వరి	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: నేనే రాజు నేనే మంత్రి

ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడి ఎంపికపై హర్షం

వజ్రకరూరు: ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎంపిక కావడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నాయకులు రఘురాములు, జయరామిరెడ్డి, మండల కన్వీనర్ అమరేష్ కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేయతగిన సమర్థుడన్నారు.

ఘనంగా సంజీవరాయ స్వామికి జలధి పూజ


ప్రత్యేక అలంకరణలో బూదిగుమ్మ సంజీవరాయస్వామి

బెళుగుప్ప : మండలంలోని బూదిగుమ్మ సంజీవరాయస్వామికి జలధి పూజ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బూది గుమ్మ సమీపంలోని పెన్నానది వద్దకు వెళ్లి గంగపూజ చేసి పల్లకిలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ప్రతిఏటా శ్రావణ మాసంలో జలధి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గంగ కలశాలతో ఉత్సవ విగ్రహాలను ఊరేగించి అనంతరం ఆలయంలోని సంజీవరాయస్వామికి గంగాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణతో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఎర్రేగౌడ్, నారాయణస్వామి, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

లీకేజీతో తాగునీరు వృథా


కొట్టాలపల్లిలో వంక వద్ద పైప్‌లైన్ పగిలి వృథాగా పారుతున్న నీళ్లు

విడపనకల్లు: మండలంలోని పెద్దకొట్టాలపల్లి, విడపనకల్లు గ్రామాల మధ్య పైపుల లీకేజీతో తాగునీరు వృథాగా పారుతోంది. విడపనకల్లు నుంచి పెద్దకొట్టాలపల్లి వరకు 7 కిలోమీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ విడపనకల్లు ఎస్ఎస్ ట్యాంకు నుంచి మాళాపురం, పెద్ద కొట్టాలపల్లి గ్రామాలకు తాగునీటిని పంపింగ్ చేస్తుంటారు. ఈ పైపులైను విడపనకల్లు, మాళాపురం గ్రామాల మధ్య పలుచోట్ల పగిలిపోయి వృథాగా నీరు పారుతోంది. మరికొన్ని చోట్ల నీరు నిలిచి పాచి పట్టింది. ఆ కలుషితమైన నీరు మరలా పైపుల్లోకి చేరి సరఫరా అవుతుండటంతో రోగాలు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొట్టాలపల్లి వద్ద వంకలో దాదాపు 5 మీటర్ల మేర పైప్ పగిలిపోయింది. దీంతో ఒక గ్రామానికి ఒక రోజు సరిపడేంత నీరు వృథాగా పారుతోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అదనంగా కొట్టాలపల్లికి రూ. 35 లక్షలతో కొత్త పైప్‌లైన్ మంజూరు చేసి నూతనంగా నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్‌కు కలిపారు. కానీ ఈ పైప్ లైన్ ప్రారంభానికి మరికొంత కాలం పడు తుందని అధికారులు తెలియజేశారు. పైప్ లీకలను అరికట్టి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మరమ్మతులు చేస్తాం : ఐలయ్య, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

లీకేజీలకు మరమ్మతులు చేస్తాం. పైప్ లైన్లు పగిలి లీకేజీ అవుతున్నది వాస్తవమే. వర్షాలు పడుతుండటంతో మరమ్మతులు చేయించ లేక పోతున్నాము. వర్షాలు ఆగిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

బసాపురం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



కూడేరు: మండల కేంద్రంలోని బసాపురం ఆంజనేయస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం మూడో శనివారం కావడంతో ఆలయంలో స్వామివారికి వివిధ రకాల పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు. స్వామి వారికి పలురకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.

మండలంలో 36మి.మీ. వర్షం


వర్షపు నీటితో నిండిన ఫారంపాండ్

బెళుగుప్ప : మండలంలో శుక్రవారం రాత్రి 36మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ ఏడాదిలో ఇదే పెద్ద వర్షమని, ఖరీఫ్ పంటలకు ఎంతో మేలు చేకూరుతుందని రైతులు పేర్కొన్నారు. వర్షం నీటితో చెక్‌డ్యాంలు, ఫారంపాండ్లు నిండాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గుంతలు, చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి : ఎస్ఐ


వైన్‌షాపు నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్ఐ

వజ్రకరూరు: దుకాణదారులు, వైన్‌షాపు యజమానులు, పెట్రోల్ బంకుల ఓనర్లు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ జనార్ధననాయుడు సూచించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం దుకాణాల యజమానులకు సీసీ కెమెరాల ఉపయోగంపై అవగాహన కల్పించారు. వినాయకచవితికి గణపతి విగ్రహాలను కొలువు దీర్చే వారు ముందస్తుగా పోలీసుస్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. ఏఎస్ఐ బాషా, కుళ్లాయి స్వామి, వైన్‌షాపు యజమానులు వలి, రాధాకృష్ణ, పెట్రోల్ బంకు నిర్వాహకుడు రాజశేఖర్, దుకాణదారులు పాల్గొన్నారు.

పీఎస్ హెచ్ఎంలకు పదోన్నతి కల్పించాలి : ఏపీటీఎఫ్

ఉరవకొండ:ప్రాథమిక పాఠశాల(పీఎస్)ల్లోని హెచ్ఎంలకు పదోన్నతులను కల్పించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక విశ్రాంతో ద్యోగుల సంఘ కార్యాలయంలో శనివారం ఏపీటీఎఫ్ జోనల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి హను మప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు ధనుంజయ, వీరన్న, ఓకే ప్రభు, కిషోర్, దాదాఖలందర్, సలీం, నాగేంద్ర, శ్రీనివాసులు, అబ్దుల్ ఖాదర్, దత్తాత్రేయ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఉరవకొండ: మండల కేంద్రంలో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద రిటైర్డు బ్యాంకు ఉద్యోగి ఓబులేశు ఎర్రజెండాను ఎగురవేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, మణికంఠ, మహేశ్, సాయి పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ మాస మూడవ శనివారం పూజలు


నాగులకు పూజలు చేస్తున్న మహిళలు

బెళుగుప్ప : మండలంలో శ్రావణమాసం మూడవ శనివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాగుల ప్రతిమలకు, పాము పుట్టలకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. బెళుగుప్పలోని నాగుల చెరువు కట్ట వద్ద ఉన్న పాము పుట్టకు, నాగ ప్రతిమల వద్దకు మహిళలు పెద్దఎత్తున తరలివెళ్లి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఒకరికొకరు కంకణధారణ చేసుకుని నువ్వులు, బియ్యం పిండి, బెల్లంతో తయారు చేసిన తీపి పదార్థాలను భక్తులకు, కుటుంబసభ్యులకు పంచిపెట్టారు.

పెన్నహోబిలానికి పోటెత్తిన భక్తులు

ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మూల విరాట్టుకు అభిషేకాలు, పూజలను చేశారు. శ్రావణమాసం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

శీర్పిలో పోలీసుల పల్లెనిద్ర

బెళుగుప్ప : మండలంలోని శీర్పిలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగస్వామి గ్రామస్థులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉన్నప్పుడే గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు. ఏఎస్ఐ విజయనాయక్, హెచ్‌సీ సూర్యనారాయణ, పోలీసులు పల్లెనిద్రలో పాల్గొన్నారు.

రోడ్లపై వినాయక చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు

విడపనకల్లు: మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పండగ సందర్భంగా రోడ్లపై యువకులు, చిన్నారులు డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. శనివారం పోలీసు సిబ్బంది డోనేకల్లు, కడదరబెంచి, గడేకల్లు, పెంచలపాడు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ఆయా గ్రామాలలోని యువకులు వినాయక చందాల కోసం ప్రధాన రహదారిపైకి వచ్చి తాళ్లు ఏర్పాటు చేసుకుని రోడ్డుకు అడ్డుగా నిలుస్తున్నారన్నారు. వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

పాడుబడిన బావిని పూడ్చాలి


సుంకులమ్మ కాలనీలో పాడుపడ్డ బావి

కూడేరు: మండల కేంద్రంలోని సుంకులమ్మ కాలనీ మధ్యలో ఉన్న పాడుబడ్డ బావి ప్రమాదకరంగా మారింది. కాలనీ మధ్యలో లోతైన పాడుపడ్డ బావి ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చిన్నారులు ఆడుకుంటూ వెళితే ప్రమాదానికి గురయ్యే తారని తక్షణం బావిని పూడ్చాలని స్థానికులు కోరారు.

గ్రామాల్లో వర్షం కోసం పూజలు


సంప్రదాయ పద్ధతిలో పూజలు చేస్తున్న బంజారాలు

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి పెద్ద తండా గ్రామంలో సంత్‌సేవాలాల్ దేవాలయం వద్ద బంజారా నాయకులు శనివారం వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్టుకు క్షీరాభిషేకం, గంగాభిషేకాలు, అర్చనలు చేశారు. వరుణ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామంలోని బంజారా నాయకులు దాసు నాయక్, కేశవనాయక్, సుబ్రమణ్యంనాయక్, మహేశ్ నాయక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని జనార్దనపల్లిలో వర్షం కోసం శనివారం సప్త భజనలు నిర్వహించారు. ఇందులో భాగంగా భజన బృందం మండలంలోని విడపనకల్లు, ఆర్ కొట్టాల, గడేకల్లు, పెంచలపాడు, పొలికి, చాబాల గ్రామాల్లోని దేవాలయాలలో పూజలు చేసి పాదయాత్రగా భజనలు నిర్వహించింది. ఐదు గ్రామాల్లో తిరుగుతూ భజనలు చేయడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయన్న నమ్మకంతో ఆయా గ్రామాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. జనార్దనపల్లిలోని సీతా రామాంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి పూజలు చేశారు.

కన్నుల పండువగా ఏడుశనివారాల వ్రతం



వ్రతం ఆచరిస్తున్న భక్తులు

అనంతపురం టౌన్: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఆర్ ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, రామ్‌నగర్‌లోని వెంకటేశ్వరాలయం, హౌసింగ్‌బోర్డులోని వెంకటేశ్వర దేవాలయాల్లో ఏడు శనివారాల వ్రతాలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ శనివారం ఆయా ఆలయాల్లో వేకువజామునే వెంకటేశ్వరస్వామికి నిర్మాల్య విసర్జన గావిం చి, పంచామృతాభిషేకాలు, అర్చనలు, తోమాలసేవలు, విశేష పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో స్వామివారి ఉత్సవ మూ ర్తికి వివిధ పుష్పాలంకరణలు చేసి వేదమంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా వ్రతం నిర్వహించారు. మహిళాభక్తులు విశేషంగా హాజరై భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించడంతోపాటు సామూహికంగా వ్రతం ఆచరించారు. మధ్యాహ్నం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన వినియోగం చేశారు. అలాగే సాయంత్రం ఆయా ఆలయాల ఆవరణల్లో భక్తులు సామూహిక విష్ణుసహస్రనామ పారాయణాలు పఠించారు.

డీఎస్సీ పీహెచ్ మిగులు పోస్టుల భర్తీ

-డీఈఓ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్
-18 మందికి ప్లేసుల కేటాయింపు

అనంతపురం అర్బన్: ఎట్టకేలకు పీహెచ్ అభ్యర్థుల ఆశలు ఫలించాయి. బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం ఏడాది కాలంగా వారు ఎదురుచూస్తూ వచ్చారు. చివరికి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించి మిగులు పోస్టులు భర్తీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు.. రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుని.. జిల్లా విద్యాశాఖకు తగు సూచనలివ్వడంతో మిగులు డీఎస్సీ పోస్టులను పీహెచ్ అభ్యర్థులకు కేటాయించారు. సుమారు ఆరు నెలల క్రితమే ఉత్తర్వులు వచ్చినా.. వివిధ కారణాల వల్ల నియామకాలు చేపట్టలేకపోయారు. చివరికి జిల్లా కలెక్టర ఆమోదం తీసుకుని శనివారం కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టులు కేటాయించారు. జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో డీఈఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. 2008, 2012, 2014 డీఎస్సీల్లో మిగిలిపోయిన పీహెచ్ కేటగిరీ పోస్టులను 2014లో అర్హులయిన అభ్యర్థులకు కేటాయిం చారు. మొత్తం 28 పోస్టులుండగా.. 18మంది మాత్రమే అర్హత కలిగిన అభ్యర్థులుండ డంతో వారందరికీ అవ కాశం లభించింది. ఇందులో ఎస్‌జీటీలో 11 మందికి, ఎల్‌పీ తెలుగులో నలుగురికి, ఎల్‌పీ హిందీలో ఇద్దరికి, ఎల్‌పీ ఉర్దూలో ఒకరికి కౌన్సెలింగ్ నిర్వహించి ప్లేసులు కేటాయించారు. కాగా, ఖాళీల విషయంలో విద్యాశాఖ కుస్తీపడాల్సి వచ్చింది. ఇటీవల పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి. అదే సందర్భంలోనే ఎల్‌పీ పండిట్లకు పదోన్నతులు కల్పించారు. దీంతో ఖాళీల సమస్య ఏర్పడింది. ఇప్పటికే ఖాళీలు లేక ఎల్‌పీ తెలుగులో 22 మందిని, ఎల్‌పీ హిందీలో 17 మందిని ఇతర ఎగ్గైనెస్ట్ పోస్టుల్లో పనిచేయిస్తూ వస్తున్నారు. తాజాగా డీఎస్సీ పీహెచ్ అభ్యర్థుల్లో ఎల్‌పీ తెలుగులో నలుగురికి, ఎల్‌పీ హిందీలో ఇద్దరికి పోస్టులు కేటాయించారు. అయితే వీరికి జిల్లాలో ఎక్కడా ఖాళీల్లేవు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ వారికి ప్లేసులు సర్దుబాటు చేయడానికి అవస్థలు పడాల్సి వచ్చింది. చివరికి ఇటీవల బదిలీ అయి రిలీవర్ లేక అక్కడే కొనసాగుతున్న ఉపాధ్యాయుల స్థానాలకు ఈ కొత్త పీహెచ్ డీఎస్సీ అభ్యర్థులను కేటాయించారు. ఇలా చేయడం వల్ల అన్ని కేడర్లలోనూ సుమారు 17 మంది బదిలీ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగింది. కార్యక్రమంలో ఏఎస్ఓ జయచంద్రనాయుడు, సూ పరింటెండెంట్ రంగస్వామి, సీనియర్ అసిస్టెంట్లు పార్థసారథి, ముక్తియార్ పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఈఓ లక్ష్మీనారాయణ

పంద్రాగస్టు ప్రతిభా అవార్డులపై కసరత్తు..

అనంతపురం కలెక్టరేట్: పంద్రాగస్టు ప్రతిభా అవార్డులపై జిల్లా యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. అవార్డుల జాబితా తుది దశకు చేరింది.ఇదివరకే ప్రభుత్వ శాఖల్లో అవార్డులు అందుకునే ఉద్యోగులు,సిబ్బంది పేర్లను కలెక్టర్ వీర పాండ్యన్‌కు పంపినట్లు తెలిసింది. అయితే సుమారు 400కుపైగా జాబితాలో పేర్లు ఉండడంతో వాటిని తగ్గించాలని కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం. గతంలో ప్రతి ఏడాదీ పంద్రాగస్టు వేడుకల సందర్భంగా వందల సంఖ్యలోనే ప్రతిభా అవార్డుల కోసం ఉద్యోగుల పేర్లు ఎంపిక చేసేవారు. దీనిపై ప్రతి ఏటా ఆంధ్రజ్యోతిలో వరుసకథనాలు ప్రచురిస్తూ రావడంతో జిల్లా యంత్రాంగం స్పందించింది. మూడేళ్ల క్రితం 600కుపైగా ఉన్న జాబితా 200 నుంచి 250 వరకు తగ్గిస్తూ వచ్చారు. గత ఏడాదివరకు గతంలో అవార్డులు పొందిన వారి, తమ అనుయాయుల పేర్లే ప్రతిభా అవార్డుల జాబితాలో చోటు చేసుకుంటూ వచ్చాయి. మరోవైపు గతంలో అవార్డులు పొందిన పలువురు ప్రైవేటు వ్యక్తులకే ప్రతిసారీ అవార్డులు ఇస్తూ వచ్చారు. మరీ ముఖ్యంగా అవినీతి, ఆరోపణలు ఎదుర్కొనే అధికారులు, ఏసీబీ వలలో చిక్కిన ఉద్యోగుల పేర్లు సైతం జాబితాలో ఎక్కించిన దాఖలాలు కోకొల్లలు. ఎలాంటి పర్యవేక్షణా లే కుండానే కలెక్టరేట్ అధికారులు అలాంటి వారికి అవార్డులు అందేలా జాబితాలోకి ఎక్కించే వారు. ఇలాం టి పొరపాట్లకు తావివ్వకుండా ఈఏడాది కలెక్టర్ వీరపాండ్యన్ పంద్రాగస్టు ప్రతిభా అవార్డుల జాబితా తయారీపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు తెలుస్తోంది. గతంలో ఏ ప్రాతిపకదిన అవార్డులు ఇచ్చేవారు..? జిల్లాలో పరిస్థితి ఏమిటనే వివరాలపై సంబంధిత ఉన్నతాధికారులతో ఆరా తీసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేవలం ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారి పేర్లను మాత్రమే అవార్డుల జాబితాలో పంపాలని ఆదేశించినట్లు సమాచారం. ఆ మేరకు తాజాగా తొలిసారిగా పంపిన జాబితాను వెనక్కి పంపినట్లు తెలిసింది. మరోవైపు కలెక్టరేట్‌లోని హెచ్ సెక్షన్ అధికారులు ప్రభుత్వశాఖల నుంచి ప్రతిభాఅవార్డులకు ఉద్యోగులు, సిబ్బంది జాబితా సేకరించారు. ఈ క్రమంలో మరోసారి కలెక్టర్‌కు ఫైల్ పెట్టేందుకు సంబంధిత అధికారులు సమాయత్తమవుతున్నారు. ఆ మేరకు అన్నీ సవ్యంగా ఉంటే ఆదివారం సాయంత్రానికి జాబితాకు కలెక్టర్ ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు కలెక్టరేట్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు తాము పంపిన వారి పేర్లు తప్పనిసరిగా జాబితాలో వచ్చేలా చూడాలని పలు శాఖల ఉన్నతాధికారులు ఒత్తిడి పెంచుతున్నట్లు తెలిసింది. దీంతో ఏం చేయాలో తోచని సందిగ్ధంలో ఆ విభాగం అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో పరిస్థితులు వేరని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని సమాధానం చెప్పి పంపుతున్నట్లు సమాచారం. కాగా, ప్రతి ఏడాదీ ప్రతిభా అవార్డుల జాబితాను పంద్రాగస్టుకు ఒక రోజు ముందు వరకు పలుశాఖాధికారులు పంపేవారు. కలెక్టరేట్ హెచ్ సెక్షన్ విభాగం అధికారులు కూడా ఆఖరు సమయం వరకు జాబితాలో పేర్లు చేరుస్తూ ముందురోజు రాత్రి సమయంలో కలెక్టర్‌కు ఫైల్ పెట్టేవారు. దీంతో అటు జిల్లా యంత్రాంగం, ఇటు కలెక్టరేట్ అధికారులు, మీడియాకు అర్ధరాత్రి కష్టాలు తప్పేవికాదు. ఈ ఏడాది మూడు రోజుల ముందే జాబితా తయారు చేసి కలెక్టర్‌కు పంపారు. ఇదే క్రమంలో జంబో జాబితాకు స్వస్తి పలికి నిజంగా పనిచేసిన వారికే ప్రతిభా అవార్డులు ఇస్తే సమంజసంగా ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈమేరకు జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి. మరి ఏ మేరకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతుందో వేచిచూడాల్సిందే.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: నేనే రాజు నేనే మంత్రి
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: జయ జానకి నాయక
తరంగిణి	: నక్షత్రం
తేజస్వీని	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: లై
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా: రారండోయ్.. వేడుకచూద్దాం...	

ముగిసిన ఉపాధి జాయింట్ కమిషనర్ పర్యటన

రెండో రోజూ పలు ప్రాంతాల్లో పనుల పరిశీలన

అనంతపురం అర్బన్: గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ జిల్లా పర్యటన ముగిసింది. శుక్రవారం జిల్లాకు వచ్చిన ఆయన రెండు రోజులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులను పరిశీలిస్తూవచ్చారు. శనివారం రెండవ రోజు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పనులు పరిశీలించారు. పాలవాయి గ్రామంలో చేపట్టిన కందకాలు, మొక్కల పెంపకం ఫారంపాండ్లను పరిశీలించారు. అలాగే మండల కేంద్రమైన కంబదూరులో ఉపాధి పనుల రికార్డులు పరిశీలించారు. ఇటీవల వర్షాలు కురవడంతో పారంపాండ్లు నీటితో కళకళలాడుతూ కనిపించాయి. మొక్కలు పచ్చగా దర్శనమిచ్చాయి. దీంతో జాయింట్ కమిషనర్ ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట వాటర్‌షెడ్ ఏపీడీ విజయ్‌కుమార్, కళ్యాణదుర్గం క్లస్టర్ ఏపీడీ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామంలో కందకాలు పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.







ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.


పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?


బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

భక్తులతో పోటెత్తిన మురడి ఆలయం



డీ హీరేహాళ్: శ్రావణ శనివారం సందర్భంగా మురడి ఆంజనేయ స్వామి ఆల యం భక్తులతో పోటెత్తింది. వరుసగా సెలవులు రావడంతో వేలాది భక్తులు కు టుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లానుంచే కాకుండా కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు కిలోమీటరు వరకు క్యూలో నిల్చున్నారు. ఉదయం 4 గంటల నుంచి ఆలయంలో స్వామివారికి గంగాజలాభిషేకం, పన్నీరాభిషేకం, పంచామృతాభిషేకం తదితర అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వెండికవచం తొడిగి ఆకు పూజలు నిర్వహించారు. దీంతో స్వామివారు తేజోమయంగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

← ప్రత్యేకాలంకరణలో మురడి ఆంజనేయస్వామి

నేమకల్లు కిటకిట

బొమ్మనహాళ్: శ్రావణ మాసం మూడవ శనివారం సందర్భంగా నేమకల్లులో భ క్తులు కిటకిటలాడారు. స్వామివారి ఆలయంలో ఉదయం నుంచి ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ స్వామి, సంతోష్‌కుమార్‌స్వామి, మురళి ఆధ్వర్యంలో స్వా మి వారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేకాలంకరణ, ఆకుపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి వివిధ రకాల పుష్పమాలలు సమర్పించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ శనివారం సందర్భంగా బళ్లారి న్యాయవాది జల్లె హనుమంతప్ప, మీనాక్షమ్మ దంపతులు, కుటుంబీకులు భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతపురం, ధర్మవరం, గుంతకల్లు, తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం డి పోల నుంచి ప్రత్యేక హనుమాన్ దర్శన్ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ శ్రీరామ్ శ్రీనివాస్, ఎస్‌హెచ్‌వో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త కాశీనాథ్, మండలి సభ్యులు, కార్యనిర్వాహక సిబ్బంది భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయంలో దీపారాధన, ప్రత్యేక భజనలు నిర్వహించారు.



ప్రత్యేకాలంకరణలో నేమకల్లు స్వామి వారు

జనసంద్రమైన కసాపురం

- నెట్టికంటి ఆలయంలో శ్రావణమాస మూడో శనివార పూజలు
- పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో స్వామివారి మూలవిరాట్టు



ప్రధాన ఆలయ ముఖద్వారం నుంచి ధ్వజస్తంభం వరకూ నిలిచిన భక్తులు



స్వామి కలశాన్ని ఊరేగిస్తున్న భక్తులు

గుంతకల్లురూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం భక్తజనసంద్రమైంది. శ్రావణమాసం మూడవ శనివారాన్ని పురస్కరించుకుని స్వామివారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చా రు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువ జామునే మూలవిరాట్టుకు గంగాభిషేకం, పంచామృతాభిషేకాలు చేశారు. స్వామివారి మూలవిరాట్టుకు వజ్రకిరీటాన్ని ధరింపజేసి.. బంగారు కవచంతో అలంకరించారు.. అలాగే బెంగళూరు నుం చి తీసుకువచ్చిన పూల మాలలతో అలంకరణ చేశారు. స్వామివారికి భక్త లు ఆకు పూజలు కట్టించి మొక్కులు తీర్చుకున్నారు. అద్దాల మండపంలో ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరణ చేసి కొలువు దీర్చారు. దర్శ నం కోసం భక్తులు బారులు తీరారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకూ భక్తులకు ఉచిత ప్రసాదాలను పెరవళి పారా రామన్న, పారా ఆదిలక్షమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు పారా రామచంద్ర ప్రసాద్, విశ్వనాథ్ పంపిణీ చేశారు. కసాపురం రోడ్డులోని దత్తాత్రేయ ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వేలాదిభక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ముత్యాలరావు, ఏఈఓ మధు, సూపరింటెండెంటు వెంకటేశ్వర్లు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ వేమన్న, ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్య లు, అర్చకులు అనంతచార్యులు, రాఘవచార్యులు, ట్రస్టుబోర్డు చైర్‌పర్సన్ సు గుణమ్మ, సభ్యులు విజయలక్ష్మి, ప్రసాద్‌రెడ్డి, జగదీశ్‌ప్రసాద్, చెల్లూరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి కలశం ఊరేగింపు

మండల పరిధిలోని కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ కలశాన్ని మేళతాళాల మధ్య భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. శ్రావణమాసం మూడవ శనివారం పురస్కరించుకుని ప్రతి ఏడాదీ బుగ్గసంగాల సమీపంలోని పెద్దవనం గుట్ట వద్ద ఉన్న గుహలోని ఆంజనేయస్వామి పాదుకలకు పూజలు చేసిన అనంతరం కలశం ఊరేగించడం ఆనవాయితీ. అందులో భాగంగానే గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో స్వామి కలశాన్ని ప్రత్యేకంగా అలంకరణ చేసిన వాహనంలో ఉంచి ఊరేగింపుగా స్వామి పాదుకల వరకూ తీసుకెళ్లి అక్కడ పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం గోవింద నామస్మరణతో స్వామి పల్లకీలో కలశాన్ని కొలువు దీర్చి గ్రామంలోని దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి ఆలయానికి తీసుకెళ్లి స్వామివారిని అభిషేకించారు. కార్యక్రమంలో సర్పంచు తిక్కస్వామి, రామాంజనేయులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

12-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1616.15	1616.33
సామర్థ్యం (టీఎంసీలు)	48.433	48. 867
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	6,941	16,178
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	0	7, 368



40 మండలాల్లో వర్షం

అనంతపురం కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం, రాత్రి సమయాల్లో 40 మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా యాడికిలో 33.9 మి.మీ వర్షపాతం నమోదైంది. వజ్రకరూరు 23.9, ఉరవకొండ 26.4, బెళుగుప్ప 29.7, రాయదుర్గం 35.9, బ్రహ్మసముద్రం 27.2, శెట్టూరు 20.3, కళ్యాణదుర్గం 30.4 మిమీ వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 16.3 మిమీలోపు వర్షం పడింది. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మిమీలు కాగా ఇప్పటివరకు 41.9 మిమీ వర్షపాతం నమోదైంది. కాగా, పదును వర్షం పడిన ప్రాంతాల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

రేపు జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమానికి సెలవు

అనంతపురం కలెక్టరేట్: కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం సెలవు రోజు కావడంతో జిల్లా స్థాయి మీకోసం కార్యక్రమం ఉండదని డీఆర్‌ఓ మల్లీశ్వరి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మార్పు ను ప్రజలు గమనించి సహకరించాలన్నారు.

నేడు హోమియో వైద్యంపై అవగాహన సదస్సు

అనంతపురం అర్బన్: జగద్గురు పీఠం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని నాల్గవ రోడ్డులో గల నేతాజీ పాఠశాలలో హోమియో వైద్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు డీబీఎస్ ప్రకాష్‌రావు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వావిలాల రామకృష్ణశాస్త్రి, ప్రముఖ హోమియో వైద్యులు కుమారయ్య హాజరవుతున్నారన్నారు. సాయంత్రం 4 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, ప్రజలు హాజరైన సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం జిల్లా పరిషత్: స్థానిక వినాయకనగర్‌లోని బ్రైట్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు వివరించారు. అనంతరం ఉట్టికొట్టి కార్యక్రమంలో చిన్నికృష్ణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్రైట్ స్కూల్ కరస్పాండెంట్ హసీనా, ప్రిన్సిపాల్ గౌసియా, సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని సరస్వతీ నిలయాల్లో వేడుకలు అట్టహాసంగా కొనసాగించారు. శనివారం నగరంలోని వివిధ పాఠశాలలో వేడుకలు సందడి చేశాయి. చిన్నారుల చేత కృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించి ఉట్టి కొట్టించే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.

ఉదయ్ స్కూల్లో...నగరంలోని రామ్‌నగర్‌లో ఉదయ్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. తొలుత పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు కృష్ణ డు, గోపికల వేషధారణలతో ప్రదర్శించారు. ఆ చిన్నారుల చేత పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టించే ప్రక్రియ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉదయ్ విద్యాసంస్థల అధినేత నల్లాని రాజేశ్వరీ, సీఈఓ గుత్తా హరిసర్వోత్తమనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో... నగరంలోని కోర్టురోడ్డులో గల శ్రీచైతన్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భగవాన్ శ్రీకృష్ణుడుకు ప్రత్యేక పూజలు కొనసాగించారు. అనంతరం పిల్లల చేత కృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించి ప్రదర్శించారు. ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం నగరంలోని విజయ పబ్లిక్ పాఠశాలలో శనివారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులు కృష్ణుడు, సత్యభామ, గోపికల వేషధారణలో ఉట్టికొట్టు కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగాధర్ యాదవ్, 40వ డివిజన్ కార్పొరేటర్ సుజాతమ్మ, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు, ఉదయ్ స్కూల్లో ఉట్టి కొడుతున్న దృశ్యం

న్యాయవాది నాగేశ్వరికి ఉత్తమ అవార్డు

అనంతపురం టౌన్: టీటీడీ ధర్మప్రచార మండలి జిల్లా కార్యదర్శి నాగేశ్వరికి ఉత్తమ స్వాతంత్ర్య దినోత్సవ అవార్డు వరించింది. న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తూనే ప్రచారమండలి కార్యదర్శిగా టీటీడీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతోపాటు అనేక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడాన్ని ప్రశంసిస్తూ టీటీడీ ఈఓ నాగేశ్వరిని అవార్డుకు ఎంపిక చేశారు. శనివారం టీటీడీ జేఈఓ నుంచి నాగేశ్వరికి ఫోన్‌ద్వారా సమాచారమందించారు. కాగా ఈనెల 15న తిరుపతిలో టీటీడీ ఈఓ చేతులమీదుగా ఈమె అవార్డును అందుకోనున్నారు.

స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

ఎస్కేయూ: స్వాతంత్ర్య కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థిపరిషత్(ఏఐఎస్ఎఫ్)అని విద్యార్థి సంఘం నాయకులు కొనియాడారు. ఎస్కేయూలో ఏఐఎస్ఎఫ్ 82 ఆవిర్భావ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు చెన్నకేశవ్ మాట్లాడుతూ.... ఆవిర్భావం నుంచి నేటి వరకూ విద్యార్థి సమస్యల కోసం పోరాడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్కేయూ అధ్యక్షుడు వీరు యాదవ్, సుబ్బరాయుడు, శ్రీధర్, శివ, జయంత్, భరత్, చైతన్య పాల్గొన్నారు.

అనంతపురం సెంట్రల్: ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మధు, జాన్సన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, మనోహర్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ఇద్దరు స్టాఫ్ నర్సుల నియామకం

అనంతపురం వైద్యం: జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని డీఈఐసీలో ఖాళీగా ఉన్న రెండు స్టాఫ్ నర్సు పోస్టులను భర్తీ చేసినట్లు డీఎంహెచ్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డీఈఐసీలో రెండు స్టాఫ్‌నర్సుల పోస్టులకు సుజాత, శోభ అనే ఇద్దరిని ఎంపిక చేశామన్నారు. ఈ రెండు పోస్టులకు సుమారు 70 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా... వారిద్దరికి మెరిట్ ఆధారంగా ఎంపిక చేశామన్నారు.

ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే కఠిన చర్యలు

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. శనివారం నగరంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వ్యాపారులు, తోపుబండ్ల వ్యాపారులకు, ప్రజలకు ట్రాఫిక్ సమస్యపై ఏసీపీ ఇషాక్, టీపీఓ మునిచంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మినారాయణ అవగాహన కల్పించారు.

70 మందికి కంటి పరీక్షలు

అనంతపురం వైద్యం: అక్బర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం స్థానిక రోటరీక్లబ్‌లో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 70 మంది దాకా శిబిరానికి హాజరయ్యారు. వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి 40 మందికి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రస్తుత అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యపథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

డీఎంహెచ్‌ఓ వెంకటరమణ

అనంతపురం వైద్యం: ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న వైద్యపథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీఎంహెచ్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివా రం ఆయన తన చాంబర్‌లో పలువురు ప్రో గ్రా మ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమాచారం నిర్వహించా రు. ముందుగా తమ పరిధిలోని ప్రభుత్వాస్పత్రు ల్లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు... మాతాశిశుమరణాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి ప్రోగ్రామ్ ఆఫీసర్ తమ పరిధిలోని ప్రభుత్వాస్పత్రుల పనితీరును పర్యవేక్షిస్తూ రోగులకు అనుగుణంగా వైద్యమందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి, డీఐఓ పురుషోత్తం, పీఓడీటీటీ సుజాత, అదనపు డీఎంహెచ్‌ఓ యుగంధర్, లక్ష్మినరసమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

కాపుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

రాష్ట్ర కాపు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అమరేంద్రకుమార్

అనంతపురం వైద్యం: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కాపు, బలిజల సంక్షేమ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వారి గుండెల్లో పదిలంగా ఉన్నాయని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అమరేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్‌మురళీతో కలిసి కాపు కార్పొరేషన్ కళ్యానమండపం, వసతి గృహాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం అనంతపురం రూరల్ పంచాయతీలో కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13 జిల్లాల్లోనూ ప్రభుత్వం సుమారు రూ. 5 కోట్లతో కల్యాణమండపాలు, కాపు విద్యార్థులకు వసతి గృహాలను నిర్మించేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా సెప్టెంబర్ మొదటి వారంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప, అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రులచే నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న కాపు కార్పొరేషన్ ఎండీ అమరేంద్రకుమార్, డైరెక్టర్ మురళీ

ఎస్ఈగా నాగమోహన్ బాధ్యతల స్వీకరణ

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీరుగా నాగమోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఈగా ఉన్న సత్యనారాయణ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీంతో ధర్మవరం మున్సిపాలిటీలో ఈఈగా పనిచేస్తున్న నాగమోహన్‌ను అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎఫ్ఏసీ సూపరింటెండెంట్‌గా నియమిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన శనివారం ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు.

84 మందికి వైద్యపరీక్షలు

అనంతపురం ప్రెస్‌క్లబ్: హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ శ్రీకర ఆసుపత్రి ఆర్థో డాక్టర్ అభిషేక్ ఆధ్వర్యంలో శనివారం ఎన్జీఓ హోంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు వెంకటనరసయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో 84 మంది ఎన్జీఓలు పాల్గొని చికిత్స చేయించుకున్నారు. మోకాళ్లనొప్పులు రాకుండా ఉండేందుకు జాగ్రత్తలపై వీడియోక్లిప్పింగ్ ద్వారా అవగాహన కల్పించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పీజీ చదివిన రోజులు మరువరానివి

-ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య లక్ష్మయ్య

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో పీజీ చదివిన రో జులు మరువలేనివని ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య లక్ష్మయ్య పేర్కొన్నారు. ఎస్కేయూ ఫిజిక్స్ సెమినార్ హాల్‌లో 1992-94 సంవత్సరపు పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు రాఘవేంద్రరావు, రామకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వర్శిటీ అంతా కలియతిరిగి, తాము గతంలో ఉన్న గంగా హాస్టల్‌ను సందర్శించారు. విభాగ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించారు. విభాగంలో మినరల్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. .

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: సీఐ

ఆంధ్రజ్యోతి అనంతపురం: వినాయక చవితి పండుగ నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ సీఐ కృష్ణమోహన్ ఆ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వినాయక ప్రతిమల ఏర్పాటు కమిటీ నిర్వాహకులతో శనివారం స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే ముందుగా పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు సంతోషంగాపండుగను జరుపుకునే వి. దంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలి

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మధుప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కొనసాగాయి. దీక్షలకు ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్ దాస్, జీవీఎస్ నాయకులు మల్లికార్జున, మాలమహానాడు నాయకులు ఓబిలేసు, బండి రవికుమార్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజుబుల్ పోలీసింగ్ విధుల్లో పోలీసులు నిమగ్నం

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలో విజుబుల్ పోలీసింగ్‌కు అధికారులు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. నగరంలోని వివిధ సమస్యాత్మక ప్రాంతాల్లో ఘర్షణలు, అసాంఘీక కార్యకలాపాలు, ఈవ్‌టీజింగ్ తదితర వాటిని అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయా స్టేషన్‌ల సీఐల ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది ఆ విధుల్లో నిమగ్నమయ్యారు. శనివారం వన్‌టౌన్ ఎస్ఐ రంగడు సిబ్బందితో కలిసి హౌసింగ్‌బోర్డు కాలనీలో విజుబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించారు. అదే విధంగా టూటౌన్ ఎస్ఐ శ్రీనివాసులు ఆ స్టేషన్ పరిధిలోని జాకీర్ కొట్టాలలో కలియతిరిగారు. త్రీటౌన్, నాల్గవ పట్టణ పోలీసులు వారి వారి స్టేషన్ల పరిధిలోని కాలనీల్లో విజుబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించారు.

ఏడుగురు మట్కా బీటర్ల అరెస్టు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో మట్కా రాస్తున్న ఏడుగురు మట్కా బీటర్లను వన్‌టౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 28,880లు స్వాధీనం చేసుకున్నారు. సీఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ నాగమధు సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో ఆకస్మిక దాడులు చేశారు.

రేపు విజయవాడలో ప్రత్యేక సమావేశం

-కాపు నాయకులు తరలిరండి
-రాష్ట్ర అఖిలభారత కాపు సమాఖ్య అధ్యక్షుడు

అనంతపురం వైద్యం: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం కాపులను బీసీ జాబితాలో చేర్చేందుకు రంగం సిద్ధం చేసినట్లు రాష్ట్ర అఖిలభారత కాపు స మాఖ్య అధ్యక్షుడు కాయగూరల లక్ష్మీప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా కాపులకు ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు, సలహాలు తదితర విషయాలపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రులు చిన్న రాజప్ప, కిమిడి కళా వెంకట్రావ్ ఈ నెల 14వ తేదీన విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని కాపు, బలిజ, ఒంటరి, తె లగలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మహాప్రస్థానం సేవలపై అవగాహన కల్పించండి

-సూపరింటెండెంట్ జగన్నాథ్

అనంతపురం వైద్యం: ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మహాప్రస్థానం సేవలపై రోగులకు అవగాహన కల్పించాలని సూపరింటెండెంట్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం తన ఛాంబర్‌లో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్యపథకాలు సంబంధించి ప్రచార పత్రాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.... ప్రభుత్వం రోగులు చేస్తున్న మహాప్రస్థానం, ఎన్టీఆర్ బేబీకిట్లు, జేఎస్‌వై, జేఎస్‌కె, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ తదితర వైద్యపథకాల ప్రచార పత్రాలను ఆస్పత్రిలో పలు వార్డుల్లో ప్రదర్శించి రోగులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎండీ జమాల్‌బాషా పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

-మేయర్ మదమంచి స్వరూప

అనంతపురం అర్బన్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరమని నగర మేయర్ మదమంచి స్వరూప సూచించారు. శనివారం లలితకళాపరిషత్‌లో శ్రీ మేధావి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... విద్యార్థి భవిష్యత్తుకు ఇంటర్ విద్య చాలా కీలకమన్నారు. ప్రముఖ కవి ఏలూరి యంగన్న మాట్లాడుతూ.... సంపద ఎంత ఉన్నా చదువు లేకపోతే జీవితమే వ్యర్థమన్నారు. దాన్ని గుర్తెరిగి ప్రతి విద్యార్థి బాధ్యతగా చదువుకోవాలని సూచించారు. అనంతరం ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మేయర్ బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో శ్రీమేధావి కళాశాల డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపాల్ సిద్ధిక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్కు ప్రహరీ పనులు పూర్తి చేయండి

- అధికారులను ఆదేశించిన కమిషనర్

అనంతపురం కార్పొరేషన్ : ఒకటో డివిజన్‌లో పార్కు అభివృద్ధిలో భాగంగా ప్రహరీ పనులను ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అధికారులు, ఆ డివిజన్ కార్పొరేటర్ లాలెప్పతో కలసి నగరంలోని 1వ డివిజన్‌లో పర్యటించారు. అమృత్ స్కీంలో భాగంగా స్థానికంగా పార్కు అభివృద్ధికి అవసరమైన ఓపెన్ సైట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...14వ ఆర్థిక సంఘం కింద పార్కు కోసం ప్రహరీ మంజూరు చేశామన్నారు. పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఆయన డీఈ సురేంద్రనాథ్, సుధారాణిని ఆదేశించారు. అదేవిధంగా డివిజన్‌లో కాలువ లేక మురుగునీరు ఓపెన్ సైట్‌లోకి వస్తున్నాయని, కాలువను నిర్మించి, మరువవంకకు అనుసంధానం చేయాలని ఆయన సూచించారు.

డిటెన్షన్ విధానం సరికాదు..

-ఎస్‌టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు

అనంతపురం అర్బన్: విద్యారంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు సరికాదని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్‌టీఎఫ్ఐ 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘం పతాకంను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఒంటెత్తు పోకడలతో రాష్ట్రాల అధికారాలను కాలరాస్తున్నారన్నారు. ఏకపక్షంగా డిటెన్షన్ విధానం తీసుకురావడం అశాస్త్రీయమన్నారు. స్వాతంత్ర్యం సాధించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నప్పటికీ సంపూర్ణ అక్షరాస్యత సాధించలేకపోతున్నామన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. దేశ అక్షరాస్యత 74.04 శాతం ఉండగా... రాష్ట్ర అక్షరాస్యత 67.41 శాతం ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిటెన్షన్ విధానం అమలు చేస్తే డ్రాపౌట్స్ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. మత సంస్థల చేతికి మధ్యాహ్న భోజనం పథకం అమలు బాధ్యతను అప్పగించడం మంచిది కాదన్నారు. అలాంటి సంస్థలు నిర్వహించే మధ్యాహ్న భోజనం వివిధ రాష్ట్రాలలో విఫలమైందని చెప్పుకొచ్చారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ.... డిటెన్షన్ విధానం అమలు చేస్తే పేద పిల్లలు చదువుకు దూరమై కార్మికులుగా మారే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిటెన్షన్‌పై పునరాలోచించాలన్నారు. సమావేశంలో యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, రమణయ్య, నాయకులు సీకే నాగేంద్రబాబు, జయచంద్రారెడ్డి, కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, కొండప్ప, అనిల్, ఖాన్, సాయినాథ్‌బాబు, గోపాల్, శేషు, నాగేంద్ర, రామకృష్ణ, రమేష్‌రెడ్డి, వెంకట్రాముడు, సురేష్‌కుమార్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు

కార్మికుల జీవితాలతో చెలగాటం తగదు

-ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్యచరణ కమిటీ జిల్లా చైర్మన్

అనంతపురం సప్తగిరిసర్కిల్: నిరంతరం సంస్థ అభివృద్ధికి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్న కార్మికుల జీవితాలతో ప్రభుత్వం, మేనేజ్‌మెంట్ చెలగాటమాడుతోందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్యచరణ కమిటీ జిల్లా చైర్మన్ నాగార్జున, కన్వీనర్ రవినాయక్ మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని పవర్ ఆఫీస్‌లో అన్ని ట్రేడ్ యూనియన్‌లు, అసోసియేషన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై యూనియన్ల సభ్యులతో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, కన్వీనర్ మాట్లాడుతూ.... రెగ్యులర్ ఉద్యోగులు చేస్తున్న పనిని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్నారన్నారు. వారితో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినా మేనేజ్‌మెంట్ అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జనార్దన్, కో-కన్వీనర్ ఉపేంద్ర, కోడి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్

నగర పరిశుభ్రతకు కృషి

- మేయర్ స్వరూప

అనంతపురం కార్పొరేషన్: నగర పరిశుభ్రతకు కృషి చేయాలని మేయర్ స్వరూప అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జరుగుతున్న కాలువల పూడిక తీత పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... పారిశుధ్యం మెరుగుపర్చేందుకు శానిటేషన్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చాలాచోట్ల కాలువల్లో చెత్త, పూడిక పేరుకుపోయిందన్నారు. ఎప్పటికప్పుడు సరిగా పూడిక తీయ్యకపోవడంతోనే కాలువలు స్తంభిస్తున్నాయన్నారు. ఇకపై నిర్లక్ష్యం చేయకుండా పూడిక తీసి, కాలువల్లో మురుగు ముందుకు కదిలేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పీజీ సీటు కోసం నిరసన

ఎస్కేయూ: ఒక విద్యార్థికి వర్శిటీ యంత్రాంగం సీటు ఇవ్వమని నిరాకరించింది. దీంతో విద్యార్థితో పాటు విద్యార్థి సంఘం నాయకులు ఎస్కేయూ కౌన్సిలింగ్ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.... ఎస్కేయూలో ఎంఎస్ డబ్ల్యూ పూర్తయిన తెలుగునాడు విద్యార్థి సమాఖ్య వర్శిటీ అధ్యక్షుడు తారకేశ్వర్‌కు లైబ్రేరియన్ సైన్స్ విభాగంలో 220 ర్యాంకు వచ్చింది. శనివారం స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యాడు. నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నాయి. అయితే అడ్మిషన్ డైరెక్టర్ ఆచార్య ఏవీ రమణ నీకు సీటు ఇవ్వకూడదని వర్శిటీ ఉన్నత యంత్రాంగం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. దీంతో విద్యార్థితో పాటు విద్యార్థి సంఘం నాయకులు కూడా డైరెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. ఎందుకు సీటు ఇవ్వరని, ఏమి తప్పు చేశాడో తెలపాలని కోరడంతో ఉన్నతాధికారులు ఇచ్చిన లెటరు వారికి ఇచ్చాడు. సదరు లెటరులో విద్యార్థి వాట్సాప్‌లో, పేస్‌బుక్‌లో యూనివర్శిటీ యంత్రాంగానికి వ్యతిరేకంగా పోస్టింగులు పెడుతున్నారని, వర్శిటీ ఉన్నత యంత్రాంగంపై దురుసుగా ప్రవర్తించిన కారణంగా సీటు ఇవ్వమన్నారు. దీంతో విద్యార్థి తారకేశ్వర్ సాయంత్రం వరకూ కౌన్సిలింగ్ హాల్లో ఎదురుచూసి సీటు ఇవ్వకపోవడంతో వెనుదిరిగిపోయాడు.

హైకోర్టుకు వెళ్తా....: తారకేశ్వర్: విద్యార్థి తారకేశ్వర్ మాట్లాడుతూ.... హైకోర్టుకు వెళ్తానని చదువుకునే వారి హ క్కును కాలరాస్తున్నారన్నారు. వీసీ, రిజిస్ట్రార్, డైరెక్టర్‌పై కోర్టుకు వెళ్తానన్నారు. తప్పులు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే సీటు ఇవ్వకుండా తొక్కిపెడుతున్నారని తెలిపారు.

వాహనాల తనిఖీ ముమ్మరం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగర పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే శనివారం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, నాల్గవ పట్టణ పోలీసులు తమ తమ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీ చేపట్టారు. వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు తాడిపత్రి బస్టాండ్, శ్రీకంఠం సర్కిల్ తదితర కూడళ్లలో వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేశారు.

సప్తగిరి సర్కిల్ గణేష్ మండపం జిల్లాకే తలమానికం: మేయర్

అనంతపురం కార్పొరేషన్ : జిల్లా కేంద్రంలోని సప్తగిరి సర్కిల్‌లో ఏర్పాటుచేసే వినాయక మండలం జిల్లాకు తలమానికమని మేయర్ స్వరూప పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం వినాయకచవితి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కేఎస్ఆర్ కళాశాల వద్ద గణేష్ మండపం నిర్మాణ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ స్వరూప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు పరుచూరి రమేష్, లలిత్‌కుమార్, నాగన్న, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను రోడ్లపై వేయకండి : ఎంపీడీఓ

ముదిగుబ్బ: ప్లాస్టిక్ గ్లాసులు, కప్పులను రోడ్డుపై వేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్డీ బోయేజ్‌బాబు పేర్కొన్నారు. టీహోటళ్లు, కూల్ డ్రింక్ షాపుల్లో ప్లాస్టిక్ గ్లాసులను ఉపయోగించి, వాటిని ఒకచోట వేయకుండా రోడ్లపై పడవేస్తూ ఇబ్బంది కలిగిస్తున్నారని, వీటివల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ఇష్టానుసారం చెత్తను రోడ్డుపై వేస్తే ఉపేక్షించమన్నారు. అపరిశుభ్రతకు పాల్పడుతున్న వారిపై తమకు నివేదిక వస్తుందని, వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కావున స్వచ్ఛ ముదిగుబ్బకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.



యూనిఫాం వచ్చేనా?



పాఠశాలలు తెరచినా అందని యూనిఫాం

విద్యాశాఖనిర్లక్ష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు

ధర్మవరంఅర్బన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత యూనిఫాం కల ఈ ఏడాది నెరవేరేలా లేదు. పాఠశాలలు తెరిచే నాటికే విద్యార్థులకు సమదుస్తులు, పాఠ్యపుస్తకాలు అందిస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానం ఆచరణకు నోచుకోవడంలేదు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్కార్ బడుల్లో ఫలితాలు సాధించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడం మినహా అందుకు తగిన కార్యాచరణను మాత్రం రూపొందించడం లేదు. ప్రభుత్వపాఠశాలు తెరిచిరెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఇప్పటికి పూర్తిస్థాయిలో అందించలేకపోవడంలో విద్యాశాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మండల వ్యాప్తంగా 94పాఠశాలలకు గాను సుమారు 10,500వేల మంది విద్యార్థులు ఉండగా వీరిలో 8వ తరగతి వరకు మాత్రమే యూనిఫాంను విద్యార్థులకు అందించాలని ఆదేశాలు ఉండటంతో సమదుస్తులు అవసరమని ఉన్నతాధికారులకు విద్యాశాఖ అధికారులు నివేదిక పంపారు. గత ఏడాదిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది జూన్‌లో యూనిఫాం పంపిణీ చేశారు. ఈ ఏడాదైన సకాలంలో విద్యార్థులకు సమదుస్తులు అందించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

త్వరలో పంపిణీ చేస్తాం

ఈ ఏడాది ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు సమదుస్తులు ఎంత అవసరమో జూలైనెలాఖరికి విద్యార్థుల నమోదు సం ఖ్యను బట్టి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. ఇండెంట్ ప్రకారం విద్యార్థులకు త్వరలో సమదుస్తులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- నూర్అహమ్మద్, ఎంఈఓ



లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదివారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, లక్ష్మీనారాయణ: శమంతకమణి, లక్ష్మీచక్రవర్తి: మమ్మీ సిందూబాద్, వరలక్ష్మి: లై, విజయలక్ష్మి: డీజే, రంగా సెంట్రల్: నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు



విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

జిల్లాస్థాయి పోటీలకు ఎస్వీ కళాశాల విద్యార్థి ఎంపిక

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని తారక రామాపురం వద్ద గల కేహెచ్ డిగ్రీ కళాశాలలో రెండురోజుల క్రితం నిర్వహించిన డివిజన్ స్థాయి యువజనోత్సవాల్లో ఎస్వీ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి చరణ్‌తేజ హార్మోనియంలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ చాంద్‌బాషా పేర్కొన్నారు. హార్మోనియంలో చరణ్‌తేజ ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపిక కావడంతో శనివారం కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ నరేంద్ర, డైరెక్టర్లు మల్లేశ్, పోలాప్రభాకర్, బండ్లపల్లి రంగనాథ్, జయశంకర్, రమణ, ఎన్ఎం ముఖ్రం, డాక్టర్ సుబ్బారావులు అభినందించారు.

రజకుల మహాసభలను విజయవంతం చేయండి

ధర్మవరం: రజక వృత్తిదారుల సమాఖ్య 5వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రజకసంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రజకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. రజకుల సమస్యలపై జిల్లా మహాసభలు ఈనెల 18న నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. రజకులు ఇప్పటికీ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డామని, ఇప్పటికైనా మనలో ఐక్యతను తెచ్చుకుని సమస్యలు పరిష్కరించుకోవడానికి కదిలిరావాలని వారు పిలుపునిచ్చారు.

ఫ్యాక్షన్‌ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు : సీఐ

ధర్మవరంరూరల్: గ్రామాల్లో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శివరాముడు పేర్కొన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ గ్రామాల్లో శనివారం పోలీసులు పర్యటించారు. ఫ్యాక్షనిస్టులను పిలిపించి వారికి తనదైన శైలిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివరాముడు మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండటానికి, గొడవలు లేకుండా చర్యలు తీసుకుని ఫ్యాక్షన్ రహిత గ్రామాలు తీసుకురావాలన్నదే తమ తపన అన్నారు. ఇందుకోసం కార్డర్ అండ్ సర్చ్(సమస్యాత్మక ప్రాంతాల్లో సోదాలు) అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని కామిరెడ్డిపల్లి గ్రామంలో పోలీసులు పర్యటించారు. రౌడీషీటర్లుగా గుర్తింపు గల వారి, ఫ్యాక్షనిస్టుల ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అపరిచితులు గ్రామాల్లో ఉన్నారా అనే కోణంలో వారు తనిఖీలు చేశారు. గ్రామాల్లో శాంతి వాతావరణం నెలకొల్పడానికి ఈ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యతేంద్ర, ఏఎస్ఐలు నాగప్ప, సిద్దారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ధర్మవరంఅర్బన్: అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలుర జూనియర్ కళాశాల ఎదుట శనివారం ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు సుంకర మహేశ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936, ఆగష్టు 12న స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుద్దేవ్, మహ్మద్‌ల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుంచి విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తోందన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పటికే విద్యా సంస్థల్లో నెలకొన్న ఎన్నో సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటాలు చేస్తూ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్, డివిజన్ ఇన్‌చార్జ్ టప్పుసుల్తాన్, పట్టణాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, నాయకులు రమేశ్, నవీన్‌కుమార్, శరత్, జగదీశ్, శివయ్య, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు : ఎస్ఐ

ముదిగుబ్బ: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ మగ్బూల్‌బాషా హెచ్చరించారు. ఎన్టీఆర్, అంబేద్కర్ సర్కిళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపితే వాటిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్రవాహనదారులు షాపుల ముందు అడ్డంగా ఉంచితే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. కావున దుకాణదారులు ముందుగానే హెచ్చరించాలన్నారు. నిర్దేశిత ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తే ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చన్నారు.

వృత్తివిద్య నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



దరఖాస్తులను చూపుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ధర్మవరంఅర్బన్:స్థానిక కేహెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ(జవహర్ కనాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో వృత్తివిద్య నైపుణ్యతపై శిక్షణా తరగతులు ప్రారంభించడం జరుగుతుందని, అందుకు డిగ్రీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ సురేశ్, జేకేసీ ఇన్‌చార్జ్ డాక్టర్ జీవన్‌కుమార్‌లో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం సంపాదించాలన్నా, ఆ తరువాత బాగా రాణించాలన్నా కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్, ఇతర నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. కావున ఈ శిక్షణలో చేరిన విద్యార్థులకు శిక్షణతో పాటు కమిషనరేట్ ఆఫ్ కాలేజి ఏట్ ఎడ్యుకేషన్ రాష్ట్రంలో సీనియర్ అధ్యాపకులు రచించిన పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన వారు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు నిర్వహించే ఉద్యోగమేళాలో పాల్గొనవచ్చన్నారు. అంతేకాకుండా ఆర్ఆర్‌బి, బీఎస్ఆర్‌బి, ఎస్ఎస్‌సీ తదితర పోటీ పరీక్షల్లో సులభంగా విజయం సాధించవచ్చన్నారు. ఆసక్తి గల వారు జేకేసీ ఇన్‌చార్జ్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. శిక్షణ పొందడానికి ఓసీ, బీసీ విద్యార్థులు రూ.550, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 చెల్లించాలని తెలిపారు.

గృహనిర్మాణాలపై అధికారుల సర్వే

ముదిగుబ్బ: స్మార్ట్ పల్స్‌సర్వే ఆధారంగా హౌసింగ్‌కు అర్హులను గుర్తించడానికి శనివారం ముదిగుబ్బలో అధికారులు సర్వే చేపట్టారు. గృహనిర్మాణాల కోసం అర్హులను గుర్తిస్తున్నట్లు ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్డీ బోయేజ్‌బాబు తెలిపారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. సర్వేలో కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ధర్మవరం
ఆదివారం 13, ఆగస్టు 2017
5
● ధర్మవరం ● బత్తలపల్లి ● ముదిగుబ్బ ● తాడిమర్రి

నాటుసారా తయారు చేస్తే చర్యలు

ధర్మవరంరూరల్: గ్రామాల్లోని రహస్య ప్రాంతాలను ఎంచుకుని నాటుసారా తయారు చేయడం, బెల్టుషాపులు నిర్వహించడం వంటివి చేస్తే మాత్రం చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ నరసానాయుడు, ఎస్టీఎఫ్ ఇన్స్‌పెక్టర్ సుభానుల్లా పేర్కొన్నారు. శనివారం సిబ్బందితో కలిసి నాటుసారా ప్రభావిత గ్రామాలైన ఓబుళనాయునిపల్లి, నేలకోట తండాలు, కామిరెడ్డిపల్లి గ్రామంలో తనిఖీలు చేశారు. నాటుసారా తయారీదారులు, బెల్టుషాపు నిర్వాహకులను హెచ్చరించారు. ఈసందర్భంగా నాటుసారా, బెల్టుషాపులపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా నాటుసారా తయారు చేస్తున్నా, బెల్టుషాపులు నిర్వహిస్తున్నా 9440902562 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

పోట్లమర్రిలో వర్షం కోసం పూజలు

బత్తలపల్లి: మండల పరిధిలోని పోట్లమర్రి గ్రామంలో శనివారం వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులు శనివారం ఉదయం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, దేవాలయం నుంచి చెరువులోని హనుమంతరాయుడి దేవాలయం వరకు భజనలు చేసుకుంటూ వెళ్లారు. అక్కడ హనుమంతరాయస్వామికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం ఉంచి భజనలు చేశారు. అనంతరం అక్కడి నుంచి తెచ్చిన నైవేద్యాన్ని గ్రామస్థులకు పంచారు. ఇలా చేయడం వల్ల వరుణదేవుడు కరుణిస్తాడని గ్రామస్థుల నమ్మకం. ఈ కార్యక్రమాల్లో గ్రామపెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు - ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీవారు

ధర్మవరంఅర్బన్: శ్రీనివాసుడికి అత్యంత ప్రీతిపాత్రమైన శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక శ్రీనివాసనగర్‌లోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏడు శనివారాల వ్రతాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ శనివార వ్రతాన్ని వెంకటేశ్వరదేవాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, అర్చనలు, తులసీ మాలలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వేదమంత్రోచ్ఛారణలమధ్య శాస్త్రోక్తంగా వ్రతం నిర్వహించారు. మహిళలు విశేషంగా హాజరై భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించడంతో పాటు సామూహికంగా వ్రతం ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందంచెన్నంశెట్టి జగదీశ్, జింకా రాజేంద్రప్రసాద్, వెంకటరాముడు, బీరే నాగేశ్వరరావు, వేల్పుల తులసీదాసు, దేవతాక్రిష్ణమూర్తి, బద్దన రమణ, అన్నంరామాంజి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సోమవారం తిరుమంజనసేవ, రక్షాబంధన కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.

తాడిమర్రి: శ్రావణమాస మూడవ శనివారం కావడంతో భక్తులు వారి ఇష్టదైవాల ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. మండలంలోని పుట్లపల్లి ఆంజనేయస్వామికి భక్తులు ఆకుపూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా ఏకపాదంపల్లిలోని లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలను గ్రామస్థులు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో నాగపంచమి

ధర్మవరంరూరల్: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నాగప్రతిమలు, పుట్టల వద్ద మహిళలు పూజలు చేశారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని వసంతపురం గ్రామంలో ఉదయం నుంచి నాగపంచమి వేడుకలను భక్తులు కన్నుల పండువగా జరుపుకున్నారు. శుచిశుభ్రతతో ఇంటిల్లిపాది నాగులకు పూజలు చేసి పాలు పోశారు.

బైకు బోల్తా : ముగ్గురికి గాయాలు

ధర్మవరంఅర్బన్: పట్టణ సమీపంలోని ప్యాదిండి ఆంజనేయస్వామి గుడి వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రవి, ప్రశాంత్, తేజలు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల మేరకు ఈ ముగ్గురూ ద్విచక్రవాహనంలో ధర్మవరం నుంచి ప్యాదిండికి వెళ్తున్నారు. మార్గ మధ్యలో ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో ముగ్గురూ గాయపడ్డారు. వీరిని స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అదేవిధంగా పట్టణంలోని శ్మశానవాటిక వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తుమ్మల గ్రామానికి చెందిన నాగేంద్రరెడ్డి తన ఆటోలో కూరగాయలను వేసుకుని బత్తలపల్లివైపు వెళ్తున్నాడు. శ్మశానవాటిక వద్దకు రాగానే ద్విచక్రవాహనం అడ్డు వచ్చింది. దానిని తప్పించే ప్రయత్నంలో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగేంద్రరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు అనంతపురం తరలించారు.

కేతిరెడ్డి కాలనీలో నాకాబందీ



అనుమానితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్న పోలీసులు

ధర్మవరంఅర్బన్: పట్టణ సమీపంలోని కేతిరెడ్డి కాలనీలో ఎస్ఐ జయానాయక్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ వెంకటరమణ, సిబ్బంది శనివారం నాకాబంది నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలో పలు అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు. ఎవరైనా ఎలాంటి ఘర్షణలకు పాల్పడరాదని, ప్రశాంతంగా జీవించాలన్నారు. చట్టాన్ని అధిగమించి ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మట్కా, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లకూడదన్నారు. అదేవిధంగా కాలనీలో మద్యం విక్రయించరాదని, అలా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యతోనే మంచి భవిష్యత్తు : ప్రిన్సిపాల్

ధర్మవరంఅర్బన్: విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీనివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఖాసీంపీరా, వైస్‌ప్రిన్సిపాల్ మునిరెడ్డిలు విద్యార్థులకు సూచించారు. స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్‌డేను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. విద్యతో మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడతారన్నారు. గత ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా మంచి ఉత్తీర్ణత సాధించి కళాశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన డ్యాన్స్‌లు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్

వివాహిత ఆత్మహత్యాయత్నం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని శ్రీదేవి థియేటర్ ప్రాంతంలో ఓ వివాహిత శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల మేరకు దామోదర్ భార్య హేమలత మెడలో కొద్దిరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు బంగారు గొలుసును దొంగలించారు. అప్పటి నుంచి భర్త, అత్తలు పుట్టింటి నుంచి బంగారు తీసుకురావాలని బెదిరిస్తున్నట్టు తెలుస్తోంది. వారి వేధింపులు తాళలేక హేమలత నిద్రమాత్రలు మింగింది. కుటుంబసభ్యులు గమనించి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఈమె పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతవూరిలో వెలసిన ఆంజనేయస్వామికి శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల విరాట్‌ను వెండి కిరీటం, కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. తమలపాకులతో పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామి వారికి ఎదురుగా ఉన్న పాదాలను కూడా పూజించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు.



అలంకరణలో ఆంజనేయస్వామి

ఉప్పునేసినపల్లిలో మొక్కల పెంపకం

ధర్మవరంరూరల్: మండలంలోని ఉప్పునేసినపల్లిలో డీఆర్‌డీఏ వెలుగుశాఖ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నట్టు వెలుగు సీసీ లక్ష్మీపతి తెలిపారు. ప్రభుత్వం అవెన్యూ ప్లానిటేషన్ ద్వారా కిలోమీటరు పరిధిలో 400 మొక్కలను నాటిస్తోందన్నారు. మొక్కలే మానవ మనుగడకు మూలం అన్నారు. ఈ మొక్కలను మూడేళ్లపాటు మహిళా సంఘాలే సంరక్షించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళాసంఘ సభ్యులు, గ్రామసంఘం లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లకు జరిమానా

బత్తలపల్లి: మండలంలోని చిత్రావతినది ప్రాంతం వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవిన్యూ అధికారులు శుక్రవారం పట్టుకున్నట్టు తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. చిత్రావతినదిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై ఆర్డీఓ ఆదేశాల మేరకు రూ.10 వేలు జరిమానా విధించినట్టు తహసీల్దార్ తెలిపారు. ఎవరికైనా ఇసుక అవసరమైతే ఇసుకరీచ్‌ల ద్వారానే తరలించాలని సూచించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ తెలిపారు.

చైన్‌స్నాచర్ అరెస్టు

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లలో మహిళ మెడలో గొలుసును దొంగలించిన వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పుట్టపర్తికి చెందిన రజని అనే మహిళ గత నెలలో ఆర్డీటీ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. పుట్టపర్తికి చెందిన చంద్రశేఖర్ రజనికి పరిచయం ఉండటంతో ఆస్పత్రిలో ఆమె మాట్లాడుతూ ఆమె మెడలో బంగారు గొలుసును లాక్కొని వెళ్లిపోయాడు. పరిచయస్థుడే కావడంతో రజని పోలీసులకు ఫిర్యాదు చేయకుండా బంధువుల ద్వారా గొలుసును తీసుకోవడానికి ప్రయత్నించింది. అయితే చంద్రశేఖర్ ఇవ్వకుండా తప్పించుకుతిరిగాడు. దీంతో ఆగస్టు 3న రజని బత్తలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు గాలింపు చేపట్టిన చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న రెండున్నరతులాల చైను రికవరీ చేశారు.



దొంగను అరెస్టు చూపుతున్న పోలీసులు

జగన్ రాజకీయ అజ్ఞాని : పల్లె

పుట్టపర్తిరూరల్: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని అని, మాజీమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం జగరాజుపల్లిలో ఆదర్శపాఠశాల వసతి గృహాన్ని ప్రారంభించిన అనంతరం పల్లె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమి స్తున్న సీఎం చంద్రబాబును విమర్శించడం శోచనీయమన్నారు. 11 కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్, తన తండ్రి వయస్సుడైన సీఎం చంద్రబాబును అసభ్యకర పదజాలంతో దూషించడం సిగ్గు చేటన్నారు. ప్రవర్తన మార్చు కోకపోతే 2019 ఎన్నికల్లో వైసీపీ గల్లంతుకావడం ఖాయమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన

ధర్మవరం అర్బన్: పట్టణంలోని యాదవవీధిలో గల 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాతమ్మ ఆధ్వర్యంలో శనివారం అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి పౌష్టికాహారం తీసుకుంటే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు మహాలక్ష్మి, రషీద, సరస్వతి, ఆయాలు లక్ష్మీదేవి, సుజాత, విజయ్‌లు పాల్గొన్నారు.

వర్షం కోసం భజనలు

తాడిమర్రి: ఖరీఫ్ వేరుశనగపంట బాగా పండటానికి మంచి వర్షాలు కురవాలని మండల కేంద్రంలోని శ్రీరామభజనలు ప్రారంభించారు. మూడు వారాలుగా ప్రతి శనివారం గ్రామంలో శ్రీరాముడి పట్టాభిషేక పటాన్ని ఊరేగిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్తున్నారు. వీధుల్లో హరేరామ హరేకృష్ణ జపం చేస్తూ ముందుకు సాగుతున్నారు. భజన అనంతరం స్వామిని మంగళవీధి రామాలయంలో కొలువుదీర్చారు.

ఆంధ్రజ్యోతి

4

హిందూపురం

ఆదివారం 13, ఆగస్టు 2017

● హిందూపురం ● లేపాక్షి ● చిలమత్తూరు ● పరిగి

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి : వైద్యాధికారి

లేపాక్షి : గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని స్థానిక వైద్యాధికారి శ్రీదేవి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో శనివారం శిరివరం, చోళసముద్రం, లేపాక్షి గ్రామాలకు చెందిన గర్భిణులకు వైద్యాధికారి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత కలిగిన గర్భిణులకు ప్రత్యేక సలహాలు ఇచ్చారు. చోళసముద్రం నుంచి 9మంది, శిరివరం నుంచి 12 మంది, లేపాక్షి నుంచి ఏడుగురు గర్భిణులకు పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శారధ చెన్నమ్మ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

అదును చూసి విత్తన ధర పెంచారు

మొక్కజొన్న విత్తుతున్న రైతుల గగ్గోలు



మొక్కజొన్న విత్తనాలు విత్తుతున్న రైతు కూలీలు

హిందూపురం రూరల్ : అదునుచూసి విత్తన మొక్కజొన్న ధరలను దుకాణదారులు పెంచేశారు. పంట అదును దాటిపోవడం వర్షాల కోసం ఎదురుచూ స్తూ... ఏపంట వేయాలో దిక్కుతోచక ఉన్న రైతులకు వరుణుడు కరుణించాడు. రెండు రోజులుగా హిందూపురంలో వర్షాలు కురవడంతో ఇలాంటి వాణిజ్యపంట ల్లో ఎంతో కొంత లాభదాయకమైన మొక్కజొన్న వైపే అధికశాతం రైతులు మొగ్గు చూపుతున్నారు. ఇదే అసరాగా తీసుకున్న మొక్కజొన్న విత్తన విక్రయం దుకాణ దారులు మొక్కజొన్న విత్తన ధరలు అమాంతంగా పెంచేశారు. ఈ ధరలు చూసి అవాక్కవుతున్న రైతులు మరోమార్గం లేక అదే ధరలతో కొనుగోలు చే స్తున్నారు. వర్షాధారంతో సాగు చేసే విత్తన మొక్క జొన్న నాలుగు కిలోల పాకెట్‌పై రూ.100నుంచి రూ. 150 దాకా ధర పెంచినట్లు రైతులు వాపోతున్నారు. వాస్తవానికి వర్షాలు కురవడానికి వారం ముందు కూ డా మొక్కజొన్న విత్తనాలు ప్రముఖ కంపెనీకి చెందిన 4కేజీల పాకెట్ రూ. 620 ఉండగా ప్రస్తుతం రూ.700 నుంచి రూ.750వరకు చేరిందని, మిగిలిన కంపెనీలకు సంబంధించి రూ.150దాకా పెంచినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం హిం దూపురం మండలంలో మొక్కజొన్న పంటకే అధిక శాతం అనువుగా ఉండడంతో రైతుల నుంచి గిరాకీ పెరిగింది. ఇదే అదునుగా వ్యాపారులు మొక్కజొన్న విత్తనాల ధరలు ఇష్టానుసారంగా పెంచేసి అమ్ముతు న్నట్లు రైతులు వాపోతున్నారు. ఇకపోతే రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నకు మాత్రం క్వింటాల్‌కు రూ. 150 పెంచి కొనుగోలు చేసినట్లు రైతులు తెలుపుతున్నారు. ఇష్టానుసారంగా పెంచిన ధరలతో వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత అధికారులు చర్య లు చేపట్టకపోవడం రైతులకు పెనుభారంగా మా రింది. అధికారులు స్పందించి అమాంతగా పెంచిన ధరలపై దృష్టి సారించకపోతే రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉంది. అధికారులు స్పందించి విత్తన మొక్కజొన్నను అధిక ధరతో విక్రయిస్తున్న దుకాణం యజమానులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

ఇజ్‌తమా ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు



ఏర్పాట్లపై చర్చిస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు

హిందూపురం టౌన్: పట్టణంలోని ప్రశాంతినగర్‌లోని దారుల్-ఉలుమ్ హుస్సేనియాలో నిర్వహించే ఇజ్‌తమా ఏర్పాట్లను శనివారం మున్సిపాల్ చైర్‌పర్సన్ లక్ష్మి, టీడీపీ నాయకులు పరిశీలించారు. అక్కడ నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై చైర్‌పర్సన్ ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హిదాయతుల్లా, టీడీపీ నాయకులు నాగరాజు, జబీ, ప్యారుసాబ్, షాజహాన్, అబ్దుల్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం



ప్రధానోపాధ్యాయుడు గోవిందప్పను సన్మానిస్తున్న దృశ్యం ←

హిందూపురం రూరల్ : మండలంలోని సీచెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గోవిందప్ప బదిలీ కావడంతో ఆయనను ఉపాధ్యాయులు, సర్పంచ్ శ్రీదేవి ఘనంగా సన్మానించారు. ఎనిమిదేళ్లగా ఇక్కడ విధులు నిర్వహించి సాధారణ బదిలీలో భా గంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని సింగిరెడ్డిపల్లి ఎంపీపీ పాఠశాలకు ఆయన బదిలీఅయ్యారు. శనివారం ఆయనను దుశ్శాలవలు, పూలమాలలతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ శ్రీదేవి, పాఠశాల కమిటీ చైర్మన్ కిష్టప్ప, వైస్ చైర్మన్ రామాంజనప్ప హాజరై గోవిందప్ప చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆటో క్రిష్ణ, శివ, ఉపాధ్యాయులు నాగమణి, నరసింహారెడ్డి, నిర్మల, లక్ష్మీపతి, ప్రసాద్, అంనగవాడీటీచర్ భారతి, డీలర్ చంద్రశేఖర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

హిందూపురం టౌన్ : ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహంలో కార్యక్రమం జరుగగా... ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బయన్న, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులను వ్యతిరేకిస్తూ వారి సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కు ఉందన్నారు. 1936ఆగస్టు 12న ఆవిర్భావం జరిగిందన్నారు. విద్యార్థుల సమస్యల కోసం ఆరోజు నుంచి ఇప్పటి వరకు పోరాడుతోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులైన భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్‌చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్‌లాంటి మహోన్నత నాయకుల ఆశయాల సాధనకోసం సమసరశంఖారావం పూరించింది ఏఐఎస్ఎఫ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బెన్ని, రాజా, అశోక్, చిరంజీవి, గంగాదర్, బాబునాయక్, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

‘చదువుతో పాటు సంస్కారం ముఖ్యం’



ఎన్ఆర్ఐ ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పరిగి : విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం ముఖ్యమని ఎన్ఆర్ఐ నారాయణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కొడిగెనహళ్లి ఎన్‌లైట్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్ఆర్ఐ నారాయణప్రసాద్, ఎస్ఐ శరత్‌చంద్ర, సంస్థ ప్రతినిధులు, గురుకోమల్, ప్రిన్సిపాల్ బాబా ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కలిసి మెలసి ఒకే కళాశాలలో చదివేటప్పుడు వారి మధ్య సహృదయ స్వభావం పెరగాలంటే ఫ్రెషర్స్‌డేలు ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి చదువుపట్ల పట్టుదల, కృషి అవసరమన్నారు. అనంతరం సాయంత్రం విద్యార్థు లు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

లోకల్ గైడ్


localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.233.00, (బైవోల్టీన్) 281.00,గరిష్ఠం(సీబీ)378.00,(బైవోల్టీన్) 437.00, సగటు (సీబీ) 325.00, (బైవోల్టీన్) 372.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు -** ఫిదా, **గురునాథ్-** జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం

లక్ష్మి - లై, **బాలాజీ** - స్పైడర్‌మేన్

పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు



చైతన్య పాఠశాలలో కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు

హిందూపురం టౌన్: శ్రీకృష్ణ జన్మాష్టమి ని పురస్కరంచుకుని శనివారం పట్టణంలోని పలు పాఠశాలల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, ప్రిన్సిపాల్ మేరీ, ఏఓ ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు నాగరాజు, కౌన్సిలర్ షాకీరాబేగం పాల్గొన్నారు. అదేవిధంగా వాసవీవిన్నర్స్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్‌రాజ్, పాఠశాల అధ్యక్షుడు పీవీకే కుమార్, దాసా సతీష్, అనీల్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చిన్నారులకు శ్రీకృష్ణుడి జనన వృత్తాంతం తెలియజేశారు.



చిన్నారిని అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

‘సక్రమంగా పౌష్టికాహారం అందించండి’

హిందూపురం టౌన్ : అంగనవాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని బీజేపీ మహిళా మోర్చ నాయకులు కోరారు. శనివారం ఆర్టీసీ కాలనీ, శాంతినగర్, త్యాగరాజ్ నగర్‌లో అంగనవాడీ కేంద్రాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగనవాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నారని అయితే వీటిని సక్రమంగా అర్హులకు చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చ కోశాధికారి గీతాంజలి, భాగ్యమ్మ, నాగేంద్రమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు

హిందూపురం టౌన్: అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని విద్యానిధి కళాశాలలో విద్యార్థులకు శనివారం వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్లారెడ్డి, నెహ్రూ యువ కేంద్రం సభ్యులు కిషోర్, చంద్ర, రామాంజనేయులు, చిన్నిక్రిష్ణ, నాగజ్యోతి, రమేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో దుర్గామాత, వీరభద్రస్వామి

భక్తులతో కిటకిటలాడిన...
దుర్గాపాపనాశేశ్వరాలయం

లేపాక్షి : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గాపాపనాశేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస మూడో శనివారం ఉదయం 7గంటల నుంచే భక్తుల తాకిడి మొదలైంది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారికి ఆలయ అర్చకుడు ప్రకాశరావు అభిషేకాలు చేశారు. విశేషంగా అలంకరించి అర్చనలు చేశారు. ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రావణమాస మూడో శనివారం పురస్కరించుకుని మండల పరిధిలోని ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో అర్చకులు మూలవిరాట్లను అభిషేకించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆలయంలో క్యూకట్టిన భక్తులు

వర్షం వస్తే గుంతలమయమే..!

హిందూపురం టౌన్: కొద్దిపాటి వర్షం పడినా ఆదారిలో అటుగా వెళ్లేవారు జారి పడాల్సిందే. పట్టణంలోని డీఆర్ కాలనీ నుంచి మోడల్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న గోకుల్‌నగర్ ప్రాంతంలో సీసీ రోడ్డు లేదు... మట్టిరోడ్డు కూడా సరిగా ఏర్పాటు చేయలేదు. నిత్యం మోడల్ కాలనీ వైపు వందలాది మంది ప్రయాణిస్తుంటారు. వర్షం వచ్చినప్పుడు అటుగా వెళ్లేటప్పుడు తప్పనిసరిగా కిందపడి వెళ్లాల్సిందేనని దారిలో వెళ్లేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా మున్సిపాలిటీవారు స్పందించలేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఇక్కడ కాలనీ ఏర్పాటై 15ఏళ్లయినా సీసీ రోడ్డు వేయకపోవడంపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



వర్షం రావడంతో గుంతలమయమైన దారి

వైభవంగా జ్యోతుల ఉత్సవం

హిందూపురం టౌన్: పట్టణంలోని పోచనపల్లి వద్ద వెలసిన పెద్ద తిరుమలకొండ స్వామికి శనివారం జ్యోతుల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. శ్రావణమాస మూడో సోమవారం పురస్కరించుకుని ప్రతియేటా ఇక్కడ జ్యోతుల ఉత్సవం నిర్వహిస్తారు. మహిళలు ప్రత్యేకంగా బియ్యం పిండితో చేసిన జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పించారు. అదేవిధంగా జ్యోతుల ఉత్సవం పురస్కరించుకుని ఉరాలు, మంగళవాయిద్యాలతో ఉత్సాహ భరితమైన వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ, టీడీపీ నాయకుడు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యుడు వైటీ శ్రీనివాసులు, టైలర్‌బాబు, తిరుమలకొండయ్య, వెంకటేశులు, గంగాదర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు



జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న చైర్‌పర్సన్ లక్ష్మీ, ఆలయ కమిటీ సభ్యులు

పారిశుధ్య కార్యక్రమం

చిలమత్తూరు : మండలంలోని చాగలేరు పంచాయతీ పరిధిలోని పోతులప్పల్లిలో గ్రామ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. వీధుల్లో చెత్తాచెదారం తొలగించి శుభ్రపరిచారు. డ్రైనేజీల్లో పూడికను తొలగించారు. బ్లీచింగ్ చెల్లారు. కాగా మరుసలపల్లి గ్రామ పంచాయతీలో శనివారం స్థానిక గ్రామ కార్యదర్శి కెంచరాయప్ప ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారు.

బోరుబావికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ శ్రీకళ

చిలమత్తూరు: స్థానిక పొట్టి శ్రీరాములు జడ్పీ ఉన్నత పాఠశాలలో బోరుబావి తవ్వకానికి శనివారం ఉదయం సర్పంచ్ శ్రీకళ భూమిపూజ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.1.20లక్షలు సీఆర్‌ఎఫ్ నిధులతో ఈ బోరుబావి తవ్వకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జమాల్‌బాషా, ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఘనంగా శ్రావణ శనివారం పూజలు



పురంలో వెంకటరమణస్వామి తిరుకల్యాణంలో పాల్గొన్న మహిళలు, విశేషాలంకరణలో వీరాంజనేయస్వామి

హిందూపురం టౌన్: శ్రావణ శనివారం పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు ఉదయం, సాయంత్రం కిక్కిరిశాయి. అదేవిధంగా దేవతామూర్తులకు విశేషాలంకరణ, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పేట వెంకటరమణస్వామి ఆలయం, సూగూరు ఆంజనేయ స్వామి, వేణుగోపాల ఆలయం, నానెప్పనగర్‌లోని అష్టలక్ష్మీ, మేళాపురంలోని ముద్దిరెడ్డిపల్లి దారిలో ఉన్న వీరాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వీరాంజనేయస్వామి ఆలయంలో కౌన్సిలర్ నంజప్ప దంపతులు, ప్రభాకర్‌లు ప్రత్యేక అర్చనలు చేయించారు.

చిలమత్తూరు : శ్రావణ శనివారం పురస్కరించుకుని మండలంలో వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం, దేమకేతేపల్లిలోని అభయాంజనేయస్వామి ఆలయం, కొడికొండ చెక్‌పోస్టులోని బైలాంజనేయ స్వామి ఆలయం, తుమ్మలకుంట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, కనుమక్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం అభిషేకార్చనలు, ఆకుపూజ, విశేషాలంకరణ, సహస్రనామార్చన, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చిలమత్తూరులో విశేషాలంకరణలో శ్రీలక్ష్మీనరసింహస్వామి

నేడు పాలమరాజుల స్వామికి కుంభాభిషేకం

చిలమత్తూరు : ఈయేడు వర్షాలు బాగా కురవాలని కోరుతూ చిల మత్తూరు సమీపంలోని ఎర్రకొండ అటవీప్రాంతంలో వెలసిన శ్రీపొలమరాజుల స్వామికి ఆదివారం కుంభాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

నంబులపూలకుంట : మండల కేంద్రానికి సమీపంలో జూదమాడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రానికి సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా జూదం నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడులు చేసినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి 5,310 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అయితే ఆ సమయంలో వారు పేకాట ఆడలేదని, బొమ్మా బొరుసు ఆడుతున్నారని స్థానికులు తెలిపారు.

వాహనాలు తనిఖీ చేసిన అసిస్టెంట్ ఎంవీఐ

నల్లచెరువు : మండలంలోని పాతరైల్వేస్టేషన్ వద్ద శనివారం అసిస్టెంట్ ఎంవీఐ ఇస్మాయిల్‌ఖాన్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో 11 వాహనాలకు రికార్డులు లేక పోవడంతో వాటిలో ఏడు వాహనాలను ఆర్టీఓ కార్యాలయానికి తరలించారు. నాలుగు వాహనాలకు ఆర్‌సీలు లేనందు వల్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ ఎంవీఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కదిరిఅర్బన్ : ఏఐఎస్ఎఫ్ 82 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్టీ బాలికల వసతి గృహం ఆవరణంలో శనివారం ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు రాజేంద్ర, నాయకులు సురేంద్రచౌదరి, రాజేష్, నరసింహులు తదితరులు మాట్లాడుతూ నాడు బ్రిటీష్ పరాయి పాలకుల బానిస చెర నుంచి మాతృభూమి విముక్తి సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజుల బలిదానాలను స్ఫూర్తిగా ఉద్యమంలో పాల్గొన్న ఘనత ఏఐఎస్ఎఫ్ దేనన్నారు. నాటి నుంచి అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం పోరాడుతోందన్నారు. అలాగే విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తోందన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఖాద్రీ ఆలయం



శ్రీవారి దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు

కదిరిటౌన్ : శ్రావణమాసం మూడో శనివారం పురస్కరించుకుని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్థానికంగానేగాక కర్ణాటక నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. ఆలయానికి విచ్చేసిన భక్తులు శ్రీవారి దర్శనానికి బారులు తీరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెల్లవారు జామున 5 గంటల నుంచే శ్రీవారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందికి లోను కాకుండా ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు చర్యలు తీసుకున్నారు. భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని, అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లరెడ్డి, పాలకవర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు, భక్తులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భర్తే హతమార్చాడా?

హతురాలి ఆచూకీ తేల్చిన పోలీసులు

కదిరిరూరల్ : మండలంలోని యర్రదొడ్డి గంగమ్మ మోరీ వద్ద శుక్రవారం దారుణ హత్యకు గురైన మహిళ ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. హతురాలు కదిరి రూరల్ మండలం యర్రదొడ్డి కొత్తపల్లికి చెందిన సరస్వతమ్మగా గుర్తించారు. ఆమెను భర్త గంగిరెడ్డి హతమార్చినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారం రాత్రి కదిరి పట్టణంలోని ఓ లాడ్జిలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే గంగిరెడ్డి తమ అదుపులో ఉన్న విషయాన్ని పోలీసులు ధ్రువీకరించలేదు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని పట్నం పోలీసులు తెలిపారు.

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.25, టమోటా 50, బెండ 42, బీరకాయ 35, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 50, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, క్యాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, రాధిక - నేనే రాజు నేనే మంత్రి
వేమల - పిడా , మౌనిక - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా ఆదివారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

నా సంతకాలు ఫోర్జరీ చేసి.. వీఎల్‌సీ ద్వారా కాంట్రాక్ట్ పొందారు

మాజీ సర్పంచు గోవిందు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు

తనకల్లు : నేను సర్పంచుగా ఉన్నప్పుడు నా సంతకాలను ఫోర్జరీ చేసి మండలంలోని ఉస్తినిపల్లికి చెందిన చిన్నరెడ్డెప్ప సీపీడబ్ల్యూఎస్ స్కీం కింద తనకల్లు ఫేస్-1లో పనిచేయడానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా కాంట్రాక్ట్ పొందాడని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచు గోవిందు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి ఆవరణంలో ఆయన శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు తెలియకుండా.. తన సంతకాలు ఫోర్జరీ చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు వివరించారు. వీఎల్‌సీలో తీర్మానం నెంబర్ కూడా లేదన్నారు. రూ. 11.57 లక్షల నిధులలో రూ. 4.11 లక్షలను ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ స్కీం ద్వారా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని తెలిపారు. 2010 ఆగస్టు 31 నుంచి 2011 జనవరి 31 వరకు ఐదు నెలలకు గాను రూ. 4,00,871 నిధులు డ్రాచేసినట్లు తెలిపారు. తీర్మానాలలో మా సభ్యుల ప్రమేయం కూడా లేదని తెలిపారు. ఈ విషయం గత మూడు రోజుల క్రితమే తన దృష్టికి వచ్చిందని, ఈ విషయం పై సమగ్ర విచారణ చేపట్టాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రశ్నేలేదన్నారు. అధికారులు కూడా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తన సంతకాలే కాకుండా ఆ సమయంలో పనిచేసిన మిగిలిన అధికారుల సంతకాలు కూడా ఫోర్జరీ చేసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

స్థల వివాదంలో ఇద్దరికి గాయాలు



గాయపడి కింద పడిపోయిన మురళి

నంబులపూలకుంట : మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో శనివారం స్థల వివాదం కారణంగా రెండు వర్గాలకు చెందిన వారు గొడవ పడ్డారు. గొడవలో మురళి, అరణమ్మకు రక్తగాయాలు కాగా.. మరి కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చాలా రోజులుగా నెలకొన్న స్థల వివాదం రోజు రోజుకు సమస్యలు నెలకొన్నట్లు గతంలో తహసీల్దార్, ఈఓఆర్డీ, ఎస్ఐలు ఇరు వర్గాలతో చర్చించి సమస్యను పరిష్కరించినట్లు తెలిసింది. అప్పట్లో ఇరు వర్గాలకు చెందిన వారు కేసులు నమోదు చేసుకున్నారు.

మైనర్‌బాలికపై అత్యాచార యత్నం...?

కదిరి టౌన్: కదిరి పట్టణంలోని బాబా కాలనీకి చెందిన మైనర్ బాలికపై శనివారం రాత్రి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు సమాచారం. అమ్మాయి కేకలు వేయడంతో ఈ విషయం వెలుపడింది. తండ్రి ఫిర్యాదుమేరకు సమాచారం వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

లోను ఇవ్వక పోతే చదువు ఆగిపోతుంది


-డాక్యుమెంట్లన్నీ సరిగా అందించినా
.... బ్యాంకర్లు ఇబ్బంది పెడుతున్నారు
- ఓ తండ్రి ఆవేదన

కదిరిఫీచర్స్ : విద్యార్థుల ఉన్నత చదువులకు ఎలాంటి జామీను అవసరం లేకుండా... కేవలం విద్యార్హతల ఆధారంగా బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. దీనినే బ్యాంకు అధికారులు, నేతలు బహిరంగంగా చెబుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఊహల్లో విహరించేట్లు చేస్తారు. తీరా బ్యాంకులో విద్యా రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాక... వాస్తవ పరిస్థితులు నేతిబీరకాయ చందమని బోధపడి ఉసూరుమంటున్నారు. ప్రస్తుతం కదిరి పట్టణానికి చెందిన అడపాల రామమోహన్ పరిస్థితి ఇదే. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైద్య కళాశాలలో రామ్మోహన్ కుమార్తెకు బీ-కేటగిరీ కింద సీటు వచ్చింది. ఆయన ఎలాగోలా తిప్పలు పడి మొదటి సంవత్సరానికిగాను రూ. 11.55 లక్షలు చెల్లించి కుమార్తెను కళాశాలలో చేర్చారు. అయితే చేతిలో చిల్లిగవ్వ లేక పోవడంతో రెండో సంవత్సరం ఫీజు చెల్లింపు కోసం ఆయన తన ఆస్తిని స్థానిక ఆంధ్రా బ్యాంక్‌లో పూచీ కత్తు పెట్టి 2016 జనవరి నెలలోనే ఎడ్యుకేషన్ లోన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తొమ్మిది నెలలు పూర్తి కావస్తున్నా బ్యాంకు అధికారులు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిని ప్రశ్నిస్తే రేపు, మాపు అంటూ దాటవేశారు. దిక్కుతోచని ఆ తల్లిదండ్రులు బ్యాంక్ మేనేజర్‌ను నిలదీయగా.. పక్కన పడివేసిన ఫైలు బయట పడింది. ఇక చేసేది ఏమీ లేక ఫైల్ వెనక్కు తీసుకుని స్థానిక యాక్సిస్ బ్యాంక్‌లో ఎ డ్యుకేషన్ లోన్‌కు అనుమతి పొందారు. అయితే వారు స్థానిక బ్యాంకులన్నిటి నుంచి అప్పు లేదని క్లియరెన్స్ సర్టిఫికెట్ కావాలని సూచించారు. అందులో స్థానిక ఆంధ్రాబ్యాంక్ కూడా ఉంది. వారిని క్లియరెన్స్ ఇవ్వ మంటే బ్యాంకులో రుణం ఉందని, అది చెల్లిస్తే తప్ప క్లియరెన్స్ ఇవ్వమన్నారు. దిక్కుతోచని ఆ తల్లిదండ్రులు జోనల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ఉన్నత విద్యకు అయ్యే ఖర్చులో ఆస్తుల మదింపు విలువ, ఐటీ రిటన్స్ ఆధారంగా ఎడ్యుకేషన్ లోను కింద బ్యాంకులు 60 శాతం పైబడి రుణాలు ఇవ్వవచ్చని నిబంధనలు చెబుతున్నాయి. అయితే ఆంధ్రాబ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండో సంవత్సరం అంత మొత్తం ఎలా చెల్లించాలని ఆ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు. ఆగస్టు నెల చివరకు రూ. 11.55 లక్షలు చెల్లించక పోతే తమ కుమార్తె చదువు అర్ధాంతరంగా ఆగిపోతుందని మదన పడుతున్నారు. ఇదిలాఉంటే అప్పులు చెల్లించినట్లు ఆంధ్రా బ్యాంక్ న్యాయ సలహాదారు లేఖ ఇచ్చారని, బ్యాంక్ తిరిగి ఇచ్చిన డాక్యుమెంట్లు చూపినా బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు రామ్మోహన్ ఆరోపిస్తున్నారు. పర్సెంటేజీ ఇమ్మని డిమాండ్ చేస్తున్నారని ఈ విషయంలో న్యాయం కోసం అవసరమైతే తాను కోర్టును ఆశ్రయిస్తానంటున్నారు.



ఆవేదన వ్యక్తం చేస్తున్న అడపాల రామ్మోహన్

న్యాయపరమైన చిక్కులు ఏమీ లేవు



ఎడ్యుకేషన్ లోన్ కోసం విద్యార్థిని తల్లిదండ్రులు చేసుకున్న దరఖాస్తులో న్యాయపరమైన ఇబ్బందులు ఏమీ లేవు. కేవలం కాలయాపన మాత్రమే ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది. పూచీ కత్తు చూపిన ఆస్తి పైన బ్యాంక్‌కు చెందిన లీగల్ అడ్వైజర్ కూడా ఎలాంటి అప్పు లేదని లేఖ ఇచ్చారు. అయితే ఎడ్యుకేషన్ లోను ఇచ్చేందుకు బ్యాంకు ఆక్షేపణ దేనికో తెలియదు.

- ఫరాన్ జాఫర్‌ఖాన్, న్యాయవాది

ఆ ఫైలును జోనల్ ఆఫీసుకు పంపాం

- బ్యాంకు మేనేజర్

ఎడ్యుకేషన్ లోనుకు సంబంధించిన దరఖాస్తును జోనల్ ఆఫీస్ అనుమతి కోసం పంపామని ఆంధ్రా బ్యాంకు మేనేజర్ శంకరం ఆంధ్రజ్యోతికి వివరణ ఇచ్చారు. అయితే ఫైల్ బ్యాంక్‌కు రాగానే తాను కర్నాటకకు బదిలీ అయినట్లు తెలిపారు. లోను మంజూరు కోసం పర్సెంటేజీ అడిగామనడం, నిర్లక్ష్యం, కాలయాపన అనే వాటిలో వాస్తవాలు లేవన్నారు. అన్ని డాక్యుమెంట్లూ సరిగా ఉంటేనే రుణాలు మంజూరు చేస్తారు కానీ కాలయాపన అనే ప్రశ్న ఉదయించదన్నారు. మానవత్వంతో జోనల్ ఆఫీసుకు పంపితే తమపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన తిమ్మమ్మ మర్రిమాను

నంబులపూలకుంట : మండలంలో గూటిబైలు గ్రామంలో ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మమర్రిమాను ప్రాంతం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. శ్రావణ మూడో శనివారం కావడంతో మండల నలుమూల నుంచే కాకుండా కర్ణాటక నుంచి భక్తులు తిమ్మమాంబ దర్శనార్థం తరలివచ్చారు. అమ్మవారికి పసుపు, కుంకుమ అర్చనల అనంతరం భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు. తిమ్మమ్మమర్రిమాను, తిమ్మమాంబ చరిత్రలను టూరిజం గైడు మనోహర్, అనీల్ భక్తులకు తెలియజేశారు. యాత్రికులు తిమ్మ మాంబ ఘాట్, శివప్రాజెక్టు తదితర ప్రాంతాలను సందర్శించారు.

పాలపాటిదిన్నె ఆలయంలో
కిక్కిరిసిన భక్తజనం


ప్రత్యేక అలంకరణలో పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి

నల్లచెరువు : శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. శనివారం తెల్లవారు జామున ఆంజనేయస్వామి మూలవిరాట్టుకు అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. కదిరి ప్రాంతంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా కర్నాటక, చిత్తూరు, మదనపల్లి ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. శాంతి కమిటీ వా రు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నాగలకట్ట, శివలింగం ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాయి. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐలు ప్రసాద్‌బాబు, శ్రీనివాసులు, గోపాలుడు, రమేష్‌బాబు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులు సహకరించారు. ఆలయ కమిటీ సభ్యులు నగేష్, రామనాథ్, వనం గంగిరెడ్డి, రామాంజనేయులు, బొమ్మిరెడ్డి నరసిం హారెడ్డి, మాధవరెడ్డి, సర్పంచు రవికుమార్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కందికుంట

టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు స్వామివారి వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేయగా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాంతి కమిటీ వారు ఏర్పాటు చేసిన నాగల కట్టకు, శివలింగానికి ఈ సందర్భంగా కందికుంట విలేకరులతో మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటిచెర్ల మాబూ సాబ్, కన్వీనర్ దాదెంశివారెడ్డి, టీడీపీ నాయకులు అంజనప్ప, జక్కా లక్ష్మీనారాయణ, బేకరీ నాగరాజు, తలారీ చలపతి, హరిప్రసాద్, ప్రసాద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


ఆంజనేయస్వామి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు


కదిరి పంచముఖ ఆంజనేయస్వామి, సైదాపురం ఆంజనేయస్వామి,ముస్టిపల్లిలో అభయాంజనేయస్వామి ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందికుంట

ఆలయాల్లో ఘనంగా శ్రావణ శనివారం

కదిరిటౌన్ : పట్టణంలోని శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంతో పాటు సైదాపురం ఆంజనేయస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, గండిమడుగు ఆంజనేయస్వామి ఆలయాల్లో శావణమాసం మూడో శనివారం పురస్కరించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సైదాపురం ఆంజనేయస్వామి ఆలయంలో ఆకుపూజలు కట్టించారు. మారుతీనగర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలతో పాటు మహిళలు నాగలకట్ట వద్ద పూజలు చేశారు. గండిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ముస్టిపల్లి అభయాంజనేయస్వామి ఆలయ ప్రారంభం

కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ ముస్టిపల్లిలో జడ్పీటీసీ సభ్యురాలు మేకల ప్రమీళమ్మ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి ఆలయాన్ని రూ. 3 లక్షలతో నిర్మించారు. టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హాజరై ఆలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల వారు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చెక్కల కోలాటాలు, రామ భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, నాయకులు ఉత్తన్న, ప్రధాన కార్యదర్శి గంగులప్ప, మల్లికార్జున, శ్రీనివాసులు, పురుషోత్తమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు:

మండల పరిధిలోని తవళం ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం మూడో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. భజన బృందాలు భజనలు నిర్వహించాయి. ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే తనకల్లులోని ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు పెద్దపల్లి, కోటపల్లి, బొమ్మలకుంట, కొక్కంటి క్రాస్‌లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నంబులపూలకుంట :

మండలంలోని అన్ని గ్రామాల్లోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆల యాలు, తిమ్మమ్మ ఆలయంలో భక్తులు శనివారం పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తరోడ్డు సమీపంలో కాశిరెడ్డినాయన ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గాండ్లపెంట:

మండలంలోని వేపరాల, రెక్కమాను, మునగలవారిపల్లి ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణమాసం మూడో శనివారం పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గాండ్లపెంట మండలానికి చెందిన అనంతపురంలో నివాసం ఉంటున్న సాకే శ్రీనివాసులు, నాగరత్నమ్మ దంపతులు ప్రతి సంవత్సరం మాదిరిగానే మునగలవారిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాంజులమ్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

తలుపుల :

మండలంలోని గ్రామాల్లో వెలసిన ఆంజనేయస్వామి ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. తలుపులలోని కదిరి రోడ్డు, ఓబీఆర్ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయాల్లో అర్చకుడు గోపీ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మండలం లోని బత్రేపల్లి, పీకొత్తపల్లి, ఉబ్బరవాండ్లపల్లి, వైఎస్సార్ కాలనీ, గరికెపల్లి, ఓబీఆర్ పల్లి, పులిగుండ్లపల్లిలోని ఆంజనే యస్వామి ఆలయాల్లో భక్తులు అధికంగా తరలివచ్చారు. అలాగే వర్షం కోసం 20 రోజులుగా కొనసాగుతున్న పూజలలో భాగంగా శనివారం తలుపుల - గంజివా రిపల్లి రహదారిలోని గ్రామదేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో కుటాల సుబ్బయ్య, ఈశ్వరయ్య, గంగిశెట్టి, వెంకటరమణప్ప, రఘునాథరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


ముస్టిపల్లిలో అభయాంజనేయస్వామి ఆలయం వద్ద చెక్కల భజన నిర్వహిస్తున్న దృశ్యం

పది రోజుల్లో ...
ఈ - క్రాప్ బుకింగ్ పూర్తి చేయండి

తహసీల్దార్లకు అవగాహన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డీఓ

కదిరిటౌన్ : మండలంలోని రైతులు ఈ - క్రాప్ బుకింగ్‌ను పది రోజుల్లో పూర్తి చేయాలని ఇన్‌చార్జ్ ఆర్డీఓ విశ్వనాథం పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో శనివారం కదిరి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు వీఆర్‌ఓలు, సర్వేయర్లకు ఈ -క్రాప్ బుకింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కదిరి తహ సీల్దార్ పీవీ రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ ఆర్డీఓ విశ్వనాథం హాజరై మాట్లాడారు. ఈ - క్రాప్ బుకింగ్‌ను గతంలో వెలుగు సిబ్బంది చేశారని, మళ్లీ వీఆర్‌ఓలు చేశారన్నారు. అనంతపురం నుంచి టీం వచ్చి సర్వే చేయనున్నట్లు తెలిపారు. ల్యాండ్‌ను ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. పదహైదు రోజుల నుంచి రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామ సభలు నిర్వహించారని, వాటిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరి ష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లను తొలగించాలన్నారు. 18 సంవత్సరా లు నిండిన యువతీ, యువకులును ఓట ర్లుగా నమోదు చేయాలన్నారు. ఓటరు నమోదు దరఖాస్తులు పూర్తి చేసిన వాటిని తహసీల్దార్ కార్యాలయంలో కానీ, వీఆర్‌ఓకు, బీఎల్‌వోలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శివయ్య, కళావతి, లక్ష్మేనాయక్, శ్రీనివాసులు, నాగరాజు, ఆర్ఐలు నాగరాజు, హుస్సేన్‌పీరా తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వాహనాలను అడ్డుకున్న ఆర్టీసీ కార్మికులు

కదిరిఅర్బన్ : కదిరి నుంచి పాలపాటిదిన్నెకు ప్రత్యేక బస్సులు నడుపుతుండటాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ పరిరక్షణ దళం ఆధ్వర్యంలో శనివారం ఆ రూట్‌లో తిరుగుతున్న అక్రమ, ప్రైవేటు వాహనాలను అడ్డుకున్నారు. ఈ వాహనాల్లో ప్రయాణికులకు దింపి ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కదిరి డిపో మేనేజర్ సూర్యనారాయణ మాట్లాడుతూ శనివారం రోజు కార్మికులు చేపట్టిన చర్యల ద్వారా డిపోకు రూ. 2 లక్షలు అదనపు ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రప్రథమంగా ఆర్టీసీ పరిరక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిన ఘనత కదిరి డిపోకు దక్కుతుందన్నారు.

'బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి'

కదిరిటౌన్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన బీ.సీ డిక్లరేషన్ అమలు చేస్తేనే... బీసీలను ఓట్లు అడిగే హక్కు టీడీపీకి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బీ.సీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంపావతిని గోవిందు, బీ.సీ ఉద్యోగ సంఘం నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సెప్టెంబర్ 10 వ తేదిన బీసీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు కరపత్రాలు ఆవిష్కరించారు. 120 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. బీ.సీ సంఘం నాయకులందరూ హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

వాతావరణ బీమా చెల్లింపుపై రైతుల ఆందోళన

నల్లచెరువు : ప్రభుత్వం 2015-16 సంవత్సరానికి గాను వాతావరణ బీమా మంజూరు చేసింది. అయితే నల్లచెరువు మండలంలో రైతులకు హెక్టార్‌కు రూ. 12,634 మంజూరు చేశారు. అయితే పీ కొత్తపల్లి, పూలకుంటపల్లి గ్రామ రైతులకు సంబంధించి హెక్టార్‌కు రూ. 4 వేలు మాత్రమే ఇవ్వడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలు సాగు చేసి అప్పుల పాలయ్యామని పూలకుంటపల్లికి చెందిన రైతులు పీ వెంకటరమణ, నందురెడ్డి, నారాయణరెడ్డి, వీరారెడ్డి, రామిరెడ్డి, నాగరాజు, నర్సిరెడ్డి శనివారం ఆవేదన వ్యక్తం చేశారు.



ఫారంపాండ్లకు జలకళ


శెట్టూరు: మండలవ్యాప్తంగా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఫారం పాండ్లలో నీరు చేరి జలకళను సంతరించుకున్నాయని ఏపీఓ సుధాకర్ బాబు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా తవ్విన ఫారంఫాండ్లలో నీరు చేరడంతో భవిష్యత్తులో భూగర్భజలాల మట్టం పెరుగుతుందని, దీంతో రైతుల బోర్లలో నీటి మట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున రైతులు తమ పొలాల్లో విరివిగా ఫారంఫాండ్లను తవ్వించుకోవాలన్నారు.

కుమ్మేసిన వాన


బ్రహ్మసముద్రంలో సంపూర్ణంగా నిండిన చెక్‌డ్యాం


కళ్యాణదుర్గంలో వర్షం రాకతో పచ్చగా వేరుశనగ పంట

కళ్యాణదుర్గం టౌన్: గత రెండు రోజులుగా ఓ మోస్తారు వర్షం కురియడంతో రైతుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. పదును వర్షం పడడంతో పెసర, ఉలవ, తదితర పంటలను సాగు చేపడుతున్నారు. ఏదిఏమైనా వేరుశెనగ పంట ఎండిపోతున్న నేపథ్యంలో వర్షం కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన ప్లాట్ ఫారం కోతకు గురై ప్రమదకరంగా మారింది. అదేవిధంగా స్థానిక సాయిబాబా గుడి వద్ద నిర్మాణపు పనుల్లో భాగంగా వంకకు మట్టిని అడ్డంవేయడంతో వర్షపు నీరంతా సమీపంలోని నర్సరీ మీదుగా పొర్లి పోవడంతో 2లక్షల మిరప పైరు కొట్టుకుపోయిందని నిర్వాహకురాలు అనుసూయమ్మ లబోదిబోమంటూ వాపోయారు. బొమ్మనహాళ్ ప్రాంతానికి చెందిన రైతులు 5లక్షల మిరప పైరు పెంచడానికి విత్తనాలను అందించారని, వారికి 20రోజుల్లో పైరు అందించాల్సి ఉండగా, వర్షం దాటికి పైరంతా కొట్టుకెళ్లడంతో దాదాపు రూ. 2లక్షల ఆస్తినష్టం జరిగినట్లు వాపోయారు. కాంట్రాక్టరు నిర్లక్ష్యం కారణంగానే నష్టపోయామని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వం నుంచి ఆర్థిఖసాయం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.


బ్రహ్మసముద్రంలో వర్షపు నీటితో కళకళలాడుతున్న నీటి కుంట

బ్రహ్మసముద్రం: మండలంలోని సూగేపల్లి, కోనాపురం, కొండాపురం గ్రామాల్లో శుక్రవారం కురిసిన వర్షంతో చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతల్లో వర్షపు నీరు చేరాయి. దీంతో చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. నీరు - చెట్టు కింద వంకలను ఆధునీకరించడంతో చెక్‌డ్యాంలలో కూడా నీరు అధికంగా నిల్వ ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భజలాలు అడుగంటి పంటలు ఎండుతున్న సమయంలో భారీ వర్షం కురిసి చెక్‌డ్యాంలు నిండడంతో రైతుల ముఖాల్లో ఆనందం నెలకొంది. బోర్లలో భూగర్భజలాలు పెరిగితే పంటలను సాగుచేసుకోవచ్చని ఆశాభావాన్ని రైతులు వ్యక్తపరుస్తున్నారు.


కళ్యాణదుర్గం రైల్వేస్టేషన్ వద్ద కోతకు గురైన ఫ్లాట్‌ఫాం


నర్సరీలో కొట్టుకుపోయిన మిరప పైరు


జ్యోతిర్మయి బాలికల కళాశాల ముందు నిలిచిన వర్షపు నీరు

విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమే

శ్రీదేవి విద్యాసంస్థల కరస్పాండెంట్ సంపత్ కుమార్

కళ్యాణదుర్గం: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని శ్రీదేవి విద్యాసంస్థల కరస్పాండెంట్ సంపత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీదేవి విద్యాసంస్థల క్రీడా మైదానంలో పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన డీఈడీ విద్యార్థులతో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ టోర్నీలో శ్రీదేవి డీఈడీ కళాశాల విద్యార్థులు, వివేకానంద కళాశాల డీఈడీ విద్యార్థులతో తలపడ్డారు. ఈ పోటీలలో శ్రీదేవి డీఈడీ కళాశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ సంపత్‌కుమార్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. సహృద్భావ వాతావరణంలో క్రీడలు నిర్వహించి విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జ్ఞానభారతి, హైలీ, స్వామి వివేకానంద డీఈడీ కళాశాలల అధ్యాపక బృందం, క్రికెట్ కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాదన్న మృతి తీరని లోటు : వాల్మీకి ఉద్యోగులు

కళ్యాణదుర్గం టౌన్: బీసీ నేతగా, వాల్మీకీ ఫెడరేషన్ డైరెక్టర్‌గా ఉన్న బాదన్న హత్యకు గురికావడం బాధాకరమని, ఆయన మృతితో బీసీలకు తీరని లోటని వాల్మీకీ సేవా సమితి, వాల్మీకీ ఉద్యోగ సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశానికి వాల్మీకీ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు వెంకటేశులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, దొడగట్ట కిష్టప్ప, బోయ రాఘవేంద్ర, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంచెలంచెలుగా బీసీ నాయకుడిగా ఎదుగుతూ ఆ సామాజిక వర్గం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించేవాడని, అలాంటి వ్యక్తి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హత్య కేసును సమగ్రంగా విచారించి దోషులను గుర్తించాలన్నారు. ఈనెల 14వ తేదీన వాల్మీకీ భవన్‌లో నిర్వహించే సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు బోయ నాగరాజు, జయరాం పూజారి, రాము, బిక్కి హరి తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న వాల్మీకులు


ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్

గ్రామాల్లో ఈ క్రాపింగ్ నమోదు

బ్రహ్మసముద్రం: మండలంలోని సంతేకొండాపురం గ్రామంలో శనివారం ఈక్రాపింగ్ నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ వెంకటశేషు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు వారి పొలాల్లో సాగుచేసుకున్న పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణ బీమా మంజూరు పంట నమోదు ద్వారానే చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ తిప్పేస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ప్రజా వినతులు స్వీకరిస్తారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 60, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 20, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : లై , **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి
నూర్‌ముబారక్ : జయజానకి నాయక

కంబదూరులో నూతన చర్చి ప్రారంభం

కంబదూరు: స్థానిక ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన బెరాకా ప్రార్థన మందిరాన్ని శనివారం ప్రారంభించారు. క్రైస్తవులు ప్రార్థనలు చేస్తూ చర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిఒక్కరు శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఆధ్యాత్మిక భావన అలవర్చుకుంటే మనిషికి మానసిక ప్రశాంతతో పాటు జీవితంలో విజయాన్ని సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆదిశగా ప్రతిఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం ప్రార్థనలతో చర్చిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, క్రైస్తవులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

ఘనంగా కొల్లాపురమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



దేవతకు జలాభిషేకం చేస్తున్న మహిళలు

బొమ్మనహాళ్ : మండలంలోని గోనేహాళ్ క్రాస్‌లో కొల్లాపురమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నూతనంగా నిర్మించిన ఆలయంలో దేవతా ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వేద పండితులు ప్రారంభించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక పందిరి వేసి వాస్తు హోమం, గణేష హోమం, ప్రతిష్ట పూజలు నిర్వహించారు. దేవి కంకణదారులు, భక్తులు, హోమం కార్యక్రమాల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. వేదావతి హగరి నది నుంచి యువతులు, మహిళలు, పవిత్ర గంగాజలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి దేవివారికి జలాభిషేకం చేశారు. భక్తులు, యువకులు, తప్పెటలు, డప్పువాయిద్యాలతో ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.

జీఎస్టీ సేవా కేంద్రం ప్రారంభం



జీఎస్టీ ఉప సేవాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉప సర్పంచ్

కణేకల్లు : పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో జీఎస్టీ సేవా కేంద్రాన్ని శనివారం ఉప సర్పంచ్ ఆనంద్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని పకడ్బందీగా అమలుపరుస్తున్నందున ఈ సేవ కేంద్రాల ద్వారా వర్తకులు, ఇతర వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జీఎస్టీ సేవా కేంద్రంలో జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఇన్‌వాయిస్ రిటర్న్‌ఫైలింగ్స్ తదితరవాటిని కూడా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చెరువు సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, శేషాచలం, ప్రకాష్, వీరేష్, కృష్ణ, వన్నూరుస్వామి, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

కణేకల్లు : ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ హాస్టల్ వద్ద మండల అధ్యక్షుడు పీర్ బాషా, కార్యదర్శి గులాం హాజరై జెండాను ఎగురవేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపట్ల పోరాడటంలో అనునిత్యం ముందుంటామన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు నూర్, రఫీ, అనిల్ పాల్గొన్నారు.

మురడీ హుండీ ఆదాయం రూ.1,26,646

డీ హీరేహాళ్: శ్రావణమాసం సందర్భంగా శనివారం ఆలయంలో హుండీ లెక్కించారు. హుండీలో భక్తులు వేసిన కానుకలు రూ. 1,26,646లు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసులు తెలిపారు. దేవాదాయ శాఖ ఈవో ఆధ్వర్యంలో ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఈ హుండీ ఆదాయాన్ని లెక్కించారు.

ఎనీ టైం ఖాళీ

ఏటీఎం కేంద్రాల్లో లభించని నగదు - ఇబ్బందుల్లో ఖాతాదారులు



కంబదూరు: వరుసగా బ్యాంకులకు మూడు రోజులు సెలవు కావడంతో ఏటీఎంలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కంబదూరు పోస్టాఫీసు సర్కిల్ వద్ద ఉన్న ఎస్‌బీఐ, ఇండియా ఏటీఎంలో నగదు లేకపోవడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. అయితే ఎస్‌బీఐ ఏటీఎంలో కొన్ని రోజులుగా నగదు లేకపోవడంతో కేవలం దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. ఏటీఎంలో నగదును డ్రా చేసుకునేందుకు కర్ణాటక ప్రాంతమైన పావగడ, కళ్యాణదుర్గం పట్టణాలకు తరలివెళుతున్నారు. ఎస్‌బీఐ ఏటీఎం పనితీరుపై స్థానిక బ్యాంకు అధికారులకు పలు మార్లు ఖాతాదారులు, గ్రామస్తులు ఫిర్యాదు చేసినప్పటికీ తమకు సంబంధం లేదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏటీఎంల పనితీరును మెరుగుపరచాలని కోరుతున్నారు.

ఖాళీగా దర్శనమిస్తున్న ఎస్‌బీఐ ఏటీఎం →

విద్యార్థుల సమస్యలపైనే పోరాటం : ఏఐఎస్ఎఫ్

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థుల సమస్యలపైనే ఎఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, సీపీఐ తాలూకా సహాయ కార్యదర్శి మహదేవ్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక బీసీ వసతిగృహం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఆగష్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో అప్పటి ప్రధాని నెహ్రూ అధ్యక్షతన ఏర్పడి 82 వసంతాలను పూర్తిచేసుకుందన్నారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ ఎన్నో సమస్యలను సవాల్‌గా స్వీకరించి పరిష్కారానికి కృషిచేసిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ ఎ ఫ్ నాయకులు శాంతకుమార్, మల్లికార్జున, వీరశేఖర్, ఈరన్న, రామకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ వసతి గృహంలో ఏఐఎస్ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర చేతులమీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, కిరణ్, రా జు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



కుందుర్పి: శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని కోటలో వెలసిన లక్ష్మీనరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. బెంగళూరులోని యలహంకకు చెందిన 200మంది భక్తులు ఆలయానికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు చేపట్టారు. అందులో భాగంగా గణపతి పూజ, గంగపూజ, పాలాభిషేకం, పుష్పాభిషేకం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి →

గోడ కూలి మూడు మేకల మృతి



కళ్యాణదుర్గం టౌన్: పట్టణంలోని మారెంపల్లి కాలనీలో సన్నప్ప అనే రైతు ఇంటి వద్ద గోడ కూలి మూడు మేకలు మృతి చెందాయి. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి పక్కనున్న మేకలపై పడడంతో మూడు మేకలు మృతిచెందగా, మరో రెండు మేకలకు కాళ్లు విరిగాయి. దీంతో బాధిత రైతు సన్నప్ప తనకు రూ.15వేల నష్టం వాటిల్లిందని వాపోయారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

← *గోడ కూలడంతో మృతిచెందిన మేకలు*

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



బ్రహ్మసముద్రం: మండలలోని వంకతండా గ్రామంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో 36ఇళ్ల నిర్మాణానికి శనివారం భూమిపూజను నిర్వహించారు. ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఎకాలజి ఏడీ భాస్కర్‌బాబుల చేతుల మీదుగా భూమిపూజ చేశారు. పేదలకు పక్కా గృహాలను నిర్మించడంలో ఆర్డీటీ తనవంతు కృషిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూజలు చేసి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏటీఎల్ శ్రీనివాసులు, సిబ్బంది, పీఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం →

ఇన్‌పుట్ సబ్సిడీ కోసం

రైతుల ఆరాటం

కుందుర్పి: ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతన్నలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం మాత్రం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరుచేశామని ప్రకటించింది. రైతులు తమ ఖాతాల్లో జమ అయిందేమో చూసుకోవడానికి బ్యాంకుల వద్దకు పరుగులు తీస్తున్నారు. బ్యాంకు అధికారులు మాత్రం ఖాతాల్లోకి జమకాలేదని వెనక్కి పంపుతున్నారని పలువురు రైతులు లక్ష్మణమూర్తి, హనుమంతరాయుడు, తదితరులు వాపోయారు. వ్యవసాయాధికారుల వద్దకు వెళ్లి చూసుకోవాలని బ్యాంకు అధికారులు చెప్పడంతో వెనుదిరుగుతున్నారు. వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి తమ ఖాతాల్లోకి జమకాలేదని బ్యాంకు అధికారులు వెనక్కి పంపుతున్నారని వ్యవసాయ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇలా రైతులను బ్యాంకులు, కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణ బీమా సొమ్మును అందించకుండా ఆన్‌లైన్ పనిచేయడం లేదని బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ తో వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలనుకున్న రైతులకు నిరాశ మిగులుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణ బీమాను అందించాలని కోరుతున్నారు.

వర్షం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు

కంబదూరు: వర్షం కురవాలంటూ స్థానిక రామప్ప కొండలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని జెల్లిపల్లికి చెందిన యువకులు, చిన్నారులు, పెద్దలు గ్రామం నుంచి తరలివెళ్లి రామప్ప కొండలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసారైనా వర్షాలు సక్రమంగా కురవాలని, పాడి పంటలతో గ్రామాలన్నీ సస్యశ్యామలం కావాలంటూ భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

ఎస్.రాయాపురంలో ఘనంగా జ్యోతుల ఉత్సవం

గుడిబండ: మండలపరిధిలోని ఎస్.రాయాపురం, కల్లురొ ప్పం, కొంకల్లు, కురబరపల్లి గ్రామాలలో వెలసిన ఆంజనే యస్వామికి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. ఆంజనేయస్వామిని ప్రత్యేక పూలతో అలంకరించి ఆకుపూజ, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్ర మాన్ని ఆయా గ్రామాలలో నిర్వహించారు. అనేక మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

గురుకుల సీట్లు కేటాయిస్తాం

గుడిబండ: మండల కేంద్రమైన గుడిబండ బీసీ బాలుర వసతి గృహంలో చదివే విద్యార్థులు, మడకశిర బీసీ బాలికల హాస్టల్లో చదివే విద్యార్థినులకు ఏపీగురు కుల పాఠశాలలో సీట్లు కేటాయిస్తామని జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి తెలిపారు. గుడి బండ బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు, బా లికలకు సీట్లు లేవని కొంత మంది అపో హాలు సృష్టిస్తున్నారని, వారి మాటలు విద్యా ర్థుల నమ్మవద్దని సూచించారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

మడకశిర రూరల్: మొక్కల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ అని సర్పంచు పుట్టమ్మ, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ తెలి పారు. శనివారం మెళవాయి పంచాయతీ కాకలకొండలో డీఆర్‌డబ్ల్యుఎంఏ శాఖ ఆధ్వర్యం లో మొక్కల పెంపకం చేపట్టారు. వర్షాలు బాగా వస్తుండడంతో ప్రతి ఒక్కరు మొక్క లు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. వారి వెంట డ్వామా అధికారి అనిల్, శ్రీదేవి, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర

అమరాపురం : స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్రపోషించిన ఘనత అఖిల భారత విద్యార్థి సమాఖ్యకే దక్కిందని మాజీ తాలూకా ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి నారాయణ, తాలూకా కార్యదర్శి శంకర్ పే ర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గురు కుల పాఠశాల ఆవరణలో శనివారం ఘ నంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకు న్నా రు. వారు మాట్లాడుతూ 1936లోఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో రాజధానిలో బెనరస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవిం చిందన్నారు. చదువు-పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో ముందు కెళ్తున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కుంచిటిగ వక్కలిగల సమావేశం

అగళి: మండల కేంద్రంలోని పాత బీసీ హాస్టల్‌భవనంలో వక్కలిగల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు వక్కలిగ సంఘం నాయకులు జేసీబీ నటరాజ్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వక్కలిగ కులస్థులు తప్పని సరిగా హాజరు కావాలని, ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు.

జగన్‌ను అరెస్టు చేయాలి

టీఎన్ఎస్ఎఫ్

మడకశిర అర్బన్: రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడిపై అను చిత, వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అరెస్టుచే యాలని టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు వెంకటర మణ, ప్రధాన కార్యదర్శి జీ.రంగస్వామి యాదవ్, మంజునాథ్‌యాదవ్, నాగరాజులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రశాంతతను చెడగొట్టేందుకే జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి

- ఇటీవల కురిసిన వర్షాలకు నిండిన కుంటలు - సాగుకు సమాయత్తం అవుతున్న రైతన్నలు


పంట సాగుకు సిద్ధం చేసిన భూమి

మడకశిర: ఖరీఫ్‌లో వేరుశనగ సాగుకు గడువు ము గియ డంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మొ గ్గుచూ పుతున్నారు. నియోజకవర్గంలో ఖరీఫ్‌లో 52వేల హెక్టార్లలో రైతులు వేరుశనగతో పాటు ఇతర పంటలు సాగు చేయాల్సి ఉంది. వర్షాభావం కారణంగా నియోజకవర్గంలోని ఐదు మం డలాల్లో 26వేల హెక్టార్లలో రైతులు వేరుశనగతో పాటు ఇతర పంటలు సాగుచేశారు. అగళి మండలంలో 3738 హెక్టార్లు, అమరాపురం మండలంలో 12137 హెక్టార్లు, గుడిబండ మం డలంలో 7653 హెక్టార్లు, మడకశిర మండ లంలో 5857 హె క్టార్లు, రొళ్ల మండంలో 3615 హెక్టార్లలో పం టలు సాగ య్యాయి. 25వేల హెక్టార్లు వర్షాభావం కారణంగా పంటలు సాగుచేయలేకపోయారు. గత రెండుమూడు రోజు లుగా నియోజకవర్గంలో ఓ మోస్తారు వర్షాలు పడుతుం డడం తో పలు చోట్ల చెక్‌డ్యాంలు, చెరువులకు నీరు చేరాయి. రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకునేందుకు సన్నద్ధమవుతు న్నారు. అయితే ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించి నేటికి విత్తనాలు సరఫరా కాలేదు. వేరుశనగ సాగుచేయని భూ ముల్లో కూడా ప్రత్యామ్నాయ పంటలు వరి, జొన్న, రాగి తది తర పంటలు సాగుచేసుకునేందుకు వీలుందని రైతన్నలు పే ర్కొంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు త్వరితగతిన అందించాలని కోరారు.

కన్నుల పండువగా శ్రావణమాస పూజలు


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి, శనీశ్వరుడు, మిట్టబండ ఆంజనేయస్వామి

మడకశిర టౌన్: శ్రావణమాసం పురస్కరించుకుని శ్రావణశనివారం కావడంతో పట్టణంలోని అన్నిదేవాలయాల్లో శ్రావణ మాస పూజలు కన్నుల పండువగా నిర్వహించారు. ప ట్టణ సమీపంలోని మిట్టబండ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి ఆకు పూజ, విశేష అలంకరణ, భక్తిశ్రద్ధలతో పూ జా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అభయాంజ నేయస్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష అలంకరణ, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు ని ర్వహించారు. చంద్ర మౌళే శ్వరస్వామి, షిర్డిసాయినాథుడు, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

అగళి: మండలంలోని ఆలూడి, కోడిపల్లి, హెచ్‌డీహళ్లి, అగళి ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణమాసం సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఆకుపూ జలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిం చారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

రొళ్ల: మండలంలో శనివారం ఘనంగా శ్రావణమాస పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ నిమహాత్మదేవాలయం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహిం చారు. శనిమహాత్మునికి మహిళలుభక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

మడకశిర అర్బన్: శ్రావణమాస మూడో శనివారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కోట వెంకటేశ్వరస్వామికి తిరు మాంజనసేవ, ఉయ్యాలసేవ వంటి పూజాకార్యక్ర మాలను నిర్వహించారు. ఉదయాన్నేస్వామిని వివిధ పూలతో విశేష అలంకరించి సుప్రభాతసేవ, అభిషేకం, పంచామృత భిషేకం వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా నాల్గవ శనివారం శనిత్రయోదశిని పురస్కరించుకుని నవగ్రహపూజ, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రవికుమార్ భట్టార్ తెలిపారు.

అమరాపురం : మండల కేంద్రంలోని శనీశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ శనివారం పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గం టలకుస్వామి వారికి అభిషేకం, నవగ్రహపూజ, పంచామృతా భిషేకం, తైలాభిషేకం చేశారు. శ్రావణమాసం సందర్భంగా తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. మం డలంలోని మద్దనకుంట, హేమావతి, వలస,దేవగానపల్లి, ఆల దపల్లి, కే.శివరం, నిడ్రగట్ట తదితర గ్రామాలలోని ఆలయాల్లో పూజలు చేశారు.

రికార్డులు లేని వాహనాలు నడిపితే చర్యలు


వాహన రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ లింగన్న

మడకశిర అర్బన్: రికార్డులు లేని వాహనాలను నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ కేఎం లింగన్న తెలిపారు. శనివారం పట్టణంలోని హిందూపురం రోడ్డులో వాహనాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆటోలు, ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా వాహనాలకు రికార్డులు కలిగి ఉండాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ఆటోల డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తూ ప్రమాదాలకు కారణమైతే అలాంటి ఆటోలను సీజ్ చే సి కేసులు నమోదుచేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వాహనదారులు వాహనాన్ని అమ్మిన వెంటనే వాహనం రికా ర్డులను అందజేయాలన్నారు. రికార్డులు అందజేయక వాహనం ప్రమాదానికి గురైతే వాహనం అమ్మిన యజమానిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వాహనాలను లైసెన్స్‌లేని వారికి, డ్రైవింగ్‌రాని వారికి, పిల్లలకు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే వాహనయజమానిపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకో నున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌నిబంధనలు పాటిం చాలని సూచించారు. ఎస్ఐ వెంట సిబ్బంది ఉన్నారు.

ఆర్ఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ

అమరాపురం : చైనా వస్తువులను వెంటనే బహిష్క రించాలని కోరుతూ ఆర్ఎస్ఎఫ్ కార్యకర్తలు శనివారం సైకిల్ ర్యాలీనిర్వహించారు. ఆర్ఎస్ఎఫ్ కార్యకర్తలు లింగేష్, నాగ భూషణం, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ పాకి స్థాన్ వంటి తీవ్రవాద దేశాన్ని చైనా ప్రోత్సహిస్తోందని దీనికి నిరసనగా చైనా వస్తువులను బహి ష్కరించాలన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని దృష్టిలో ఉంచుకుని స్వదేశీ వస్తువులను వాడాల న్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఏర్పాటు


నూతనంగా ఎంపికైన బీసీ విద్యార్థి సంఘం నాయకులు

మడకశిర టౌన్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం బీసీ విద్యార్థి నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేష్‌గౌడు తెలిపారు. శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బీసీ విద్యార్థి సంఘం నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. అధ్యక్షులుగా ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా టీ.మారుతీతోపాటు కమిటీ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్‌కుమార్,మారుతీ, మంజుయాదవ్, గోవిందరాజు, రమేష్ తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా సీఎం సిద్దరామయ్య జన్మదినం

పావగడ: కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య జన్మదిన వేడుకలను పావగడ యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 11 గంటలకు కనుంపల్లి గేట్ వద్ద ఉన్న శ్రీ సాయివృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కర్నాటక రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య మరెన్నో జన్మదినవేడుకలు జరుపుకుని ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మానం శశికిరణ్ తెలిపారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, రోటరీ అధ్యక్షుడు గొర్తినాగరాజు, యజమాన నాగేంద్రబాబు, మారుతీ, పవన్, లోకేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

చవితికి సిద్ధమవుతున్న గణపయ్యలు

అమరాపురం : మండల కేంద్రమైన అమరాపురంలో ఈ నెల 25న నిర్వహించే వినాయక చవితి వేడుకలకు గణప య్యలు సిద్ధమయ్యాయి. గణపయ్యల తయారీదారులు ఇప్ప టికే వివిధ రకాల గణపయ్య విగ్రహాలను సిద్ధం చేసి అ మ్మ కానికి ఉంచారు. ఈ యేడు గణప య్యల కు డిమాండు తగ్గిం ది. వర్షాలు సమృద్ధిగా కురవకపో వడంతో పంటలు సాగుచే యక తీవ్ర ఇబ్బందు లెదుర్కొం టుండడంతో వినాయక విగ్రహాలను కొనేందుకు యువత ఆసక్తి చూపడం లేదు.

చెరువులకు తూములు వేయండి

మడకశిర రూరల్: ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో చెరువులకునీరుచేరుతున్నాయని, అయితే తూములు వేయకపోవడంతో నీరు వృధాగా బయటకు వెళ్తున్నాయని, ఆయకట్టు రైతులు వాపోతు న్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కల్లుమర్రి, దయ్యాలపల్లి, ఉప్పిడిపల్లి, అగ్రంపల్లి చెరువులకు నీరు చేరాయి. అయితే తూములు వేయకపోవడంతో చెరువులలోకి వచ్చిన నీరు వృధాగా తూముల గుండా వెళ్తున్నట్లు తెలిపారు.

పర్యావరణ అభివృద్ధికి గ్రామ సభలు

మడకశిర రూరల్: పర్యావరణ పరిరక్షణ అభివృద్ధికి గ్రామ కమిటీలు ఏర్పాటుచేస్తున్నట్లు ఆర్డీటీ ఆర్డీ క్రిష్ణవేణి, ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం ఆర్.అనంతపురం ఆర్డీటీ కార్యాలయంలో పర్యావరణ అభివృద్ధి కమిటీ ఏర్పాటుచేసి వారికి అవగాహన కల్పించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజలాలు అడుగం టిపోవడం, పచ్చదనం పరిరక్షణకు ఈ కమిటీలు పనిచే స్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎకాలజీ ఎస్‌టీఎల్ హరివే ద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ

పెనుకొండ : ఆధ్యాత్మిక ప్రచార పరిశోధనా సంస్థ సత్యసేవక్ భిక్షమయ్య గురూజీ ఆధ్వర్యంలో కోటయ్య గురూజీ, రత్నమ్మ మాతాజీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి పెనుకొండలో ఉచిత ధ్యాన, యోగ, వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం సుధాకరగుప్త తెలిపారు. స్థానిక వెంకటరమణ కళ్యాణ మండపంలో ఆదివారం కళ్యాణ పరిచయ కార్యక్రమం, సోమవారం నుంచి ఉదయం 5నుంచి7వరకు సాయంత్రం 6నుంచి 8వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యానికి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ప్రతి ఒక్కరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తుపాకీ లైసెన్స్ రెన్యువల్ చేసుకోండి

పెనుకొండ టౌన్ : పెనుకొండలో తుపాకులున్నవారు లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలని ఎస్ఐ జనార్దన్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 42మంది చిన్న చిన్న తుపాకులున్నవారితో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ తన వద్ద ఉన్న గన్ను వివరాలను వెల్లడించి వాటికి సంబంధించిన పత్రాలతో రెన్యువల్ చేసుకోవాల న్నారు. అసాంఘిక కార్యకలాపాల కోసం బయటకు తీసిన చర్యలు తప్పవన్నారు.

పట్టురాయితీ కోసం చేనేతల ఆందోళన

- న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే పార్థసారథికి వినతి

సోమందేపల్లి : ఎన్నో సంవత్సరాలుగా చేనేతపై ఆధారపడి జీవిస్తున్న తమకు ప్రస్తుతం పట్టురాయితీ అందకుండా జాబితాలో పేర్లు తొలగించాలని పలువురు కార్మికులు ఆందోళన చేపట్టారు. శనివారం స్థానిక పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయం వద్ద చేనేత కార్మికులకు సంబంధించి రెండు నెలలకు సంబంధించిన పట్టురాయితీ అందించేందుకు దరఖాస్తులు స్వీకరించారు. అయితే ఈ విషయాన్ని గమనించిన పలువురు కార్మికులు దరఖాస్తులు ఇవ్వ డాన్ని అడ్డుకున్నారు. ఇటీవల 400మంది కార్మికుల పేర్లను తొలగించారని వాటిని తిరిగి చేర్చేంతవరకు రాయితీ సొమ్మును ఎవరికీ ఇవ్వరాదని బైఠాయించారు. అదే సమయంలో సోమందేపల్లికి ఎమ్మెల్యే వచ్చాడన్న సమాచారంతో కార్మికులు ర్యాలీగా వెళ్లి మండల ఎరిషత్ కార్యాలయంవద్ద ఉన్న ఎమ్మెల్యే బీకేకు సమస్యను వివరించారు. తొలగించిన వారందరికీ రాయితీ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రెవెన్యూ, సిరికల్చర్ అధికారులను పిలిపించి వారితో మాట్లాడారు. అర్హులైన కార్మికులతో ఈనెల 16లోపు రాయితీ సొమ్మును అందించాలని సూచించడంతో కార్మికులు వెనుతిరిగారు. కార్మికులను జాబితా నుంచి తొలగించడంతో ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, సీఐ టీయూ నాయకులు హనుమయ్య, బాలస్వామి, లక్ష్మీనారాయణ, ఆగ్రహం వ్యక్తం చేశారు.


పట్టురాయితీపై ఎమ్మెల్యేకు వివరిస్తున్న కార్మికులు

సీఐటీయూ నూతన కార్యవర్గం ఎంపిక

రొద్దం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనిశం సీఐటీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశానికి నూరుల్లా అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, డివిజన్ అధ్యక్షుడు గంగాధర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడిగా నూరుల్లా, ప్రధాన కార్యదర్శి ఎంవీ రమణ, ఉపాధ్యక్షులు జలనాగవేణి, తదితరులతో పాటు 20మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, హమాలీ యూనియన్, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, గ్రామ పంచాయతీ వర్కర్లు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగి నాగరాజు ఆకస్మిక మృతి


నివాళులర్పిస్తున్న సర్పంచ్ అశ్వర్థనారాయణ

పెనుకొండ : పెనుకొండ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న చిరుద్యోగి నాగరాజు (48)గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందా డు. శనివారం ఉదయం విధినిర్వహణలో ఉ న్న ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో బంధువులు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సర్పంచ్ అశ్వర్థనారాయణ, ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి అశ్వర్థప్ప, కార్యాలయం సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పిం చారు. అంత్యక్రియలకు తక్షణ సాయంగా రూ.5 వేలును మృతుని భార్య జయమ్మకు అందజే శారు. చంద్రన్న బీమా పథకం కింద ఐకెపి ఏపీఎం రవిచంద్రరాజు రూ.5వేలు అందజేశారు.

సీమ అస్తిత్వం చాటే కవిత్వం రావాలి

- పుస్తకావిష్కరణ సభలో కవుల అభిప్రాయాలు


పుస్తకావిష్కరణ చేస్తున్న కవులు, రచయితలు


యువకవిని సన్మానిస్తున్న దృశ్యం

పెనుకొండ : సీమ అసిస్తత్వం, సంస్కృతిని చాటే కవిత్వం రావాలని పలువురు కవులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాల ఫెర్రర్ ఆడిటోరియంలో పెనుకొండకు చెందిన యువకవి యామలపల్లి నర్సిరెడ్డి రచించిన ఒరపోత్తు, మన్నెమాతరం కవితా సంపుటి ఆవిష్కరణసభకు జాబిలి జయ చంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరిక్రిష్ణ, మన్నేమాతరం కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. సీమ అస్తిత్వాన్ని, సంస్కృ తిని చాటే కవిత్వం రావాలన్నారు. ప్రముఖ కవి విమర్శకుడు కొండ్రెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ఒరపోత్తు కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. జాబిలి చాంద్‌బాషా మాట్లాడుతూ కవి నర్సిరెడ్డి రైతుల కవిత్వాన్ని కళ్లకు కట్టినట్లు వివరించాడన్నారు. కార్యక్ర మంలో కవులు సడ్లపల్లి చిదంబర్‌రెడ్డి, కోనాపురం ఈశ్వరయ్య, దేవిశెట్టి రామన్న, శాంతినికేతన్ కరస్పాండెంట్ రమణారెడ్డి, కోగిర జయచంద్ర, పుర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు. యువ కవిని పుర ప్రముఖులు సత్కరించారు.

ఆటో బోల్తా - ముగ్గురికి గాయాలు

గోరంట్ల రూరల్ : మండలంలోని కదిరి రహదారిలో తిప్పరాజుపల్లి సమీపంలో మారెమ్మ గుడివద్ద శనివారం ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తాపడగా ముగ్గురు తీవ్రగాయాలపాలయ్యారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లికి చెందిన రామిరెడ్డి, జక్కసముద్రంకు చెందిన నర్సింహులు, డ్రైవర్ వెంకటేశులు ప్రమాదంలో గాయపడగా గోరంట్ల ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. డ్రైవర్ వెంకటేశ్ స్వల్పంగా గాయపడగా మిగిలిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో 108ద్వారా పుట్టపర్తి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుట్టగొడుగుల పెంపకంతో ఆర్థికాభివృద్ధి


మెలకువలు నేర్పుతున్న శిక్షకుడు భాస్కర్

పెనుకొండ : పుట్టగొడుగుల పెంపకంతో మహిళల ఆర్థిక స్వావలంబన సాధించవ్చని సమత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక సంస్థ కార్యాలయంలో మహిళలకు , యువకులకు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు భాస్కర్ మాట్లాడుతూ పుట్టగొడుగులు గర్భిణీలకు ఇది మంచి పౌష్టికాహార మన్నారు. మలబద్ధకం, చక్కెరవ్యాధికి ఎంతో ఉపయోగ కరమన్నారు. పుట్టగొడులు పెంపకంలో మార్కెటింగ్ సౌకర్యం, ఎరువుల వాడకం మొదలైన వాటిపై వివరించారు. ఈ పరిశ్రమను ఇంటివద్దే ఉంచి సులభంగా పెంపకం చేయడంవల్ల ఆర్థికపరంగా ఎంతో అభివృద్ధి చేయవచ్చు న్నారు. ప్రతినెలా రెండో శనివారం వీటిపెంపకంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పుట్టగొడుగుల పెంపకంపై మెళుకువలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎ వెంకటేశులు, కె.వెంకటేశులు, సాయిప్రసాద్, సోమశేఖర్, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

పెనుకొండ : స్థానిక సత్యసాయి సేవాసమితి, ఆర్యవైశ్య సేవాసమితి ఆధ్వర్యంలో నారాయణసేవ కార్యక్రమంలో భాగంగా పేదలకు అన్నదానం చేపట్టారు. శనివారం భజన మండలి సభ్యులు శంకరప్ప, సూర్యనారాయణ, పార్వతమ్మ, తదితరుల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని అశ్వర్థకట్టవద్ద పేదలకు అన్నదానం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు, పంచిపెట్టారు.

శ్రావణమాస భిక్షకులు

పెనుకొండ : శ్రావణమాసం ప్రతి శనివారం బ్రాహ్మణ కుటుంబంలోని చిన్న పిల్లలు వీధిలోని బ్రాహ్మణ కుటుంబాలకు వెళ్లి భిక్షాటన చేయడం ఆనవాయితీ. భిక్షాటన ద్వారా వచ్చిన బియ్యం, బెల్లంతో మాసం ఆఖరిలో వాటితో పాయసం చేసి తినడం ఈ మాసం ప్రత్యేకత. ఇలా చేయడంవల్ల ఆ కుటుంబం సుఖశాంతులతో ఆరోగ్యంగా ఆనందంగా జీవిస్తారన్న అపార నమ్మకం.

ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే చర్యలు

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. శనివారం వ్యాపారులు, తోపుబండ్ల వ్యాపారులకు, ప్రజలకు ట్రాఫిక్ సమస్యపై అవగాహన కల్పించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండండి


విద్యార్థులతో అటవీశాఖ, ఎక్సైజ్‌శాఖ అధికారులు

పెనుకొండ : విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎక్సైజ్ సీఐ రేవతి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.వీటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థుల్లో ఉందన్నారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో అటవీశాఖ, ఎక్సైజ్‌శాఖ సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీధర్, జబీవుల్లా, రేంజర్ మురళీధర్, రామక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేయసి కోసం..

ఆమె సోదరుడు,తల్లిపై ప్రియుడిదాడి వివరించిన పోలీసులు

గోరంట్ల రూరల్ : మాజీ ప్రేయసి తన మాట వినలేదని తన దారిలోకి తీసుకోవడానికి ప్రియుడు తన అనుచరులతో కలిసి ప్రేయసి సోదరుడు, ఆమె తల్లిపై కొడవలితో దాడిచేసి గాయపరిచారు. గోరంట్ల మండలం కమ్మలవాండ్లపల్లికి చెందిన సుధాకర్‌ను శుక్రవారం రాత్రి కొందరు కొడవళ్లతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. పోలీసుల సమాచారం మేరకు కమ్మలవాండ్లపల్లి సు జాతను రెండేళ్ల క్రితం భర్త వదిలేయడంతో తల్లి ఆదిలక్ష్మమ్మతోపాటు నివసిస్తోంది. కొంతకాలం క్రితం సుజాత కూలి పనికోసం బెంగళూరు వెళ్లగా గోరంట్ల మండలం గుమ్మ య్యగారిపల్లికి చెందిన సోము అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి ఇరువురు సహజీవనం చేశారు. అతని ప్రవర్తన, అలవాట్లు నచ్చకపోవడంతో ఇటీవల ఆమె వదిలేసి పుట్టినిల్లు చేరింది. ఆమెపై ఆశచావని సోము ఆమె తల్లి ఆదిలక్ష్మీ, సోదరుడు సుధాకర్‌తో పలుమార్లు ప్రస్తావించారు. నీతో రావడానికి సుజాత ఇష్టపడటం లేదని నీ ప్రయత్నాలు మానుకోవాల్సిందిగా వారు తేల్చిచెప్పారు. దీంతో వారిద్దరిపై కక్షగట్టి దాడిచేసి అడ్డు తొలగించుకుంటే ప్రియురాలు చెంతకు వస్తుందని సోము పథకం వేసి నట్లు తెలిపారు. గుమ్మయ్యగారిపల్లికి చెందిన శీను, భాస్కర్ అనే వ్యక్తులను వెంటబెట్టుకుని ఆమె ఇంటిపై దాడిజరిపారు. సుధా కర్ మంచంపై పడుకుని టీవీ చూస్తుండగా విచక్షణారహితంగా కొడవలితో నరి కారు. అడ్డువచ్చిన సుజాతను సైతం కొట్టగా ఆమె కంటికి గాయమైంది. చుట్టుపక్కలవారు రావడంతో ముగ్గురు పరారయ్యారని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గాయపడ్డ సుధాకర్ పరిస్థితి విషమంగా ఉండటంతో హిందూపురం నుంచి అనంతపురంకు తరలించారు. పుట్టపర్తి రూరల్ సీఐ రవికుమార్, గ్రామానికి వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తూ సుజాతను విచారించారు. పరారైన నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


సంఘటనా స్థలంలో విచారిస్తున్న సీఐ రవికుమార్

ఇళ్లులేని 640మంది గుర్తింపు

గోరంట్ల రూరల్ : మండల వ్యాప్తంగా 16గ్రామ పంచాయతీల్లో మొత్తం 680మందిని ఇళ్లులేనివారిగా గుర్తిస్తూ హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన సాధికార సర్వే మేరకు రూ.5010మంది ఇళ్లులేని లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించారు. ఈ జాబితా మేరకు ప్రభుత్వం పంచా యతీలవారీగా గ్రామసభలు నిర్వహిస్తూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి 640మందిని అర్హులుగా గుర్తించారు. మిగిలిన 4330 మందిని అనర్హులుగా పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా 702 కొత్తగా ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఏఈ తెలిపారు.

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

పుట్టపర్తి: సత్యసాయి ధ్యానమండలి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఉచితంగా ధ్యాన, వైద్య, యోగా శిక్షణను నిర్వహిస్తున్నట్లు శిక్షకులు వెంకటరమణ గురూజీ పేర్కొన్నారు. మొదటి రోజు సాయంత్రం 6 గంటలకు స్థానిక చిత్రావతిలోని శ్రీసత్యసాయి సేవాసదన్‌లో శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. సోమవారం నుంచి ప్రతిరోజూ ఉదయం 5-7.30, సాయంత్రం 6-8.30 గంటల వరకు రెండు బృందాలుగా శిక్షణ ఇస్తామన్నారు. బీపీ,షుగర్ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఘనంగా దండుమారెమ్మ గ్రామోత్సవం



దండుమారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ఓబుళదేవరచెరువు : దండుమారెమ్మ దీవించమ్మా.. మా పంటలను కాపాడమ్మా అంటూ భక్తులు దండుమారెమ్మను వేడుకున్నారు. శనివారం మండలంలోని తుమ్మలకుంట్లపల్లి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో దండుమారెమ్మ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు దండుమారెమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు తుమ్మలకుంట్లపల్లి గ్రామంలో బయలుదేరిన దండుమారెమ్మ గ్రామోత్సవం సాయంత్రం పొద్దు పోయే వరకు చుట్టుప్రక్కల పల్లె ప్రాంతాలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. ఈ నెల 13 నుంచి 16 వ వరకు దండుమారెమ్మ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆగమశాస్త్ర రీతిలో అమ్మవారి విగ్రహం , ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. 14 న యాగశాల ప్రవేశం, గణపతిహోమం, వాస్తు హోమం, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం, రుద్రాహోమం, 15 న చండీహోమం, యాగశాల ప్రవేశ పూజలు, 16 న మారెమ్మ దేవత విగ్రహ ప్రాణప్రతిష్ఠ, పూర్ణకుంభ దర్శనం, సర్వదర్శన పూజలు నిర్వహిస్తారు. 13 నుంచి 15 వ తేది వరకు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

జోరుగా పారిశుధ్యం పనులు



గ్రామంలో పారిశుధ్యం పనులు చేయిస్తున్న ఎంపీడీఓ నాగరాజు

ఓబుళదేవరచెరువు : సల్లావాండ్లపల్లిలో జ్వరాలు, నొప్పులతో ప్రజలు బాధపడుతున్నారు. వీటికి తోడు పారిశుధ్యం లోపించడంతో ఎంపీడీఓ కావలినాగరాజు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుధ్యం పనులను స్వయంగా పర్యవేక్షించి చేపడుతున్నారు. అందులో భాగంగా మురికి గుంతల్లో బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లించడం, అపరిశుభ్రత వల్ల జరిగే పరిణామాలను ప్రజలకు వివరిస్తూ వాటి పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు పంచాయతీ కార్యదర్శి ఎంవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరం



క్రీడా కారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ సత్యనారాయణ

ఓబుళదేవరచెరువు : క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని ఎస్ఐ ఎస్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఆగస్టు 15 సందర్భంగా స్థానిక మస్తాన్, విజ్ఞాన్ పాఠశాలల్లో నిర్వహి స్తున్న వాలీబాల్ పోటీలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రధానంగా వాలీబాల్, ఇతర క్రీడలలో రాణించిన విద్యార్థులకు క్రీడా కోటా క్రింద ఉద్యో గాలు పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. అంతకు ముందు వాలీబాల్ జట్టుతో ఆయన పరిచయం చేసుకు న్నారు. కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ మస్తాన్, పాఠశాల సిబ్బంది ముస్తఫా, శీన, అబ్దుల్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఫలితాల్లో ఆదర్శంగా నిలవాలి

ఆదర్శ పాఠశాలలో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



నృత్యం చేస్తున్న కృష్ణలాస్య



మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె

పుట్టపర్తిరూరల్: జగరాజుపల్లి ఆదర్శ పాఠశా లలో రూ.1.43 కోట్లతో నిర్మించిన బాలికల వసతిగృహాన్ని శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘు నాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల విద్యార్థిను లు బాగా చదివి ఫలితాల్లో ఆదర్శంగా నిలవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం విద్య కోసం కోట్లరూపాయలు కోట్లరూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ చలపతి, వైస్ ఎంపీపీ బొమ్మయ్య, జగరాజుపల్లి స ర్పంచ్ సల్లపురప్ప, రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్, మాజీ కన్వీనర్ ఆంజనేయులు, కోఆప్షన్ అత్తర్ బాషా, రాచువారిపల్లి కేశవ, వెంకట గారిపల్లి పుల్లప్ప, పెడబల్లి శ్రీరాంనాయక్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, చెన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జగన్ రాజకీయ అజ్ఞాని

ప్రతిపక్ష నేత వైఎస్. జగన్మోహన్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని అని, మాజీమంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునా థరెడ్డి పేర్కొన్నారు. శని వారం ఆదర్శపాఠశాల వసతి గృహాన్ని ప్రారంభించిన అనంత రం పల్లె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబును విమర్శించ డం శోచనీయమన్నారు. 11 కేసు ల్లో ముద్దాయిగా ఉన్న జగన్, తన తండ్రి వయస్సుడైన సీఎం చంద్రబాబును అసభ్యకర పదజాలంతో దూషించడం సి గ్గు చేటన్నారు. ప్రవర్తన మార్చు కోకపోతే 2019 ఎన్నికల్లో వైసీపీ గల్లంతుకావడం ఖాయమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మనందరికీ పార్టీనే సుప్రీం అని, పార్టీకి క్రమశిక్షణగా పని చేస్తూ ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథ రెడ్డి సూచించారు. శనివారం స్థాని క పార్టీ కార్యాలయంలో నియో జక వర్గ స్థాయి పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఉన్నప్పుడే మనకు అన్ని విధా లా గౌరవం, మర్యాదలు ఉంటా యని, పార్టీకి పనిచేసిన వారికి ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందన్నా రు. ఈసందర్భంగా ఆయనకు ఓంశాంతి ప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో ఆ పార్టీ నాయకులు ఆదినారాయణరెడ్డి, శ్రీరామిరెడ్డి, రామాంజినేయులు, ఆంజనేయులు, దామోదరనాయుడు, వెం కటనారాయణరెడ్డి, శ్రీరాం నాయక్, గూడూరు ఓబిలేశు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను తీర్చండి



సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న మహిళలు

పుట్టపర్తిరూరల్:తాగునీటి సమస్యను తీర్చాలంటూ మండలంలోని జగరాజుపల్లికి చెందిన మహిళలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి వద్ద శనివారం మొర పెట్టుకున్నారు. శనివారం జగరాజుపల్లికి చెందిన మహిళలు పెద్దఎత్తున ఎమ్మెల్యేను కలిశారు. ఇబ్బందులు పడుతు న్నట్లు, తమ సమస్యను తీర్చాలని ఎమ్మెల్యేకు మొరపె ట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే..వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

కొత్తచెరువు: జాతీయ సేవాపథకంలో భాగంగా శివసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదాన కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కేంద్రం ఆవరణలో గల ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించారు. రోగులకు ఆహ్లాదకరంగా వాతావరణం ఉండేలా తరచూ శుభ్రం చేస్తుండాలని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు గోవిందు, జనార్ధన్, శివసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గడపర్తి ఆదిశేషప్ప, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఆస్పత్రి కమిటీ ఛైర్మన్ వేణు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ, డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్ నరసింహులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రమదానంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

చినుకు పడితే..



చిత్తడి చిత్తడిగా ఉన్న కొండకమర్ల బస్టాండ్ ప్రాంతం

ఓబుళదేవరచెరువు : చినుకుపడితే చాలు బస్టాండ్ ప్రాంతం చిత్తడి చిత్తడిగా మారుతోంది. దీంతో కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోతోందని మేజర్ పంచాయతీ కొండకమర్ల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంతంలో గుంతలు ఉండటంతో ఆ ప్రాంతంలో నీరు నిలిచి వాహనాల రాకపోకలతో రహదారి చిత్తడి అవ్వడంతో పాటు వాహనాలు వెళ్ళే సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్న ఇళ్ళలోకి, దుకాణాల్లోకి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ ప్రాంతంలో సరైన రహదారి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పరిహారం ఇవ్వకపోతే ఎలా..?

ఓబుళదేవరచెరువు : గతయేడుకు సంబంధించి రైతులకు వాతావరణ బీమా మొత్తం విడుదల అయినా ఇంత వరకు రైతుల ఖాతాలలో జమకాలేదని ఇప్పటికైనా రైతుల ఇబ్బందులు గుర్తించి పరిహారాన్ని ఖాతాల్లో జమ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సున్నంపల్లి వెంకటరమణ , బీసీ జనసభ మండల అధ్యక్షుడు ఎంఎస్ షబ్బీర్ పేర్కొన్నారు. శనివారం వారు విలేక రులతో మాట్లాడుతూ ఇటీవల మండల కేంద్రానికి వచ్చిన వ్యవసాయ శాఖ జా యింట్ డైరెక్టర్ శ్రీరామమూర్తి మండలానికి వాతావరణ బీమా మంజూరు అయ్యిందని మొత్తం బ్యాంక్‌లకు కూడా పంపామని పేర్కొన్నారు. అయితే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో ఇంత వరకు వాతావరణ బీమా ఇవ్వలేదని రైతులు జేడీ దృష్టికి తీసుకెళ్ళగా అతను బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీరంగన్నతో మాట్లాడారన్నారు. అయితే దాదాపు పది రోజులు అవుతున్నా.. ఇంత వరకు రైతుల ఖాతాల్లో వాతావరణ బీమా జమకాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, బ్యాంక్ అధికారులు స్పందించి వాతావరణ బీమాను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జనసేన బలోపేతానికి కృషి

నల్లమాడ : గ్రామ స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జనసేన సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గ జనసేన సేవాదళ్ కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయిలో విస్తృత పరచడంలో భాగంగా గ్రామ, మండల కమిటీలను త్వరలో నియమిస్తామన్నారు.సమావేశంలో పార్టీ నాయకులు గణేష్, శ్రీనివాసులు, ప్రసన్న కుమార్, మనోజ్, ప్రేమ్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నల్లమాడ : మండల పరిధిలోని గోపేపల్లి వద్ద పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసి వారి నుండి రూ. 12,350/-లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గోపీ తెలిపారు. శనివారం విశ్వసనీయ వర్గాల నుండి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి దాడులు నిర్వహించగా వీరు పట్టుపడినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేశామని, నిందితులను కోర్టు ఎదుట హాజరు పెడతామని ఆయన తెలిపారు.

ఘనంగా ఏడు శనివారాల వ్రతం

అనంతపురం టౌన్ : శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శనివారం ఆర్ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, రాంనగర్‌లోని వెంకటేశ్వరాలయం, హౌసింగ్‌బోర్డులోని ఎంకటేశ్వర దేవాలయాల్లో ఏడు శనివారాల వ్రతాలను కనుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆరవ శనివారం ఆయా ఆలయాల్లో వేకువ జామునే వెంకటేశ్వరస్వామికి నిర్మాల్య విసర్జన గావించి, పంచామృతాభిషేకాలు, అర్చనలు, తోమాలసేవలు నిర్వహించి విశేష పూజాదికార్యక్రమాలు నిర్వహించారు.


స్మార్ట్ గ్రామంగా ఉద్దేహాళ్ ఎంపిక

బొమ్మనహాళ్ : జిల్లాలో స్మార్ట్ గ్రామంగా ఎంపికైన రెండు గ్రామాల్లో ఉద్దేహాళ్ స్మార్ట్ వార్డు, స్మార్ట్ గ్రామంగా ఎంపికైంది. రాష్ట్రవ్యాప్తంగా 28 గ్రామాలు ఎంపిక కాగా బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ గ్రామాన్ని ఎంపిక చేశారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత, ఇంటింటికీ నీటి సరఫరా, వీధి లైట్లు, మొక్కల పెంపకం నిర్వహించడం పట్ల ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ ఫౌండేషన్ అధికారులు ఉద్దేహాళ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రపతికి నివేదికలు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ ఫౌండేషన్ తరపున ఇంగ్లీష్ పత్రికలో కూడా ప్రచురితమైంది. స్మార్ట్ వార్డుగా గుర్తించేందుకు కృషి చేసిన మంత్రి కాలవ శ్రీనివాసులుకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు సర్పంచ్ మారుతీ ప్రసాద్ తెలిపారు.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదివారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : మధు : జయ జానకి నాయక
కేబీ ప్యాలెస్ : నేనే రాజు నేనే మంత్రి
ఎస్వీ సినిమాక్స్ : ఫిదా
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : తాజ్ : లై

మాంసం ధరలు

మాంసం (కిలో) : రూ. 340, చికెన్ (కిలో) : రూ. 140, చేపలు (కిలో): రూ. 150, కోడిగ్రుడ్లు(100) : రూ. 370

నంద్యాలలో టీడీపీ నాయకుల ప్రచారం



నంద్యాలలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు పూల నాగరాజు

రాయదుర్గం : నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో రాయదుర్గం ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున ఇప్పటికే మంత్రి కాలవ శ్రీనివాసులు మకాం వేసి ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు తోడుగా శనివారం నంద్యాలలోని 18వ వార్డులో గుమ్మఘట్ట జడ్పీటీసీ సభ్యుడు పూల నాగరాజు, పార్టీ పట్టణ కన్వీనర్ పసుపులేటి రాజు, కణేకల్లు నాయకులు వేలూరు మరియప్ప, శరబన గౌడ్, నజీర్, జిన్నాబాబులతో పాటు యువనాయకులు శివకుమార్ తదితరులు ప్రచారం చేస్తున్నారు.

ఘనంగా లైబ్రేరియన్స్ డే



రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పాఠకులు

రాయదుర్గం : పట్టణంలోని గ్రంథాలయంలో ఎస్ఆర్ రంగనాథన్ 125వ జయంతిని పురస్కరించుకుని లైబ్రేరియన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి తిరుపతమ్మ మాట్లాడుతూ మానవ జాతికి మౌలిక అవసరాల్లో గాలి, నీరు, ఆహారం, వసతి ఎంత అవసరమో విజ్ఞానం కూడా అంతే అవసరమన్నారు. రంగనాథన్ గ్రంథాలయాధికారిగా ఉంటూ గ్రంథాలయ శాస్త్ర ప్రొఫెసర్‌గా, రచయితగా, గ్రంథాలయ ఉద్యమ నాయకుడిగా వివిధ దశల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో సేవ చేశారని కొనియాడారు.

ఉపాధి హామీ పథకంలో తమ్ముళ్ల దోపిడీ

రాయదుర్గంటౌన్ : ఉపాధి హామీ పనులు, నీరు-చెట్టు పనుల్లో తెలుగు తమ్ముళ్లు దోపిడీకి పాల్పడుతున్నారని వైసీపీ సమన్వయకర్త కాపు రామచంద్రారెడ్డి విమర్శించారు. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల బృందం స్పష్టంగా బయటపెట్టిందన్నారు. కనీసం సంతకాలు లేకుండా ఎంబుక్‌లు రికార్డు చేయడం, బిల్లులు ఇవ్వడం వంటివి తనిఖీల్లో బయటపడిందన్నారు. అధికారులు స్పందించి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.





బొమ్మనహాళ్ వేంకటేశ్వరాలయంలో వ్రతం ఆచరిస్తున్న మహిళలు, రాయదుర్గంలో పల్లకీలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు, ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

భక్తిశ్రద్ధలతో ఏడు శనివారాల వ్రతం

బొమ్మనహాళ్ : మండల కేంద్రంలోని ప్రముఖ వెంకటేశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో ఏడు శనివారాల వ్రతాన్ని ఆచరించారు. ప్రధాన అర్చకులు వైద్యం శ్రీకృష్ణ కంఠీరవాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక దుస్తులు ధరించిన మహిళలు వ్రతాన్ని ఆచరించారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామివారికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేకాలంకరణ, పుష్పమాలాధారణ, ఆకుపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మహిళలచే వ్రతాన్ని ఆచరింపజేశారు. భక్తులకు, మహిళలకు ఏడు శనివారాల వ్రతం ఫలితాలను వివరించారు. పురాణం పఠించారు. అనంతరం మహామంగళహారతి, ప్రసాద వినియోగాలు, భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారికి దీపారాధన, ప్రత్యేక పూజలు, మహామంగళహారతి నిర్వహించారు.

రాయదుర్గంరూరల్‌లో : శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా మండలంలోని మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి, వడ్రవన్నూరు గ్రామ సమీపంలో వెలసిన అవులాపురం ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఆయా ఆలయాల్లో ఉదయాన్నే స్వామివారికి గంగపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకు పూజలు, వస్త్రాలంకరణ,పుష్పాలంకరణ తదితర పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం శనివారం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆయా ఆలయాల్లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

రాయదుర్గంటౌన్‌లో : పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డు చెక్‌పోస్టు వద్ద వెలసిన అభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 7 గంటలకు అభయాంజనేయస్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఆకుపూజలు చేశారు. అలాగే నవగ్రహాలకు తైలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రావణ శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

మిరప నారకు పెరిగిన డిమాండ్

బొమ్మనహాళ్ : హెచ్చెల్సీ ఆయకట్టు పరిధిలో మిరపనారకు డిమాండ్ పెరిగింది. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల్లోని హెచ్చెల్సీ ఆయకట్టులో అనేక మంది రైతులు మిరప సాగుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీ కాలువలకు నీరు విడుదల సమయం ఆసన్నం కావడంతో రైతులు అనేక మంది మిరపనారును తరలించేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధానంగా హెచ్చెల్సీ కాలువలకు నీరు విడుదలకు ముందుగా 45 రోజుల మిరపపైరును సిద్ధం చేసుకుంటారు. బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్, దేవగిరి, ఉంతకల్లు, కర్ణాటక బెంచికొట్టాల వద్ద ఎర్ర నేలలతో పాటు మంచినీరు సమృద్ధిగా ఉండటంతో కర్ణాటక, ఆంధ్ర హెచ్చెల్సీ ఆయకట్టు రైతులు మిరపనారులను పోసుకున్నారు. బ్యాడిగి, గంగావతి, రాయచూరు ప్రాంతాల నుంచి నాణ్యమైన మిరప విత్తనాలను సేకరించి రైతులు మిరప పైర్లను పెంచుతున్నారు. వారం వారం మిరప పైర్లలో కలుపులు తీసుకుని మందులు పిచికారి చేసి పొలాల్లో నాటేందుకు సిద్ధం చేశారు.



మిరపనారును తరలిస్తున్న రైతులు

బండూరులో పారిశుధ్య నిర్మూలన

బొమ్మనహాళ్ : మండలంలోని బండూరులో శనివారం వైద్య సిబ్బంది పారిశుధ్య నిర్మూలన, దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామం ఎస్సీ, బీసీ కాలనీల్లో పర్యటించి మురుగు కాలువల శుభ్రత, మురుగునీటి నివారణ, పారిశుధ్య నిర్మూలన కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ సభ్యులు వైద్య సిబ్బందితో మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్, వేస్ట్ ఆయిల్ చల్లారు. ఇళ్ల పరిసరాలు, కాలనీలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని హెల్త్ సూపర్‌వైజర్ బాబురాజు అన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.



కాలువలో ఆయిల్ బాల్స్ వేస్తున్న వైద్య సిబ్బంది

వృద్ధురాలికి తీవ్ర గాయాలు

కణేకల్లు : మండల కేంద్రంలోని సంజయ్‌నగర్‌కు చెందిన వీరమ్మ (80) అనే వృద్ధురాలు ద్విచక్రవాహనం నుంచి జారిపడి తీవ్రంగా గాయపడింది. వీరమ్మ తన మనవడైన శివరాజ్‌తో కలసి శనివారం ద్విచక్రవాహనంలో వెళుతుండగా మార్గమధ్యలో నల్లంపల్లి సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద వీరమ్మ జారి కింద పడింది. ఆమె తలకు తీవ్ర గాయం కాగా చేతులు, కాళ్లకు దెబ్బలు తగిలాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో టీఎంసీ మోహన్, పైలెట్ రఫీ హుటాహుటిన చేరుకుని ఆమెను చికిత్స కోసం కణేకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



గాయపడిన వృద్ధురాలు వీరమ్మ

యోగాతో మానసిక ప్రశాంతత

కణేకల్లు : ప్రతి వ్యక్తి యోగాను అలవరుచుకోవడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ఆస్కారముండదని సత్యసాయి జ్ఞాన మండలి యోగా గురువు శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం స్థానిక లిటిల్ ఏంజెల్స్ కాన్వెంట్‌లో యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యోగా అనేది శరీరానికి సంబంధించినది కాదని, కేవలం మనసుకు మాత్రమే సంబంధించినదన్నారు. యోగాలో కర్మ, భక్తి, జ్ఞాన, రాజ, అటహ యోగాలనే ఐదు రకాలున్నాయని వీటిని అలవరుచుకుంటే శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. ధ్యానం తదితర వాటిని కూడా శిక్షణ కాలంలో ప్రజలకు అందించి వారి జ్ఞాపకశక్తిని పెంచడంతోపాటు ఆరోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు ఉపయోగపడతాయన్నారు. 22వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో పది రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తిప్పేస్వామి, సతీష్ బాబు, శ్రీనివాసులు, సతీష్ కుమార్, గంగాధర పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న యోగా గురువు

ఆంధ్రజ్యోతి
రాప్తాడు
ఆదివారం 13, ఆగస్టు 2017
13
● రాప్తాడు ● అనంతపురంరూరల్ ● ఆత్మకూరు ● చెన్నేకొత్తపల్లి ● కనగానపల్లి ● రామగిరి

నేటి నుంచి పుట్టలింగేశ్వరుడికి పూజలు

కనగానపల్లి: మండల కేంద్రంలోని పుట్టలింగేశ్వరస్వామి ఆలయంలో గంగపూజతో పూజలు ప్రారంభమవుతాయని గ్రామపెద్దలు తెలిపారు. ఆదివారం అఖండదీపారాధన, గణపతిపూజ, మంగళహారతి, ప్రదోషపూజతో పాటు అగ్నిస్థాపన పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం ప్రాతఃకాలపూజ, రుద్రహోమంతో పాటు పుట్టలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందన్నారు. అదేవిధంగా మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నందీశ్వరుడి విగ్రహాలను కూడా అదేరోజు ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



క్షతగాత్రులు అనుపమ, ప్రణీత, ప్రశిత

కనగానపల్లి: మండలంలోని దాదులూరు వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. బెంగుళూరుకు చెందిన ప్రవీణ్ తన కారులో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం వెళ్తున్నాడు. మార్గమధ్యంలో దాదులూరు వద్ద రోడ్డు కారు ముందరి టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి డివైడర్లను వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు పాక్షికంగా దెబ్బతినగా, ప్రవీణ్ తల్లి అనుపమ, పిల్లలు ప్రణీత, ప్రశిత గాయపడ్డారు. హైవేపెట్రోలింగ్, అంబులెన్స్ సిబ్బంది వీరిని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కనగానపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఆత్మకూరు: మండల పరిధిలోని పీ సిద్దరాంపురం గ్రామంలో శనివారం వైద్యాధికారి పంకజాక్షి, సిబ్బంది కలిసి గ్రామంలో జ్వరాలు ఆరోగ్య పరిస్థితులుపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లోకూడా గ్రామస్థులు డ్రైడే పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో మురికినీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. చిన్నపాటి జ్వరం వచ్చినా వైద్యం చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస ర్పంచ్ లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలోబులేసు ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆత్మకూరు: మండల పరిధిలోని పంపనూరు కొండపై వెలచిన మల్లోబుల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు అంత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం మూడవ శనివారం కావడంతో వందలాది మంది భక్తులు స్వామివారి దర్శనంకోసం తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణం ముందున్న నాగులకట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కులు తీర్చుకున్నారు.

అలరించిన పాటల పోటీలు

అనంతపురం టౌన్: అమ్మానాన్న సొసైటీ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం వెలుగు కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సినీదర్శకుడు కే.విశ్వనాథ్ చిత్రాల పాటల పోటీలు వీక్షకులను విశేషంగా అలరించాయి. దాదాపు 100 మందికిపైగా సంగీత కళాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. న్యాయనిర్ణేతలుగా జ్ఞానేశ్వర్, లత్యాశ్యాంలు వ్యవహరించారు. అనంతరం లహరి, చరిత, సంజన, సుష్మను విజేతలుగా ప్రకటించారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకుడు సాలెవేముల బాబు తదితరులు పాల్గొన్నారు.

'మొక్కల పెంపకం సామాజిక బాధ్యత'

అనంతపురం సప్తగిరిసర్కిల్: మొక్కలు పెంపకం సామాజిక బాధ్యత అని అనంతపురం రూరల్ మండలం జడ్పీటీసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం రూరల్ మండలం పరిధిలోని కారుపల్లిలో చెట్టునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ వేణుగోపాల్, ఎంపీపీ మాధవి, మండల కన్వీనర్ చల్లా జయక్రిష్ణ హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవి, పేరం హరి, రత్న మోహన్, రామానాయక్, క్రిష్ణ, చైతన్య, వెలుగు సీసీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మొక్కలను నాటి సంరక్షించడం వల్ల అవి పెరిగి పెద్దవై పచ్చదనాన్నిస్తాయని వైస్ ఎంపీపీ లద్దు నారాయణమ్మ, ఏపీఎం నాగేంద్ర పేర్కొన్నారు. మండలంలోని మేడాపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆర్డీటీ గృహాల ప్రారంభం

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ప్యాదిండి ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆర్డీటీ గృహాలను స్పెయిన్ బృందం సభ్యులు శనివారం ప్రారంభించారు. మొత్తం ఆర్డీటీ సంస్థ తరపున ఒక్కో ఇంటికి రూ.1.46 లక్ష చొప్పున మొత్తం 35 గృహాలను నిర్మించడం జరిగింది. దీంతో 14 మందితో కూడిన స్పెయిన్ బృందం సభ్యులు శనివారం ప్యాదిండికి చేరుకుని గృహాలను ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న వారికి కాలనీవాసులు, లబ్ధిదారులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. నూతనంగా గృహాలను ప్రారంభించిన సభ్యులు ఇళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఫోటోలు దిగారు. ఆర్డీటీ నిర్మించిన ఇళ్లతో మీకు సంతృప్తి కలిగిందా అని లబ్ధిదారులను అడగ్గా, వారు ఆనందం వ్యక్తం చేశారు. తాము ఎప్పటికీ ఆర్డీటీ చేసిన మేలును మరవమని లబ్ధిదారులు పేర్కొన్నారు. స్పెయిన్ బృందం సభ్యులు ఎలీనా, బ్లాంకా, తానియా, సెల్వియా బృందం సభ్యులతో పాటు ఆర్డీటీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఏటీఎల్ పురుషోత్తంరెడ్డి, సీఓ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో స్పెయిన్ బృందం

బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

- ఎస్సీ, ఎస్టీ ఎంహెచ్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారాయుడు

అనంతపురం వైద్యం : రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో శాఖలో బ్లాక్‌లాగ్ పోస్టులను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంతా సుబ్బారాయుడు, కన్వీనర్ మేరి సూజాత డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక సూర్యానగర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా కొంత మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఎంహెచ్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ బ్లాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకపోగా కనీసం 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తైన అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిని ప్రోత్సహించడం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియమక పత్రాలను అందజేశారు.



నియామకపత్రాలను అందజేస్తున్న దృశ్యం

జీఎస్టీ సేవా కేంద్రం ప్రారంభం

నగరంలోని సూర్యానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జీఎస్టీ సేవా కేంద్రంను శనివారం ఎస్సీ, ఎస్టీ ఎంహెచ్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జీఎస్టీ సేవా కేంద్రంతో జీఎస్టీ సేవ పన్ను చెల్లించడంతోపాటు వ్యాపారాలకు సంబంధించి సలహాలు, సూచనలు తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతామన్నారు. కార్యక్రమంలో రైల్వే ఉద్యోగ సంఘం కార్యదర్శి కోణయ్య, గోపీనాథ్, ఎస్సీ, ఎస్టీ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విజయకుమారి, అనిల్‌రాజు, రాజా, గోవిందనాయక్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సర్వరోగ నివారిణి

గురూజీ రఘు

అనంతపురం టౌన్ : సర్వరోగ నివారిణి యోగా అని యోగా గురూజీ రఘు అన్నారు. సత్యసాయి ధ్యానమండలి ఆధ్వర్యంలో 10 రోజుల ఉచిత మెడిటేషన్ మెడికేషన్ యోగా శిక్షణాత రగతుల్లో భాగంగా శనివారం సాయంత్రం కోవూర్‌నగర్‌లోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి భిక్షమయ్య గురూజీ శిష్యుడు రఘు గురూజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలంతోపాటు ఆహరపు అలవాట్ల వల్ల చాలామంది చిన్నవయసులోనే డయాబెటిక్, బీపీ, ఊబకాయం వంటి వ్యాధుల బారిన పడతున్నారన్నారు. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని పదిరోజుల ఉచిత శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యేవారికి రేడియేషన్ మందులను ఉచితంగా అందజేయడం జరుగతుందన్నారు. ఈనెల 14 నుంచి విశ్వభారతి పాఠశాలతోపాటు రెవెన్యూకాలనీ రామాలయం, జేఎన్‌టీయూ రోడ్డులోని ఏపీఎస్‌పీడీసీఎల్ మీటింగ్‌హాల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తరగతులు సాగుతాయన్నారు. కార్యక్రమంలో దస్తగిరి, బాలాజీ, రాజారెడ్డి, ఆనంద్, వెంకటేశప్ప, కేశవచంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యోగా గురూజీ రఘు

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

కనగానపల్లి: వినాయకచవితిని పురష్కరించుకుని గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీలు, గ్రామపెద్దలు తప్పకుండా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ రామారావు శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. శాంతియుతంగా వినాయకచవితిని జరుపుకోవాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు ముందే పోలీసుల అనుమతిని పొందాలన్నారు. నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు నడచుకోవాలని, ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో నాగులచవితని జరుపుకున్నారు. శ్రవణమాసంలో వచ్చే నాగులచవితిని పురష్కరించుకుని శనివారం ఉపవాస దీక్షలతో నాగులకు పూజలు చేశారు. పూజలతో పాటు గ్రామశివార్లలోని పుట్టలకు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు అధికసంఖ్యలో విచ్చేశారు.

రాప్తాడు: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వైభవంగా నాగులచవితి పండుగ జరిపారు. మహిళలు ఉపవాసదీక్షతో శివాలయాల్లో నాగుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టల్లో పాలుపోసి ఉపవాస దీక్ష విడిచారు. ప్రజలకు ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

చిన్నకదరయ్య స్వామికి ప్రత్యేకపూజలు

మరూరు (రాప్తాడు): మండలంలోని మరూరు గ్రామంలో గల చిన్నకదరయ్య స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు జరిపారు. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పలు గ్రామాల భజన బృందాలచే భజనలు చేయించారు.

'సమస్యల పరిష్కారానికి కృషి'

రాప్తాడు: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లికార్జున తెలిపారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పంగల్‌రోడ్డు వద్ద గల కేజీబీవీ పాఠశాలలో పార్టీజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాలాకాలం నుంచి విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల ఆదరణ పొందిందన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, మండల కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తులసీరామ్ నాయుడు, నవీన్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు సాయిప్రతాప్‌రెడ్డి, తారక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించండి

ఆత్మకూరు: మండలంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను చెల్లించాలని ఉపాధి కూలీలు శనివారం ఉపాధి అధికారులను కోరారు. గ్రామాల్లో కరువు పనులు చేసి రెండు నెలలు పూర్తికావస్తున్నా బిల్లులు మాత్రం ఇవ్వడంలేదని కూలీలు నాగరాజు, వెంకటప్ప ఉపాధి సిబ్బందిని కోరారు. పనులు సక్రమంగా నిర్వహించలేదని ఆవేదనవ్యక్తం చేశారు. బిల్లులు ఇవ్వగా, పనులు కల్పించక తీవ్ర ఇబ్బంది కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించి కూలీలను ఆదుకోవాలని కోరారు.

ప్రజలకు స్వచ్ఛమైన పాల సరఫరా

ప్రభుత్వ డెయిరీ డీడీ శ్రీనివాసులు

రాప్తాడు: ప్రభుత్వ డెయిరీలోని స్వచ్ఛమైన పాలను అనంతపురం నగరప్రజలకు ప్యాకెట్లు రూపంలో సరఫరా చేస్తామని ప్రభుత్వ డెయిరీ డీడీ ఎం శ్రీనివాసులు తెలిపారు. శనివారం అనంతపురం నగర శివార్లలో గల ప్రభుత్వ డెయిరీ కార్యాలయంలో పాలసరఫరా పెంపుపై డెయిరీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ.... మొదట ఈ నెల 16వ తేదీ నుంచి అనంతపురం నగరం పరిధిలో 14 ప్రాంతాల్లో డెయిరీ సిబ్బంది ద్వారా స్వచ్ఛమైన పాల ప్యాకెట్లును ప్రజలకు విక్రయిస్తామన్నారు. అనంతరం జిల్లాలోని ధర్మవరం, తాడిపత్రి, హిందూపురం, కళ్యాణదుర్గం తదితర ప్రాంతాల్లో పాలప్యాకెట్లును ఆయా ప్రాంతాల్లో ప్రజలకు విక్రయిస్తామన్నారు. కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ కేశన్న క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీనాథ్, సూపర్‌వైజర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి గర్జనను విజయవంతం చేయండి

నార్పల: మండల కేంద్రంలోని షాదీఖానాలో 27వ తేదీన జరిగే రెడ్డిగర్జనను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, దొడ్డా ప్రకాశ్, జగదీష్ పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెడ్డి కులస్థులందరూ ధనవంతులు కాదన్నారు. పదిశాతం మాత్రమే ధనవంతులు ఉన్నారని, మిగిలిన ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని అన్నారు. నిరుపేదలైన రెడ్డి కులస్థులకు కూడా విద్య, వైద్య, రాజకీయ తదితర వాటిలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

గార్లదిన్నె: ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద మంజురు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి సూచించారు. వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన ఆదేశాల మేరకు తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, ఈఓఆర్డీ వేణుగోపాల్‌రెడ్డి తదితర అధికారులు 5 బృందాలుగా ఏర్పడి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం మండలంలోని కోటంక, కేశవాపురం, పెనకచెర్ల, ముంటిమడుగు గ్రామాల్లో అధికారులు పర్యటించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలానికి 1200 మరుగుదొడ్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని సూచించారు.

శింగనమలలో : మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలు 20వ తేదీలోపు పూర్తి చేస్తామని ఎంపీడీఓ ఆర్ జయరాములు తెలిపారు. మండలంలోని అరు పంచాయతీల్లో వారం నుంచి మరుగుదొడ్ల నిర్మాణాలుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీలత, ఏపీఓ ఓబన్న, ఏపీఎం నీలామణి పాల్గొన్నారు.

రేపు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గార్లదిన్నె: శ్రీకృష్ణాష్టమి వేడుకలను సోమవారం మధ్యాహ్నం కల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ జగ్గాల రవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కల్లూరు గ్రామంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సోమవారం స్వామివారి రథోత్సవాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

చినుకుపడితే చిత్తడే



చిన్నపాటి వర్షానికే నిలిచిన నీరు

శింగనమల : చినుకు పడితే సలకం చెరువు గ్రామంలో చిత్తడి చిత్తడే. బస్టాండుతో పాటు వీధుల్లో బరదమయంగా మారింది. గత రాత్రి వచ్చిన వర్షానికి గ్రామంలో రోడ్లలో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ ఆవరణంలో వర్షం నీరు నిలవడంతో అపరిశుభ్రంగా మారింది.

రేపు విజయవాడలో ప్రత్యేక సమావేశం

-కాపు నాయకులు తరలిరండి

-రాష్ట్ర అఖిలభారత కాపు సమాఖ్య అధ్యక్షుడు

అనంతపురం వైద్యం: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హా మీల ప్రకారం కాపులను బీసీ జాబితాలో చేర్చేందుకు రం గం సిద్ధం చేసిందని... అదే దిశగా కాపులకు అండగా ప్రభు త్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర అఖిలభారత కాపు స మాఖ్య అధ్యక్షుడు కాయగూరల లక్ష్మిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా కాపులకు ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు, సలహాలు తదితర విషయాలపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రులు చిన్న రాజప్ప, కిమి డి కళావెంకట్రావ్ ఈ నెల 14వ తేదీన విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని కాపు, బలిజ, ఒంటరి, తె లగలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

84 మందికి వైద్యపరీక్షలు

అనంతపురం ప్రెస్‌క్లబ్: హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ శ్రీకర ఆసుపత్రి ఆర్థో డాక్టర్ అభిషేక్ ఆధ్వర్యంలో శనివారం ఎన్జీఓ హోంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు వెంకటనరసయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో 84 మంది ఎన్జీఓలు పాల్గొని చికిత్స చేయించుకున్నారు. మోకాళ్లనొప్పులు రాకుండా ఉండేందుకు జాగ్రత్తలపై వీడియోక్లిప్పింగ్ ద్వారా అవగాహన కల్పించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



మొక్కలు నాటుతున్న ఎంపీపీ, తదితరులు

పర్యావరణంతోనే మానవాళి మనుగడ

నార్పల: పర్యావరణంతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని ఎంపీపీ ఆకుల అరుణ, సర్పంచ్ ఆకుల నాగలలిత పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఎంపీపీ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని బాధ్యతగా తీసుకుని పెంచాలన్నారు. చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. ఎవరైనా చెట్లను నరికితే వెంటనే అటవీ అధికారులు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటేకార్యక్రమం చేస్తోందని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, ఎంపీడీఓ జయచంద్రారెడ్డి, టీడీపీ నాయకులు ఆకుల ఆంజినేయులు, మీసాల సుబ్బరాయుడు, సాలేహ, సూరం ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబును విమర్శిస్తే పుట్టగతులుండవ్'

నార్పల: ఏపీ సీఎం చంద్రబాబును విమర్శిస్తే వైఎస్ జగన్‌కు పుట్టగతులుండవని తెలుగు యువత మండల నాయకుడు మెల్లంపూటి శ్రీరాంచౌదరి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ అభివృద్ధి చేస్తుంటే, అది చూడలేక వైఎస్ జగన్ అసభ్యంగా విమర్శలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే వైఎస్ జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బాలక్రిష్ణ, కెనడీ చౌదరి, నరేష్, నాగేష్, చంద్రబాబు, విక్రమ్, జగదీష్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

నార్పల: స్థానిక చైతన్య కాలనీలోని రామాలయాల్లో శనివారం ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఉదయాన్నే వేదమంత్రాలతో హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పౌరాణిక నాటక ప్రదర్శన, చెక్క భజనలు నిర్వహించారు. అనంతరం భక్తాదులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కాంట్రాక్టరు ఆది, చిలమకూరి శీనా, చిన్నా, అచ్చుంపల్లి లక్ష్మీనారాయణ, సుబ్బు, వెంకటరాముడు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

అర్హులైన ఎస్సీలకు సాగు భూమి ఇవ్వాలి

నార్పల: భూమి కొనుగోలు పథకం ద్వారా అర్హులైన ప్రతి ఎస్సీ కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని ఎస్సీ జనసంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు దాసగాని కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌ప్లాన్ నిధులను 16:7 నిష్పత్తి ప్రకారం పెంచాలన్నారు. ఒకవైపు జనాభా పెరుగుతున్నా అవే రిజర్వేషన్లు కొనసాగించడం తగదన్నారు. ఉద్యోగ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. భూ పంపిణీ పథకం విషయంలో తాడిమర్రి, బత్తలపల్లిలో తాము చేసిన పరాటాలువల్లే ఎస్సీలకు సాగుభూములు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారుడు సాకే మల్లికార్జున, మిద్దెర రమేష్, నల్లప్ప, పెద్దన్న వీరనాగప్ప, చంద్ర పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ సంఘం నాయకులు

దుర్గాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

శింగనమల: మండల కేంద్రంలోని చెరువుకట్టపై వెలసిన దుర్గాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామికి అభిషేకాలు, ఆకుపూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.

నాగులకు పూజలు : శ్రావణమాసం మూడో శనివారం కావడంతో భక్తులు నాగల కట్టలకు పుట్టలకు పాలుపోశారు. ఉదయం నుంచి ఆలయాల వద్దనున్న పుట్టలు, నాగలకట్టల వద్దకు వచ్చి పూజలు చేశారు.

గంపమలయ్య స్వామికి పూజలు : ఏడుకొండల మధ్య వెలసిన గంపమలయ్య మహామునికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దూరప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

దుర్గాంజనేస్వామి ఆలయంలో: స్థానిక రామస్వామి దేవాలయం వద్ద సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం నాయకులు తెలిపారు. స్వామివారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలుతోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పెద్దఎత్తున యాదవులు హాజరై వేడుకలను జయప్రదం చేయాలన్నారు.

పీజీ చదివిన రోజులు మరువరానివి

-ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య లక్ష్మయ్య

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో పీజీ చదివిన రోజులు మరువలేనివని ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య లక్ష్మయ్య పేర్కొన్నారు. ఎస్కేయూ ఫిజిక్స్ సెమినార్ హాల్‌లో 1992-94 సంవత్సరపు పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు రాఘవేంద్రరావు, రామకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వర్శిటీ అంతా కలియతిరిగి, తాము గతంలో ఉన్న గంగా హాస్టల్‌ను సందర్శించారు. విభాగంలో మినరల్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: సీఐ

ఆంధ్రజ్యోతి అనంతపురం: వినాయక చవితి పండుగ నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అనంతపురం రూరల్ సీఐ కృష్ణమోహన్ ఆ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వినాయక ప్రతిమల ఏర్పాటు కమిటీ నిర్వాహకులతో శనివారం స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే ముందుగా పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు సంతోషంగాపండుగను జరుపుకునే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలి

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మధుప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కొనసాగాయి. దీక్షలకు ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్ దాస్, జీవీఎస్ నాయకులు మల్లికార్జున, మాలమహానాడు నాయకులు ఓబిలేసు, బండి రవికుమార్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజుబుల్ పోలీసింగ్ విధుల్లో పోలీసులు నిమగ్నం

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలో విజుబుల్ పోలీసింగ్‌కు అధికారులు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. నగరంలోని వివిధ సమస్యాత్మక ప్రాంతాల్లో ఘర్షణలు, అసాంఘీక కార్యకలాపాలు, ఈవ్‌టీజింగ్ తదితర వాటిని అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయా స్టేషన్‌ల సీఐల ఆధ్వర్యంలో ఎస్‌ఐలు, సిబ్బంది ఆ విధుల్లో నిమగ్నమయ్యారు. శనివారం వన్‌టౌన్ ఎస్‌ఐ రంగడు సిబ్బందితో కలిసి హౌసింగ్‌బోర్డు కాలనీలో విజుబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించారు. అదే విధం గా టూటౌన్ ఎస్‌ఐ శ్రీనివాసులు ఆ స్టేషన్ పరిధిలోని జాకీర్ కొట్టాలలో కలియతిరిగారు.

236 ఎన్‌టీఆర్ గృహాల మంజూరు

యాడికి: మండలానికి 236 గృహాలు మంజూరైనట్లు హౌసింగ్ ఏఈ రంగనాయకులు తెలిపారు. ఇళ్లులేని వారు ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి అర్హులైన 236 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో యాడికి మేజరు పంచాయతీకి 58, కోనుప్పలపాడుకు 19, లక్షుంపల్లికి 49, చిక్కేపల్లికి 9, నగరూరుకు 26, నిట్టూరుకు 3, రాయలచెరువుకు 15, వేములపాడుకు 5 గృహాలు మంజూరయ్యాయన్నారు. లబ్దిదారులు ఆధారు కార్డు, రేషన్‌కార్డు, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకొని రావాలని ఆయన కోరారు.



శిక్షణ కేంద్రం నిరుపయోగం

● తుది దశలో ఆగిపోయిన భవనం ● రెండేళ్లుగా ముందుకు సాగని పనులు ● పట్టించుకోని అధికారులు

తాడిపత్రిటౌన్ : ప్రభుత్వం పాడిరైతుల శిక్షణ కోసం ప్రారంభించిన భవన నిర్మాణం పనులు తుదిదశలో ఆగిపోయాయి. కేవలం ఐదుశాతం పనులు మిగిలాయి. అయితే సంబంధిత ఉన్నతాధికారులు దీనిగురించి పట్టించుకోవడంలేదు. పనులు ఆగిపోయి రెండేళ్లు కావస్తున్నా భవన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు అధికారులు చొరవ చూపడంలేదు. దీని కోసం ఖర్చుపెట్టిన రూ.60లక్షలు నిరుపయోగంగా మారాయి. వివరాల్లోకి వెళితే... ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడిరైతులకు శిక్షణాకేంద్రాన్ని ఏర్పాటుచేయాలని తలంచింది. దీని ద్వారా పశువుల పెంపకంలో మెలకువలు నేర్పించి తద్వారా పాడిపరిశ్రమను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వం లక్ష్యం. నాలుగు సంవత్సరాల క్రితం భవన నిర్మాణం కోసం రూ.60లక్షలు మంజూరు చేసింది. టెండర్ వేసి కాంట్రాక్టర్ ద్వారా ఈ నిధులతో పట్టణంలోని పశువైద్యశాల వద్ద భవన నిర్మాణం చేపట్టారు. నిర్మాణం తుదిదశకు చేరాక నిధులు అయిపోయాయి. అప్పటికి కేవలం ఎలక్ట్రికల్, శానిటేషన్ పనులు మాత్రమే మిగిలాయి. మరో రూ.3లక్షలు ఉంటే నిర్మాణాన్ని పూర్తిచేయవచ్చని భవన నిర్మాణ ఇంజనీర్ అధికారులకు సూచించారు. దీంతోపాటు రోడ్డుకంటే భవన నిర్మాణ స్థలం తగ్గులో ఉండడం వల్ల రోడ్డులెవెల్‌కు చదును చేయడానికి ఎక్కువగా ఖర్చయిందని, అదనంగా రూ.10లక్షలు మంజూరుచేయాలని కాంట్రాక్టర్ అధికారులను కోరాడు. స్థానిక అధికారులు అదనపు నిధులు మంజూరుచేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. రెండేళ్లు కావస్తున్నా ఈ నిధులు మంజూరుకాలేదు. ఆరునెలల కిందట మరోసారి పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్‌కు ప్రతిపాదనలు పంపామని అధికారులు చెబుతున్నారు. నిధులు మంజూరైతే నిర్మాణం పూర్తిచేస్తామంటున్నారు. భవన నిర్మాణం పూర్తి చేసి తమకు ఉపయోగపడేలా చేయాలని పాడిరైతులు కోరుతున్నారు.

పనులు పూర్తికాలేదు : రామిరెడ్డి



పాడిరైతులకు పశువుల పెంపకానికి సంబంధించి శిక్షణాకేంద్రం వచ్చిందంటే మొదట్లో సంతోషించాం. పాడిపరిశ్రమను బాగా అభివృద్ధి చేసుకోవచ్చుకున్నాం. నాలుగు సంవత్సరాలువుతున్నా భవనం పూర్తికాలేదు. రెండేళ్ల క్రితం పనులు ఆగిపోయాయి. భవన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని ఎదురుచూస్తున్నాం.

ఉపయోగకరంగా ఉంటుందని ఆశించాం : శంకర్



పాడిపెంపకం శిక్షణ వల్ల తమకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశించాం. పశువులకు అనేక రోగాలు వచ్చి చనిపోతున్నాయి. దీనిపై మాకు అవగాహన లేక చాలా నష్టపోతున్నాం. శిక్షణ ఇస్తే తమ పశువులను రోగాల నుంచి రక్షించుకొని అభివృద్ధి చేసుకోవచ్చుకున్నాం. భవనం నిర్మాణం పూర్తికాలేదు.

త్వరలో నిర్మాణం పూర్తిచేస్తాం
పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్



నిధులు చాలకపోవడం వల్ల భవన నిర్మాణం ఆగిపోయింది. తుదిదశ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిధులు మంజూరుకాగానే భవన నిర్మాణం పూర్తిచేసి పాడిరైతులకు శిక్షణను ప్రారంభిస్తాం.

ఎస్ఈగా నాగమోహన్ బాధ్యతల స్వీకరణ

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీరుగా నాగమోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఈగా ఉన్న సత్యనారాయణ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీంతో ధర్మవరం మున్సిపాలిటీలో ఈఈగా పనిచేస్తున్న నాగమోహన్‌ను అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎఫ్ఏసీ సూపరింటెండెంట్‌గా నియమిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన శనివారం ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఓ

త్వరితగతిన వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తిచేయాలి

పెద్దపప్పూరు : కలెక్టర్ ఆదేశాలమేరకు 19వ తేదీ లోపు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని ఏపీఓ పుల్లారెడ్డి సూచించారు. మండలంలోని జే. కొత్తపల్లి గ్రామంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలానికి 235 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. వీటిలో 182 నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. వీటిని 19లోపు పూర్తి చేయాలన్నారు.

హనుమాన్ ఆలయాల్లో శ్రావణ శనివార పూజలు

తాడిపత్రిటౌన్ : శ్రావణమాసం మూడో శనివారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నందలపాడు, పుట్లూరురోడ్డు, అశోక్‌పిల్లర్ వద్ద నున్న అభయాంజనేయస్వామి, రైల్వేస్టేషన్, నంద్యాలరోడ్డు, జింకా వీధిలోని పంచముఖ ఆంజనేయస్వామి, ఏటిగడ్డ ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో స్వామివార్లకు విశేష అలంకరణ చేశారు. ఆకుపూజలు, అర్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. రూరల్ పరిధిలోని చుక్కలూరు ఆంజనేయస్వామి, ఆలూరు కోనలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. టెంకాయలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఏడువారాల వ్రతం : స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం వేంకటేశ్వరస్వామి ఏడువారాల వ్రతాన్ని మహిళలు ఆచరించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

పెద్దవడుగూరులో : మండలపరిధిలోని గుత్తిఅనంతపురంలో ఉన్న అంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఆకుపూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.






ప్రత్యేక అలంకరణలో నందలపాడు, జింకావారి వీధి, ఏటిగడ్డ ఆంజనేయస్వాములు, పెద్దవడుగూరులో అలంకరణలో స్వామివారు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-40, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : డీజే (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: దర్శకుడు (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్షి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్ నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 350 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించండి



మొక్కలు నాటుతున్న సర్పంచ్, ఏపీఎం

పెద్దవడుగూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సర్పంచ్ మాధవి కోరారు. మండలంలోని మిడుతూరు గ్రామంలో శనివారం వెలుగు గ్రామసమైక్య సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచు, ఏపీఎం శివకుమార్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు బాధ్యతగా భావించి ఇంటిముందు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. అనంతరం రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటారు. వాటిని సంరక్షించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పజెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం విశ్వనాధ్, సీసీ తిమ్మారెడ్డి, టీడీపీ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



గోపీ, గోపికా వేషధారణలో చిన్నారులు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని నెల్లూరు నారాయణ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని చిన్నారుల వేషధారణలు అలరించాయి. చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషాధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుని పాటలకు చిన్నారులు నృత్యం చేశారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల ఏజీఎం రామసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాడికిలో మోస్తరు వర్షం

యాడికి: మండలవ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఓమోస్తరు వర్షం కురిసింది. ఈ ఏడాది వర్షాకాలం మొదలైనప్పటి నుంచి సరైన వర్షాలు పడకపోవడంతో పంట ఎండుదశకు వచ్చింది. రాత్రి కురిసిన వర్షం వల్ల వంకలు, వాగులు పొంగి పర్లాయి. దీంతో వాడుతున్న పంటలను కాపాడుకోగలిగామని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షంతో భూగర్భజలాలు కూడా పెరుగుతాయన్నారు. మండల కేంద్రంలోని కొన్ని ఇళ్లల్లోకి, పిన్నేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని వర్షం నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నిత్యావసర సరుకులు తడిసిపోయాయని వాపోయారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



డివైడర్‌కు రంగులు వేస్తున్న కమిషనర్, బార్ అసోసియేషన్ సభ్యులు

తాడిపత్రి టౌన్: పట్టణంలోని కోర్టు సమీపంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మునిసిపాల్ కమిషనర్ శివరామ క్రిష్ణ, బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ కోర్టు జడ్జి బుజ్జప్ప హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతిఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షిం చాలని పిలుపుని చ్చా రు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. అనంతరం అన్ని డివైడర్లకు వివిధ రకాల రంగులు వేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుకుమార్, సెక్రటరీ సాహుల్, కోశాధికారి సతీష్‌కుమార్, సీనియర్ న్యాయవాది రమేష్‌నాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు, రమణారెడ్డి, క్రిష్ణయ్య, శివరామక్రిష్ణ, విష్ణు, శేషారెడ్డి, శంకర్‌రెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్

ఎస్కేయూ: స్వాతంత్ర్య కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థిపరిషత్(ఏఐఎస్‌ఎఫ్)అని విద్యార్థి సంఘం నాయకులు కొనియాడారు. ఎస్కేయూలో ఏఐఎస్‌ఎఫ్ 82 ఆవిర్భా వ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి ద్యార్థి నాయకులు చెన్నకేశవ్ మాట్లాడుతూ.... ఆవిర్భావం నుంచి నేటి వరకూ విద్యార్థి సమస్యల కోసం పోరాడుతున్నట్లు పేర్కొన్నా రు. కార్యక్రమంలో ఎస్కేయూ అధ్యక్షుడు వీరు యాదవ్, సుబ్బరా యుడు, శ్రీధర్, శివ, జయంత్, భరత్, చైతన్య పాల్గొన్నారు.

అనంతపురం సెంట్రల్: ఏఐఎస్‌ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మధు, జాన్సన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, మనోహర్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ, వైసీపీ మద్దతుదారులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

బాబు కృషి వల్లే జీఎస్‌టీ తగ్గింపు : ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి: కడప స్లాబ్‌కు జీఎస్‌టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయడుదేనని టీడీపీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక నివాసంలో శనివారం సీనియర్ టీడీపీ నాయకుడు సూర్యముని ఆధ్వర్యంలో కడపస్లాబ్ యునిట్ల యజమానులు ఎమ్మెల్యేని కలిసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జీఎస్‌టీ తగ్గింపులో తన కృషి లేదని కేవలం ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కాలువ శ్రీనివాసులు, యనమల రామక్రిష్టుడు తదితరలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా అక్రమ మార్గం వీడి సన్మార్గంలో పయనించి ప్రభుత్వానికి అదాయం వచ్చేలా కృషి చేయాలన్నారు. మీరు కేవలం జేబులు నింపుకోవడానికి మాత్రమే పనిచేస్తున్నారని మీలో ఒక్కరైనా తాడిపత్రి గురించి పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. సంపాదించిన దానిలో కొంతైనా పరులకోసం ఖర్చు చేయాలని హితవు పలికారు. పలువురు యజమానులు మాట్లాడుతూ కేవలం ఎమ్మెల్యే జేసీ కృషి వల్లే జీఎస్‌టీని భారీగా తగ్గించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు ఒప్పుకున్నారన్నారు. నష్టాల బాటలో ఉన్న యూనిట్లను ఎమ్మెల్యే ఆదుకున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువాకప్పి బొకే అందచేసి స్వీట్లు అందించారు.

టీడీపీలో చేరిన వైసీపీ మద్దతుదారులు : పెద్దవడుగూరు మండలం భీయునిపల్లి గ్రామానికి చెందన పలువురు వైసీపీ మద్దతుదారులు ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక నివాసంలో శనివారం పెద్దవడుగూరు మండల టీడీపీ నాయకుడు సూర్యప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతంగా వుండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

పెద్దపప్పూరు : తరచూ వర్షాలు వస్తతండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని వైద్యాధికారి విష్ణుమూర్తి తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరం వస్తే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో, ఉపకేంద్రంలో చూపించుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వారానికోసారి డ్రైడే పాటించి ఇంట్లో నిల్వ ఉన్న నీటిని పారవేయాలన్నారు. అలాగే సాయంకాలం 6 గంటలు దాటగానే దోమతెరలు, దోమల మందు ఉపయోగించాలన్నారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్, ఏఎన్‌ఎంలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే కఠిన చర్యలు

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో ట్రాఫిక్ సమస్య సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. శనివారం నగరంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వ్యాపారులు, తోపుబండ్ల వ్యాపారులకు, ప్రజలకు ట్రాఫిక్ సమస్యపై ఏసీపీ ఇషాక్, టీపీఓ మునిచంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మినారాయణ అవగాహన కల్పించారు.

పూర్వ విద్యార్థుల కలయిక

యాడికి: మండలంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరారు. 2001-04 బ్యాచ్‌లో డిగ్రీ చదివిన విద్యార్థులంతా సవవేఏశమయ్యారు. విద్యార్థులు స్థిరపడిన పరిస్థితుల గురించి ఒకరికొకరు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం చదువునేర్పిన అధ్యాపకులను సన్మానించారు. వారు చేసిన అల్లర్లు, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మళ్లీ ఇలా అందరూ కలవడం సంతోషగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి, కరస్పాండెంట్ శివప్రసాద్, అధ్యాపకులు రాజారెడ్డి, బసవరాజు, పూర్వవిద్యార్థులు మహేశ్వరరెడ్డి, శివారెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.



అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు